'తర్క శాస్త్ర' గ్రంధావళి

మాధురీ పంచలక్షణీ

'సంపత్కరీ' - తెలుగు వ్యాఖ్యానము

సాహిత్య విద్యాప్రవీణ, తర్క-వేదాంతధురీణ
జ్యోతిష-తంత్రపారీణ

బ్రహ్మశ్రీ మేడువరపు సంపత్ కుమార్
M.A., సంస్కృతం

వెల : రూ. 60/- లు

అంకితం

జననీ జనకులకు

సంగీత - సాహిత్య - మంత్రమూర్తులు

శ్రీ మేడవరపు పండిత సుబ్రహ్మణ్య శాస్త్రి

శ్రీమతి సూర్య సావిత్రి

మాధురీ పంచలక్షణి

'సంపత్కరీ' తెలుగు వ్యాఖ్యానం

మేడవరపు సంపత్ కుమార్

ప్రథమ ముద్రణ - 2007
ప్రతులు : 200

ప్రచురణ :
మేడవరపు పండిత సుబ్రహ్మణ్యశాస్త్రి
'తర్కశాస్త్ర పరిషత్'
4-399, తారకరామానగర్,
నరసింహారోడ్, జగన్నాథపురం,
కాకినాడ - 2.

డి.టి.పి. :
సూర్యా గ్రాఫిక్స్
సూపర్ బజార్ కాంప్లెక్స్
మెయిన్‌రోడ్, కాకినాడ - 1.
సెల్ : 98482 77353

ప్రింటింగ్ :
శ్రీపతి ప్రెస్
మెజస్టిక్ సినిమా వీధి,
కాకినాడ - 1.
ఫోన్ : 2365140

శ్రీ గురుభ్యో నమః

1. శ్రీ కలిపెద్ది పురుషోత్తమ శర్మగారు, రాజమండ్రి
2. శ్రీ గోడా సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, రాజమండ్రి

తర్కశాస్త్రమహోపాధ్యాయులైన వీరు నాకు 'తర్కశాస్త్రము'నందు (1971-1976 సం॥లో) బోధ కలిగించి, తత్త్వజ్ఞానము అనుగ్రహించినందులకు శతకోటి ప్రణామములు సమర్పిస్తున్నాను.

నిరంతరం తర్కశాస్త్ర అధ్యయన చింతనలో నాకు సహకరించిన నా కుటుంబ సభ్యులకు నా అభినందన పూర్వక ఆశీర్వచనములు.

'తెలుగులో శాస్త్రవాఙ్మయం' ద్వారా తర్కశాస్త్రము సులభంగా అవగాహన చేసుకొని పదార్థ తత్త్వజ్ఞానముపొంది దుఃఖాభావమును పొంది తరించగలరని భావిస్తున్నాను.

మేడవరపు సంపత్ కుమార్

విషయ సూచిక

1. వ్యాప్తి
2. 'పంచలక్షణీ' సంగ్రహపరిచయం
3. ప్రథమ లక్షణ వివరణం
4. వృత్తిత్వ సామాన్యాభావనిరూపణం
5. వృత్తితావచ్ఛేదక సంబంధవిచారం
6. సాధ్యాభావాధికరణం ఏసంబంధం ?
7. సిద్ధాంతపక్షంలో ప్రథమ కల్పం
8. ద్వితీయ కల్పం
9. సాధ్యాభావాధికరణ పరిష్కారం
10. హేతువునందు సాధ్యాధికరణ వృత్తిత్వం
11. ఇదంవహ్నిమద్ గగనాత్
12. ద్వితీయ లక్షణం
13. సాధ్యవద్భిన్న విచారం
14. నవ్యమతం
15. సాధ్యాభావవత్పద వైయర్థ్యశంక
16. సాధ్యపదప్రవేశం
17. ఘటాకాశ సంయోగం
18. తృతీయలక్షణం
19. అన్యోన్యాభావ పరిష్కారం
20. అన్యోన్యాభావమునకు అధికరణత
21. ఐదవలక్షణంలో పునరుక్తి నిరాస
22. చతుర్థ లక్షణం
23. సాకల్య - విశేషణం
24. ద్వితీయాభావ విచారం
25. అన్యోన్యాభావ వ్యాప్యవృత్తిత్వం
26. వ్యాపకత్వ పరిష్కారం
27. పంచమలక్షణం

    అభేద ప్రతియోగిత

    వృత్తితయందు హేతుతావచ్ఛేదకం

    హేతువునందు సాధ్యాధికరణ వృత్తిత్వం

వ్యాప్తి

అనుమాన ప్రమాణములో 'వ్యాప్తి' కరణమైతే; పరామర్శ వ్యాపార మగుచున్నది. అనుమితికరణ విషయములో, ప్రాచీన-నవీన నైయాయికులకు కొంచెం మతభేదమున్నది. ప్రాచీనులు తెలియబడుచున్న లింగమే అనుమితి కరణమంటారు. నవీనులు లింగజ్ఞానమును కరణమంటారు. జ్ఞానమానమగు లింగమునే అనుమిత కరణముగా స్వీకరించినచో అతీతానాగతాది లింగములచే అనుమితి కలుగకపోవలసి వస్తుంది. 'ఇయంపాకశాలా అతీతవహ్నిమతీ, అతీతధూమాత్' అను అతీత విషయములోనూ - ఇయంయజ్ఞశాలా భావివహ్నిమతీ - అను అనాగత విషయములోనూ అనుమితి కరణత్వసిద్ధి కలుగదు. కనుక లింగజ్ఞానమునే అనుమితికరణత్వముగా స్వీకరించాలి.

<u>వ్యాప్తి అనగా</u> - యత్రయత్రధూమః తత్ర తత్రవహ్నిః - అను జ్ఞానం వ్యాప్తి. ఇచ్చట హేతుసాధ్యములకు నియతమైన సహచర్యమున్నది. వ్యాప్యవ్యాపక సంబంధము కూడా ఈ వ్యాప్తి శబ్దముచే యోగలభ్యార్థమగుచున్నది. వ్యాపకత్వం అధిక దేశవృత్తిత్వం, వ్యాప్యత్వం న్యూనదేశవృత్తిత్వం అనబడును. <u>అన్నంభట్టాదులు</u> ఈ సాహచర్యనియమమునే వ్యాప్తి అన్నారు. 'తర్కదీపిక' - లో ఈ విధంగా లక్షణం చెప్పబడింది. హేతుమన్నిష్ఠాత్యంతాభావాప్రతియోగి సాధ్యసామానాధి కరణ్యం హేతోర్వ్యాప్తిః

లక్షణ సమన్వయం : 'పర్వతోవహ్నిమాన్ ధూమాత్' అను అనుమానమునందు హేతువైనధూమముచే సమానాధికరణమైన ఘటాత్యంతా భావము యొక్క అప్రతియోగితో అనగా వహ్నితో సాధ్యసామానాధికరణ్యము ధూమమునకు కలదు. అందుచేత ధూమమునందు వహ్నివ్యాప్తి కలదు. ఈ విధముగా వహ్నిధూమములకు గలసాహచర్య సంబంధమే 'వ్యాప్తి' అనబడును.

నీలకంఠుని రీత్యా హేతుధర్మమే వ్యాప్తి, అది సాధ్యమైన వహ్నితో సమానాధికరణము పొందును. దీని సాధ్యత్వము అవచ్ఛేదక ధర్మముచే వహ్నిత్వముతో అవచ్ఛినత్వమువలన తెలియును. ఈ అవచ్ఛేదక ధర్మమునకు హేతు సమానాధికరణాత్యంతా భావప్రతియోగ్య వృత్తిత్వం కలదు.

విశ్వనాధుడు కూడా వ్యాప్తిని రెండు విధములుగా చెప్పాడు.

'సాధ్యవద్భిన్నస్థలే హేతోరవృత్తిత్వం వ్యాప్తిః' అని ఇతనిమతం. కాని ఈ లక్షణము కేవలాన్వయి యందు అవ్యాప్తమగును అచట సాధ్యవద్భిన్నస్థలమే లేదుకనుక. అందుచేత "హేతుమత్పక్షనిష్ఠాత్యంతా భావాప్రతియోగినా సాధ్యేన సహ హేతోః సామానాధికరణ్యం వ్యాప్తిః - అనే మరొక లక్షణం కూడా చెప్పాడు. విశ్వనాథ సమకాలికుడైన శంకరమిశ్రుడు ఈ లక్షణాన్నే శబ్దాంతరములలో స్వీకరించాడు 'అనౌపాధికః సంబంధో వ్యాప్తిః' అనే మరొక లక్షణం ఉపస్కార భాష్యంలో చెప్పాడు.

సామాన్యంగా వ్యాప్తి 2 విధములు. ఒకటి అన్వయవ్యాప్తి, మరొకటి వ్యతిరేక వ్యాప్తి. అన్వయవ్యాప్తి అనునది ముందు చెప్పబడిన సాహచర్య నియమముగలదే. ఇది మరల రెండు విధములు 1. పూర్వపక్షవ్యాప్తి, 2. సిద్ధాంత వ్యాప్తి. పూర్వపక్షవ్యాప్తి కంటే సిద్ధాంత వ్యాప్తి లక్షణంలో కొంచెం సారళ్యమున్నది. ఈ లక్షణపరంపరలో భారతీయ న్యాయ శాస్త్రమునందు 21 సంప్రదాయములు కలవు. వీటిలో రఘునాథ - గదాధరుల సంప్రదాయములు రెండూ ముఖ్యములు. వీటిలో పరంపర సంప్రదాయ దృష్ట్యా అయిదు సంప్రదాయములు సమూహము 'పంచలక్షణి' అనీ - పద్నాలుగు సంప్రదాయముల సమూహము 'చతుర్దశలక్షణి' అనీ, ఒకటి 'సింహలక్షణి' అనుపేర ఆనందసూరి సంప్రదాయము, మిగిలిన ఒకటీ వ్యాఘ్రలక్షణి అనుపేర అమరచంద్రసూరి సంప్రదాయము మొత్తము 21 సంప్రదాయములు కలవు. చివరి రెండింటినీ 'సింహవ్యాఘ్ర లక్షణి' అనికలిపి వ్యవహరిస్తారు. <u>ఈ 21 లక్షణములూ సాధారణ బుద్ధికి గోచరములుకావు.</u> కఠిన జటిల తర్కపరిభాషాపదములతో నిండి యుంటాయి. వీటన్నిటికీ చివర నియత సాహచర్యం అనునది అంతర్భూతంగా యుంటుంది. అందుచేత సాహచర్య నియమమే వ్యాప్తి.

యత్రయత్రధూమః తత్రతత్రఅగ్నిః - ఇది అన్వయవ్యాప్తి

యత్ర అగ్న్యభావః తత్రధూమాభావః - ఇది వ్యతిరేకవ్యాప్తి

యంత్రయత్ర సాధ్యాభావస్తత్రతత్ర వ్యాపకీభూతాభావ ప్రతియోగినో నియత సాహచర్యం వ్యతిరేకవ్యాప్తిః - అని ఉదయనుడు స్థిరీకరించాడు.

హేతుమతి సాధ్యాభావస్య నియత సహచరితో 2 భావోవ్యతిరేకవ్యాప్తిః - అని భాషాపరిచ్ఛేదకారుడు (విశ్వనాధుడు) చెప్పాడు. ఈ విధముగా అన్వయవ్యాప్తినే మరొక విధంగా మార్చి వ్యతిరేక వ్యాప్తి అనడం సముచితంకాదు.

అయితే మరొక విషయం తెలుసుకోవలసి వున్నది. అన్వయ వ్యాప్తియందు హేతువు వ్యాప్యము, సాధ్యము వ్యాపకము అగును. వ్యతిరేకవ్యాప్తియందు దీనికి విపరీతముగా సాధ్యాభావము వ్యాప్యము, సాధంతభావము వ్యాపకము అగుచున్నవి. అనగా 'యత్రయత్రధూమః తత్రతత్రఅగ్నిః' అను అన్వయవ్యాప్తియందు హేతువైన ధూమము వ్యాప్యము, సాధ్యమైన అగ్నివ్యాపకము అగుచున్నవి. 'యత్రయత్ర అగ్న్యభావః తత్రతత్రధూమాభావః' అను వ్యతిరేకవ్యాప్తియందు అగ్న్య భావము హేతు వ్యాప్యము, ధూమాభావము సాధ్యవ్యాపకము అగుచున్నవి. ఈ విధముగా వ్యతిరేక వ్యాప్తి, అన్వయవ్యాప్తియొక్క ప్రకారాంతరముగా చెప్పబడిన పునర్వచనమే గాని మరొక విశేషమేమీలేదు. అత్యంత వ్యాపకీభూత అనుమానపక్షములందు ఉదాహరణ దౌర్బల్యము వలన అన్వయవ్యాప్తి కుదరకపోవచ్చు. అచ్చట వ్యతిరేక వ్యాప్తియే సుగమముగా ఉపయోగపడును.

'పంచలక్షణి' సంగ్రహపరిచయం

1. సాధ్యాభావవదవృత్తిత్వమ్ ।

సాధ్యాభావము యొక్క అధికరణమునందు అవృత్తి = లేకపోవుట, సాధ్యాభావాధికరణ వృత్తిత్వాభావము, ధూమహేతువుచే వహ్ని అనుమానింపబడుచున్నది. 'వహ్నిమాన్ ధూమాత్' - ఇక్కడ సాధ్యము వహ్ని, దీని అభావము యొక్క అధికరణము జలాశయం మొ॥ దానియందు ధూమం, అవృత్తి = లేదు. అందుచేత ధూమమునందు 'సాధ్యాభావవదవృత్తిత్వ'ముండుటచే ధూమము వహ్నికి వ్యాప్యమగుచున్నది.

2. సాధ్యవద్భిన్న సాధ్యాభావవదవృత్తిత్వమ్ ।

సాధ్యవాన్ కంటే భిన్నమైన సాధ్యాభావము యొక్క అధికరణమందు అవృత్తి - లేదా సాధ్యవాన్‌కంటే భిన్నమందుండు సాధ్యాభావముయొక్క అధికరణమందు అవృత్తి.

'కపిసంయోగీ ఏతద్వృక్షత్వాత్' అనుచోట ఏతద్వృక్షత్వహేతువుచే ~~కపిసంయోగ అనుమానముచే~~ కపిసంయోగము సాధ్యమగుచున్నది. దీని అభావము యొక్క అధికరణము 2 విధములు. కపిసంయోగా భావముతోబాటు కపిసంయోగము కూడా వున్నది. ఎలాగంటే ఏతద్వృక్షమందు దాని శాఖచే సంయోగము, మూలముచే సంయోగాభావము ఉంటున్నది. ఈ రెండు అధికరణములందు సాధ్యవాన్ = కపిసంయోగవాన్ కంటే భిన్నమైన సాధ్యాభావము కపిసంయోగాభావము యొక్క అధికరణము ఏతద్వృక్షముకాదు, కాని గుణ-కర్మాదులగుచున్నవి వాటియందు అవృత్తి ఉండుటచే ఏతద్ వృక్షత్వము కపిసంయోగమునకు వ్యాప్యమగుచున్నది.

3. సాధ్యవత్ ప్రతియోగికాన్యోన్యాభావాసామానాధికరణ్యమ్।

సాధ్యవత్ప్రతియోగిక అన్యోన్యాభావము - సాధ్యవత్ భేదము యొక్క సమానాధికరణ్యముయొక్క అభావము - సాధ్యవద్ భేదాధికరణమందు అవృత్తిత్వము.

ధూమమందు సాధ్యవద్ భేదము = వహ్నిమత్భేదం దీని సామానాధికరణ్యం - ఏకాధికరణవృత్తిత్వం లేదు. రెండూ భిన్న అధికరణము లందుంటున్నది. వహ్నిమద్ భేదము యొక్క అధికరణము జలాశయాదులందు ధూమముండుటలేదు, మరియు ధూమాధికరణము మహానసాదులందు వహ్నిమద్భేదముండదు. అందుచేత సాధ్యవద్ భేదముయొక్క అసామానాధికరణ సాధ్యవద్ భేదము యొక్క అధికరణమందు అవృత్తియుండుటచే ధూమము వహ్నివ్యాప్తమగుచున్నది.

4. సకల సాధ్యాభావవన్నిష్ఠాభావప్రతియోగిత్వమ్ ।

సకల సాధ్యాభావవాన్ - సాధ్యాభావముయొక్క అన్ని అధికరణములందు ఉండు అభావముయొక్క ప్రతియోగి యగుట ।

సాధ్యాభావము = వహ్న్యభావము అన్ని అధికరణములందు ధూమముయొక్క అభావముంటున్నది. అందుచేత సాధ్యాభావముయొక్క సకల అధికరణములందు ఉండు అభావము యొక్క ప్రతియోగి అగుటచే ధూమము వహ్నికి వ్యాప్తమగుచున్నది.

5. సాధ్యవదన్య అవృత్తిత్వమ్ ।

సాధ్యవత్ కంటే భిన్నమందు అవృత్తిత్వము, సాధ్యవత్ = వహ్నిమత్ కంటే భిన్నమైన జలాశయమందు ధూమం లేకపోవుటచే ధూమము వహ్నికి వ్యాప్తమగుచున్నది.

<u>గంగేశోపాధ్యాయుడు</u> 'తత్త్వచింతామణి' యందు ఈ అయిదు లక్షణములూ దోషభూయిష్ఠము కనుక అగ్రాహ్యమని తర్కించాడు. ఎందుచేతననగా ఇందు కొన్నింటిలో సాధ్యాభావముయొక్క, కొన్నిటియందు సాధ్యవద్భేదముయొక్క ప్రవేశమున్నది. అందుచేత వీటిని వ్యాప్తి లక్షణములుగా అంగీకరించిన కేవలాన్వయి పదార్థమందు వ్యాప్త్యంకుదరదు. - ఎలాగంటే 'ఇదంవాచ్యం జ్ఞేయత్వాత్। - (ఇది చెప్పదగినది, తెలియుచున్నది కనుక) అను, అనుమాన ప్రయోగములో జ్ఞేయత్వమునందు వాచ్యత్వవ్యాప్తి అపేక్షితమగుచున్నది. కాని వ్యాప్తి ఎప్పుడు సాధ్యాభావమో లేక సాధ్యవద్ భిన్నమో అయితే జ్ఞేయత్వమునందు వాచ్యత్వ వ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా వాచ్యత్వము కేవలాన్వయి, సర్వత్ర దానికి కేవలం అన్వయమే ఉండును, అభావమెక్కడా ఉండదు. ప్రపంచమంతా వాచ్యమే. వాచ్యము కంటే భిన్నము ఏదీలేదు. అందుచేత ఏ ఆశ్రయమూ లేకపోవుటచే సాధ్యము - వాచ్యత్వము యొక్క అభావము, అలాగే సాధ్యవద్ భేదము = వాచ్యత్వము యొక్క భేదము అప్రసిద్ధమగుచున్నవి. కనుక వీటిచే ఘటితమైన వ్యాప్తి ఎట్లు సమీచీనమగును? - కుదరదు.

అలాగే <u>సింహపండితుడు - వ్యాఘ్రపండితుడు అనబడే అనందసూరి - అమర చంద్రసూరి సోదర తార్కికులు</u> చెప్పిన 2 లక్షణములూ అవ్యభిచరితత్వములనూ సమీక్షించాడు.

1. సింహ లక్షణం -

సాధ్యాసామానాధికరణ్యానధికరణత్వమ్ ।

సాధ్యముయొక్క అసామానాధికరణ్యమునకు అధికరణము కాకపోవుట - ధూమమందు వహ్నికి ఎక్కడా కూడా అసామానాధికరణ్యములేదు. ధూమముండి వహ్ని లేకపోవడం ఎక్కడా లేదుకదా. అందుచేత వహ్నియొక్క అసామానాధికరణ్యమునకు అధికరణము కాకపోవుటచే ధూమము వహ్నికి వ్యాప్తమగుచున్నది.

2. వ్యాఘ్ర లక్షణం -

సాధ్యవైయధికరణ్యానధి కరణత్వమ్ ।

సాధ్యముయొక్క వైయధికరణ్యము = విభిన్న అధికరణకత్వమునకు అధికరణము కాకపోవుట.

ధూమమునకు అటువంటి ఆశ్రయమేదీలేదు. వహ్నికి అధికరణము కాకుండా ధూమమునందు వహ్నికి వైయధికరణ్యము ప్రాప్తించడం, అందుచేత వహ్నియొక్క విభిన్నాధికరణకత్వమునకు అధికరణము ధూమము కాకపోవుటచే, ధూమము వహ్నికి వ్యాప్యమగుచున్నది.

<u>గంగేశుడు</u> ఈ రెండు లక్షణములలో పెద్దగా తేడాలేదని, రెండింటికీ ఒకే లక్షణము నిర్వచించి అదికూడా దోషయుక్తమని ఖండించాడు. రెండూ కలిపి నిష్కృష్టంగా చెప్పిన లక్షణం -

"సాధ్యానధికరణా నధికరణత్వమ్"

సాధ్యముయొక్క అనధికరణము దేనికి అనధికరణవో అది సాధ్యమునకు వ్యాప్తమగును. వహ్నియొక్క అన్ని అనధికరణములు ధూమమునకు అనధికరణము, ఎట్లనగా వహ్నిలేనిదే ధూమముండదు అందుచేత ధూమము వహ్నికి వ్యాప్తమగుచున్నది.

ఇచ్చట సాధ్యానధికరణ శబ్దముయొక్క అర్థము సాధ్యముయొక్క యత్కించిత్ అధికరణము కంటే భిన్నముగా చెప్పినచో ధూమమందు వహ్నియొక్క వ్యాప్తి కలుగదు ఎందుచేతననగా వహ్నియొక్క యత్కించిత్ అధికరణము మహానసము కంటే భిన్నమైన పర్వత ధూమమునకు అనధికరణముకాదు మరియు సాధ్యముయొక్క అన్ని అధికరణములకంటే భిన్నముగా చెప్పినచో జ్ఞేయత్వమందు వాచ్యత్వముయొక్క వ్యాప్తి కలుగదు ఎందుచేతననగా వాచ్యత్వమునకు అన్ని అధికరణములందూ ప్రపంచమంతా వచ్చును, కనుక సాధ్యము = వాచ్యత్వము యొుక్క అన్ని అధికరణముల భేదము ఆశ్రయముకాకపోవుటచే అప్రసిద్ధమగుచున్నది.

శ్రీ గణేశాయనమః

పంచలక్షణీ

తత్త్వచింతామణి - నను అనుమితి హేతువ్యాప్తిజ్ఞానే కా వ్యాప్తిః?

మాధురీమూలం - అనుమాన ప్రామాణ్యం నిరూప్య, వ్యాప్తిస్వరూప నిరూపణమారభతే 'నను' ఇత్యాదినా । 'అనుమతిహేతు' ఇత్యస్య 'అనుమాననిష్ఠ ప్రామాణ్యానుమితి హేతు' ఇత్యర్థః 'వ్యాప్తిజ్ఞానే' ఇత్యత్ర చ విషయత్వం సప్తమ్యర్థః, తథాచ అనుమాననిష్ఠ ప్రామాణ్యానుమితిహేతు వ్యాప్తి జ్ఞానవిషయీభూతా వ్యాప్తిః కా? అనుమాన నిష్ఠ ప్రామాణ్యానుమితి హేత్విత్యనేన వ్యాప్తేరనుమాన ప్రామాణ్యోప పాదకత్వ కథనాదను మానప్రామాణ్య నిరూపణానంతరం వ్యాప్తి నిరూపణే ఉపోద్ఘాత ఏవ సంగతిః సూచితా । ఉపపాదకత్వం చ అత్ర జ్ఞాపకత్వం ।

సంపత్కరీ - మూలగ్రంధ రచయిత అయిన గంగేశోపాధ్యాయుడు అనుమానప్రమాణము ప్రతిపాదించి, అనుమితికి హేతువైన వ్యాప్తి జ్ఞానమునందు 'వ్యాప్తి' అనగా ఏమిటి ? అని ఈ వాక్యముచే వ్యాప్తి స్వరూప ప్రతిపాదనకు ఉపక్రమించాడు 'అనుమితి హేతు' శబ్దము యొక్కఅర్థము - అనుమానమునందు ప్రామాణ్యము యొక్క అనుమితి కారణం, 'వ్యాప్తిజ్ఞానే' శబ్దమునందు జ్ఞానశబ్దముపైగల సప్తమీ విభక్తి యొక్క అర్థము విషయత్వము. అది ఈ విధముగా చెప్పవచ్చును. 'అనుమానమునందు ప్రామాణ్యముయొక్క అనుమతికి కారణమైన వ్యాప్తి జ్ఞాననమునకు విషయీభూతమైన వ్యాప్తి అనగా ఏమి ?

అనుమానమునందు ప్రామాణ్యముయొక్క అనుమితి కారణము చెప్పుటవలన, వ్యాప్తియందు అనుమానప్రామాణ్యముయొక్క ఉపపాదకత్వము చెప్పుటవలన అనుమాన ప్రామాణ్యప్రతిపాదనానంతరం వ్యాప్తి ప్రతిపాదన చేయుటలో ఉపోద్ఘాతమే 'సంగతి' అగుచున్నది. మరియు వ్యాప్తియందు అనుమాన ప్రామాణ్యము యొక్క ఉపపాదకత్వము జ్ఞాపకత్వరూపమగుచున్నది.

ఇక్కడ 'సంగతి' గూర్చి కొంత వివరించాలి. 'సంగతి' అనగా ఒక పదార్థము నిరూపించినా నంతరం మరొక పదార్థనిరూపణ చేయునపుడు, ముందు నిరూపించిన పదార్థము యొక్క విషయుము ఆపేక్షిత మగుటచే 'సంగతి' అనబడును. దీనినే

తర్కపరిభాషలో ఇలా 3 విధాలుగా నిర్వహించారు.

1. అనంతరాభిధాన ప్రయోజక జిజ్ఞాసాజనక జ్ఞానవిషయః అర్థఃసంగతిః - లేదా మరొకలా చెప్పవచ్చు.
2. యన్నిరూపణానంతరం యన్నిరూపణ ప్రయోజకజిజ్ఞాసాజనక జ్ఞానవిషయో అర్థః సంగతిః - ఇంకొకలా చెప్పవచ్చు.
3. ఉక్తజిజ్ఞాసాజనక నిరూప్యతావచ్ఛేదక ధర్మప్రకారక స్మరణ ప్రయోజక నిరూప్యనిష్ఠః సంబంధః సంగతిః।

ఈ 'సంగతి' 6 భేదములుగా నున్నది.

శ్లో॥ సప్రసంగ ఉపోద్ఘాతో హేతుతాఽవసరస్తథా।
నిర్వాహకైక్య కార్యైక్యే షోఢా సంగతిరిష్యతే ॥

1. ప్రసంగం, 2. ఉపోద్ఘాతం, 3. హేతుతా, 4. అవసరః, 5. నిర్వాహకైక్యః, 6. కార్యైక్యః

మాధురీమూలం - కేచిత్తు అనుమితి పదం అనుమితి నిష్ఠేతర భేదానుమితిపరం, తథాచానుమితినిష్ఠేతర భేదానుమితౌ యోహేతుః ప్రాగుక్తవ్యాప్తి ప్రకారకపక్షధర్మతాజ్ఞాన జన్య జ్ఞానత్వరూపః, తద్ఘటకం యద్వ్యాప్తిజ్ఞానం, తదంశే విశేషణీ భూతా వ్యాప్తిః కా? ఇత్యర్థః, ఘటకత్వార్థక సప్తమ్యా తత్పురుషసమాసాత్, తథా చ ప్రాగుక్తానుమతి లక్షణ ఉపోద్ఘాతేవ సంగతిః అనేన సూచితా ఇత్యాహుః॥

సంవత్కరీ - కొందరు పండితులు 'అనుమితి' పదమునకు అనుమితియందు ఇతర భేదముయొక్క అనుమితి అర్థము చెప్పుచున్నారు. అనుమితి పదమునకు హేతుపదముతోబాటు సప్తమీ తత్పురుషసమాసము, మరియు హేతుపదమునకు ఘటకత్వరూప అర్థమును బోధించు సప్తమీవిభక్తితో కలసినదిగా భావించి దానిని వ్యాప్తిజ్ఞాన శబ్దముతోబాటు తత్పురుష సమాసము చెప్పుచున్నారు. అనగా - అనుమితియందు ఇతర భేదముయొక్క అనుమితి కి హేతుభూతమైన ముందు చెప్పబడిన 'వ్యాప్తిప్రకారక పక్షధర్మతాజ్ఞానజన్య జ్ఞానత్వరూప అనుమతి లక్షణము, దానికి ఘటకమైన వ్యాప్తి జ్ఞానము యొక్క జ్ఞానాంశమునందు విశేషణమైన వ్యాప్తి ఏది ? - ఈ వ్యాఖ్యానుసారముగా ఇట్లు సూచితమగుచున్నది. అనుమతి లక్షణ నిరూపణానంతరం వ్యాప్తి

నిరూపించబడుచున్నది. ఇందు అనుమితి లక్షణము యొక్క ఉపోద్ఘాతమే సంగతి యగుచున్నది.

'ఘటకత్వం' గూర్చి కొంత వివరిస్తాను. 'యత్ర యదవిషయక ప్రతీతి విషయత్వాభావః సతత్రఘటకః' అనగా దేనిని విడచిపెట్టి దేనియొక్క ప్రతీతి కలుగదో అది దానికి 'ఘటక' మగును. ఉదా - రక్తదండః - ఇందు ఘటకము రక్తత్వము మరియు దండత్వము, ఎందుచేతననగా రక్తత్వ - దండత్వములను విడచి 'రక్తదండ' ప్రతీతికలుగదు. ప్రకృతములో వ్యాప్తి పదార్థము - వ్యాప్తి విశిష్ట పక్షధర్మతాజ్ఞాన జన్యజ్ఞానత్వరూప అనుమతి లక్షణమునకు 'ఘటక' మగుచున్నది. ఎలాగంటే ఏ జ్ఞానము వ్యాప్తి విషయకముకాదో అది వ్యాప్తి ఘటిత జ్ఞానత్వమునకు విషయము కాదు.

మాధురీమూలం - న తావదవ్యభిచరితత్వం, తద్ధి న సాధ్యాభావవదవృత్తిత్వం, సాధ్యవత్ ప్రతియోగికా న్యోన్యాభావా సామానాధికరణ్యం, సకల సాధ్యాభావ వన్నిష్ఠా భావ ప్రతియోగిత్వం, సాధ్యవదన్యా వృత్తిత్వం వా కేవలాన్వయిన్యభావాత్ ।

నతావదితి । 'తావత్' వాక్యాలంకారే । 'అవ్యభిచరితత్వం' అవ్యభిచరితత్వ పదప్రతిపాద్యం; తత్ర హేతుమాహ - తద్ధిత్యాది - హి - యస్మాత్, తత్ అవ్యభిచరితత్వ పదప్రతిపాద్యం; నేతి, సర్వస్మిన్నేవ లక్షణే సంబధ్యతే, తథాచ వ్యాప్తిర్యతః సాధ్యాభావ వదవృత్తిత్వాది రూపా వ్యభిచరితత్వ శబ్దప్రతిపాద్యస్వరూపాన, అతో2వ్యభిచరితత్వ శబ్ద ప్రతిపాద్యరూపా న ఇత్యర్థః పర్యవసితః, విశేషాభావ కూటస్య సామాన్యా భావ హేతుతా చప్రసిద్ధా ఏవేతి, అతేవ నఞ ద్వయోపాదానం న నిరర్థకమ్ ।

సంపత్కరీ - 'తావత్' అనునది వాక్యశోభాధాయకముగా చెప్పబడినది. 'అవ్యభిచరితత్వం' అనగా అవ్యభిచరితత్వ పదముచే ప్రతిపాద్యమైనది - వ్యాప్తిస్వరూపము అవ్యభిచరితత్వ పదముచే ప్రతి పాద్యముకాదు. దీనికి సమర్థనగా మూలకారుడు 'తద్ధి నసాధ్యాభావవదవృత్తిత్వం' నుండి సాధ్యవదన్యవృత్తిత్వం వా' వరకు హేతు ప్రతిపాదన చేశాడు.

1. సాధ్యాభావవదవృత్తిత్వం, 2. సాధ్యవద్ భిన్నసాధ్యాభావవదవృత్తిత్వం, 3. సాధ్యవత్ ప్రతియోగి కాన్యోభావాసామానాధికరణ్యం, 4. సకల సాధ్యాభావవన్నిష్ఠా

భావ ప్రతియోగిత్వం, 5. సాధ్యవదన్యావృత్తిత్వం - అను 'పంచలక్షణము' లందూహేతు ప్రతిపాదన చేయబడింది.

వ్యాప్తిస్వరూపము పంచలక్షణములందూ ప్రత్యేకముగా భిన్నముగా చెప్పబడినది. అయితే వ్యాప్తిసర్వరూపము అవ్యభిచరితత్వ పదము యొక్క ప్రతిపాద్య అర్థము కంటే భిన్నమైనది. ఎందుచేతననగా అవ్యభిచరితత్వ పదమునకు 'సాధ్యాభావ వదవృత్తిత్వాది పంచలక్షణముల అర్థమే సంభవించుచున్నది. కాని వ్యాప్తి స్వరూపము ఆ పంచ లక్షణములందూ ప్రత్యేక భిన్నము, ఎందుచేతననగా పంచలక్షణములకూ కేవలాన్వయి సాధ్యక హేతువునందు (ప్రమేయత్వాది సాధ్యక వాచ్యత్వాది హేతువునందు) అభావమున్నది కనుక అవ్యాప్తి కలుగుచున్నది. అవ్యభిచరితత్వ పదమునకు పంచలక్షణములచే ప్రతిపాద్యములందు కొన్నిటియందు సాధ్యాభావము, కొన్నిటియందు సాధ్యవద్భేదము చెప్పుటవలన కేవలాన్వయి సాధ్యక స్థలమునందు సాధ్యాభావము మరియు సాధ్యవద్భేదముచే ఘటితమైన లక్షణము అప్రసిద్ధమగును. పంచలక్షణముల భేదముచే వ్యాప్తిస్వరూపమునందు అవ్యభిచరితత్వ ప్రతిపాద్య భేదసిద్ధిలో అప్రయోజకత్వశంక చేయునవసరములేదు. ఎందుచేతననగా 'ఏది ఏవన్తువుయొక్క విశేషాభావకూటమునకు ఆశ్రయమగునో అది దాని సామాన్యా భావమునకు ఆశ్రయమగును.' అను సర్వసమ్మత వ్యాప్తికి లోపమేర్పడును. అందుచేత కేవలాన్వయిసాధ్యక సద్ధేతువునందు సాధ్యాభావవదవృత్తిత్వాది లక్షణములు అవ్యాప్తములగుటవలన వ్యాప్తికి మరొకలక్షణము చెప్పవలసియున్నది.

సారాంశము - అనుమతికి హేతువైన వ్యాప్తిజ్ఞానమునకు విషయభూతమైన వ్యాప్తి ఏమిటి ? అను ప్రశ్నకు సమాధానముగా వ్యాప్తి అవ్యభిచరితత్వ రూపముకాదు ఎందుచేతననగా సాధ్యాభావవదవృత్తిత్వాది పంచవిధ అవ్యభిచరితత్వ పదార్థముల కంటే భిన్నమైనది. వ్యాప్తి, కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందుకూడా ఉంటుంది. మరియు అవ్యభిచరితత్వ పదమునకు చెప్పబడిన పంచవిధ ప్రతిపాద్యములు కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు ఉండుటలేదు.

మాధురీమూలం - సాధ్యాభావవదవృత్తిత్వమ్ ఇతి । వృత్తమ్ వృత్తిః, భావే నిష్ఠా ప్రత్యయాత్; వృత్తస్యాభావః అవృత్తం, వృత్త్యభావ ఇతి యావత్, సాధ్యాభావవతో2వృత్తం సాధ్యాభావవద వృత్తం, సాధ్యాభావవద్వృత్త్యభావ ఇతి

యావత్, తద్యత్రాస్తి స సాధ్యాభావవదవృత్తి మత్వర్థీయేన్ ప్రత్యయాత్, తస్యభావః సాధ్యాభావవదవృత్తిత్వమ్, తదా చ సాధ్యాభావవద్ వృత్యభావవత్వమితి ఫలితమితి ప్రాంచః

సంపత్కరీ - 'సాధ్యాభావవద్' శబ్దమునకు 'అవ్యయీభావఅవృత్త శబ్దముతోపాటు తత్పురుష సమాసము, ఈ అవ్యయీభావాంత తత్పురుష సమాస శబ్దముచే ఇన్ ప్రత్యయము చేయగా సాధ్యాభావవదవృత్తిన్ శబ్దమేర్పడును. దీనికి భావార్థమందు 'త్వ' ప్రత్యయము చేయుటచే 'సాధ్యాభావవద వృత్తిత్వ' శబ్దము సిద్ధించును.

వృత్‌ధాతువునకు భావార్థమునందు నిష్ఠా 'క్త' ప్రత్యయముచేయగా 'వృత్త' ఏర్పడును. దాని అర్థము వృత్తి. వృత్తం యొక్క అభావార్థమునందు 'నఞ' పదముతో సమాసము చేయగా 'అవృత్త' శబ్దమేర్పడును దీని అర్థము వృత్త్యభావము, ఈ విధముగా సాధ్యాభావవత్వమునకు అవృత్తం అను అర్థములో అవ్యయీభావాంత తత్పురుష సమాసము ద్వారా సాధ్యాభావవదవృత్త శబ్దమేర్పడును.

దీనికి మత్వర్థీయ 'ఇన్' ప్రత్యయముచేయగా సాధ్యాభావ వదవృత్తిన్ శబ్దమేర్పడినది. 'తస్యభావః' అను అర్థములో 'త్వ' ప్రత్యయముచేయగా 'సాధ్యాభావవదవృత్తిత్వ' శబ్దమేర్పడినది. సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావమని ఫలితార్థం.

వహ్నిమాన్ ధూమాత్ అనుచోట - సాధ్యంవహ్ని, సాధ్యాభావం వహ్న్యభావం, సాధ్యాభావవాన్ సరస్సు (జలహ్రదం), తన్నిరూపిత వృత్తి మీనం, శైవలం మొ॥ దీని అభావం ధూమమునందు కలదు కనుక లక్షణ సమన్వయం అయినది.

మాధురీమూలం - తదనత్; న కర్మధారయాన్మత్వర్థీయో బహువ్రీహిశ్చేత్తదర్థ ప్రతిపత్తికరః ఇత్యనుశాసన విరోధాత్। తత్ర కర్మధారయపదస్య బహువ్రీహీతర సమాసపరత్వాత్, తచ్చ అగుణవత్వమితి సాధర్మ్య వ్యాఖ్యానా వసరే గుణప్రకాశ రహస్యే తద్ధీధితి రహస్యేచ స్ఫుటమ్, అవ్యయీ భావోత్తరపదార్థేన సమం తత్సమాసా నివిష్ట పదార్థాంతరాన్వయ స్యావ్యుత్పన్నత్వాత్ యధా భూతల ఉపకుంభం భూతలే౽ఘటమిత్యాదౌ భూతలవృత్తి ఘటస మీవ తదత్యంతా భావయోః అప్రతీతేః

సంపత్కరీ - <u>మధురానాథుడు ముందుచెప్పిన ప్రాచీనుల వ్యాఖ్య అసంగత మనుచున్నాడు.</u> ఎందుచేతననగా 'సాధ్యాభావవదవృత్త' శబ్దమునకు మత్వర్థీయ ఇన్ ప్రత్యయము శబ్దశాస్త్ర అనుశాసనమునకు విరుద్ధము. 'న కర్మధారయాన్మత్వర్థీయః బహుప్రీహిశ్చేత్తదర్థ ప్రతిపత్తికరః' అని చెప్పుట వలన - అనగా కర్మధారయ సమాసముతో మత్వర్థీయ ప్రత్యయము చేయుట వలన లభించు అర్థము. బహుప్రీహి సమాసము చేయుటవలనే సిద్ధించుచున్నచో, కర్మధారయ సమాసముతో మత్వర్థీయ ప్రత్యయము చేయరాదు. అందుచేతనే పీతాంబర సంబంధీ అను అర్థములో పీతాంబరవాన్ అనుశబ్దము సాధువుకాదు. ఎందుచేతననగా పీతాంబరవాన్ శబ్దము పీతాంబర అను కర్మధారయ సమాసముతో 'మతుప్' ప్రత్యయమువలన సిద్ధించుచున్నది. ఈ శబ్దమునకు పీతాంబర సంబంధీరూప అర్థము పీతంఅంబరం యస్యసః అను బహుప్రీహి చేతనే సిద్ధించుచున్నది.

ప్రకృతములో సాధ్యాభావవతః అవృత్తిః యత్ర అను బహుప్రీహి చేతనే సిద్ధించుచున్నది. అయినా అనుశాసనములో కర్మధారయ పదము యథాశృతార్థకం కాదు బహుప్రీహి భిన్న సమాస పరముగా అర్థం చేసుకోవాలి. ఇది 'అగుణవత్వం' శబ్దమునకు రెండు విధములా వ్యాఖ్యానము చేయు సంబంధములో గుణప్రకాశ రహస్య గ్రంథములోనూ గుణ దీధితి రహస్యమను గ్రంథములోనూ గుణాది పదార్థములకు అగుణవత్వ రూపసాధర్మ్యము వ్యాఖ్యానించు సందర్భములో స్పష్టము చేయబడినది.

వృత్తస్య అభావః అనుఅర్థమునందు 'నఞ్' పదమునకు వృత్త పదమునకు సమాసముచేయగా 'అవృత్త' పదమేర్పడినది. దానితో సాధ్యాభావవద్ శబ్దమునకు పంచమీ తత్పురుష సమాసము చేయబడినది. కాని ఇది సంగతముకాదు. ఎందు చేతననగా అవ్యయీ భావసమాసమునకు ఉత్తరపదార్థముతో బాటు అవ్యయీభావ సమాసమునందు ప్రతిష్ఠముకాని పదములు అర్థము యొక్క అన్వయము చెప్పరాదు. ఎలాగంటే 'భూతలోపకుంభం' ఈశబ్దములో ఉపకుంభం అను అవ్యయీభావ సమాసమునకు ఉత్తర పదార్థం కుంభంతోబాటు భూతలపదార్థ అన్వయము చెప్పి 'భూతలవృత్తికుంభ సమీపం' అదేవిధంగా 'భూతలే2ఘటం' అను శబ్దమువలన 'అఘట' అను అవ్యయీ భావసమాసమునకు ఉత్తర పదార్థము ఘటముతో బాటు భూతల పదార్థమునకు అన్వయం చేసినచో భూతలవృత్తి

ఘటాభావ రూప అర్థము ప్రతీతికాదు. అవ్యయీ భావసమాసమునకు ఉత్తరపదార్థముతోబాటు ఆసమాసము నందు ప్రవిష్టముకాని పదముల అర్థము మాన్యమైనచో అట్టి ప్రతీతి కలుగును. కనుక 'సాధ్యాభావవదవృత్త' శబ్దముచే సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావరూప' అర్థ ప్రతీతి కలుగదు.

మాధురీమూలం - ఏతేన వృత్తేరభావో2వృత్తిత్యవ్యయీ భావానంతరం సాధ్యాభావతో2వృత్తి యత్రేతి బహుప్రీహిరిత్యపి ప్రత్యుక్తం, వృత్తాసాధ్యా భావవతో2నన్వయాప్తతేః, అవ్యయీభావ సమాసస్యావ్యయ తయా తేన సమం సమాసాంతరానంభవాచ్చ, నఞంసాధ్యాది రూపావ్యయ విశేషాణామేవ సమస్యమానత్వేన పరిగణితత్వాత్ ।

సంపత్కరీ - 'వృత్తేరభావః' అను అర్థము నందు నఞ పదముతో అవ్యయీభావ సమాసము చేసి అవృత్తి శబ్దము సిద్ధింపచేసి సాధ్యాభావవతః అవృత్తిఃయత్ర అను బహుప్రీహి సమాసము ద్వారా కలుగు వ్యాప్తిలక్షణము యొక్క వ్యాఖ్యకూడా నిరస్తమైనది. ఎందుచేతననగా అవ్యయీభావ సమాసమునకు ఉత్తరావయవభూత వృత్తి శబ్దము యొక్క అర్థము కలుగుచున్నది. అందుచేత సమాసమునకు అఘటకమైన 'సాధ్యభావవద్' అను శబ్దముయొక్క అన్వయము కలుగదు. అవృత్త - అవృత్తి రెండు శబ్దములు అవ్యయీభావ సమాసమువలన అవ్యయ రూపములగుచున్నవి. వీటిలో ఇతర పదములకు సమాసాంతరము కలుగదు. వ్యాకరణ శాస్త్రమందు నఞ-ఉప-అధి మొ॥ పరిగణిత అవ్యయ విశేషములకు సమాసయోగ్యత్వము అంగీకరించబడినది.

మాధురీమూలం - వస్తుతస్తు 'సాధ్యాభావవతో న వృత్తిః యత్ర' ఇతి త్రిపద వ్యధికరణ బహుప్రీహ్యుత్తరం త్వ ప్రత్యయః, సాధ్యాభావవత ఇత్యత్ర నిరూపితత్వం షష్ఠ్యర్థః, అన్వయశ్చాస్య వృత్తౌ, తథాచ సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావవత్వం అవ్యభిచరితత్వమితి ఫలితమ్, న చ వ్యధికరణ బహుప్రీహిః సర్వత్ర న సాధురితి వాచ్యం, అయంహేతుః సాధ్యాభావవదవృత్తి రిత్యాదౌ వ్యధికరణ బహుప్రీహింవినా గత్యంతరాభావేన అత్రాపి వ్యధికరణ బహుప్రీహిః సాధుత్వాత్।

సంపత్కరీ - 'సాధ్యాభావవతః న వృత్తిః యత్ర' అను అర్థమందు త్రిపద, వ్యధికరణ బహుప్రీహి - విజాతీయవిభక్తిగల మూడు పదముల బహుప్రీహికి ఉత్తరమున 'త్వ' ప్రత్యయము ఏర్పడినది. సాధ్యాభావవతః అనునది షష్ఠ్యంతం,

సాధ్యాభావవత్ శబ్దమునకు సాధ్యాభావాధికరణం అర్థం, షష్ఠీవిభక్తికి 'నిరూపితత్వ' రూపం అర్థము, వృత్తి శబ్దమునకు వృత్తిరూప అర్థము దీనికి అభావవత్ రూప లాక్షణికార్థముయొక్క ఏకాదేశాభావమునందు అన్వయము. సాధ్యాభావాధికరణ నిరుపితవృత్త్యభావం లక్షణ వాక్యార్థమగుచున్నది. దీనిఫలితం 'అవ్యభిచరితత్వం'. అనగా సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి వ్యభిచార అభావము - ప్రతిపాద్యవ్యాప్తి అగుచున్నది. వ్యధికరణ బహువ్రీహి అన్నిచోట్లా సాధువుకాదు. అనుటకుదరదు. ఎందుచేతననగా ఈ హేతువు సాధ్యాభావ వదవృత్తి అనువ్యవహారము కలుగుచున్నది. కాని ఈ వ్యవహారము 'సాధ్యాభావవత్' శబ్దము 'నఞ' శబ్దము మరియు వృత్తి శబ్దమునకు 'సాధ్యాభావవతో నవృత్తిః యత్ర। అను వ్యధికరణ బహువ్రీహి వలన తప్ప మరొకలా సిద్ధించదు. కనుక ఇచట వ్యధికరణ బహువ్రీహి సాధువేయగుచున్నది.

మాధురీమూలం - సాధ్యాభావాధికరణ వృత్త్యభావశ్చ తాదృశ వృత్తిసామాన్యా భావో బోధ్యః। తేన ధూమవాన్ వహ్నేరిత్యాదౌ ధూమాభావ వజ్జలహ్రదాది వృత్త్యభావస్య ధూమాభావవద్ వృత్తిత్వ జలత్వో భయత్వావచ్ఛిన్నాభావస్యచ వహ్నౌసత్త్వేఽపి నాతివ్యాప్తిః।

సంపత్కరీ - సాధ్యాభావాధికరణ వృత్యభావమునకు అర్థము సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి ప్రతియోగిక అభావము. ఇచ్చట సాధ్యమువహ్ని, సాధ్యాభావము వహ్న్యా భావము దానికి అధికరణము జలహ్రదం తన్నిరూపిత వృత్తి మీనం - శైవలం మొ॥, దాని అభావము ధూమమునందుకలదు.

ధూమసాధ్యకవహ్నిహేతువు వ్యభిచారియగుచున్నది. దానిలక్షణవ్యావృత్తి ఇట్లుండును. సాధ్యం ధూమం, సాధ్యాభావం ధూమాభావం దానిఅధికరణం అగ్నితప్త అయోగోలకలోహఖండం దానియందు అగ్ని సంయోగమువలన తన్నిరూపితవృత్తి వహ్నియందున్నది. అందుచేత దానియందు తన్నిరూపితవృత్తి ప్రతియోగికా భావము లేకపోవుటచే ధూమమునకు వ్యాప్తిలేదు.

సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి ప్రతియోగికాభావం వ్యాప్తి లక్షణంగా గ్రహించడం ఉచితంకాదు. ఎందుచేతననగా ధూమాభావాధికరణ జలహ్రదనిరూపిత వృత్త్యభావము మరియు ధూమాభావాధికరణ నిరూపిత వృత్తి జలోభయాభావము కూడా సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి ప్రతియోగికాభావమే.

ఎందుచేతననగా ప్రథమ అభావమునకు ప్రతియోగి అయిన ధూమాభావాధికరణ జలహ్రదనిరూపిత వృత్తి కూడా సాధ్యాభావాధికరణ నిరూపితవృత్తియే. అలాగే ద్వితీయ అభావమునకు ప్రతియోగి అయిన సాధ్యాభావాధికరణ నిరూపితవృత్తి జలం అందుచేత రెండు అభావములూ సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి ప్రతియోగిక అభావమే. ఆ రెండూ వహ్నియందున్నవి. ప్రథమ అభావము వహ్నియందు ఎలా ఉన్నదనగా దాని ప్రతియోగి ధూమాభావాధికరణ జలహ్రదనిరూపిత వృత్తి వహ్నియందులేదు. రెండవ అభావమునకు ధూమాభావాధికరణ నిరూపిత వృత్తిరూప ప్రతియోగికి వహ్నియందున్నప్పటికీ జలరూప ప్రతియోగి దానియందులేదు. రెండు అభావములయొక్క విరోధము, ఉభయప్రతియోగితో ఏర్పడును. కేవలం ఒక ప్రతియోగితో ఏర్పడదు. అందుచేత సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి ప్రతియోగికాభావమును వ్యాప్తిగా అంగీకరించుటవలన ధూమవ్యభిచారి నిరూపిత వృత్తి సామాన్యాభావమునే వ్యాప్తిగా అంగీకరించుట ఉచితమగును. ఎందుచేతననగా సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావమునకు అర్థమేమనగా "సాధ్యాభావాధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన అవచ్ఛేదకత కంటే అనిరూపిత ఏ సాధ్యాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకతకలదో దానికంటే భిన్నమైన వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన అవచ్ఛేదకతకంటే అనిరూపిత ఏ సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి నిష్ఠ ప్రతియోగిత కలదో, తాదృశ ప్రతియోగితా నిరూపకా భావము' - ఈ అభావమును వ్యాప్తిగా అంగీకరించుటవలన ధూమాభావాధికరణ జలహ్రదనిరూపిత వృత్యభావమూ అలాగే ధూమాభావాధికరణ నిరూపిత వృత్తి, జలోభయాభావము వ్యాప్తి కాజాలవు. ఎందుచేతననగా దానియందు ప్రథమాభావ ప్రతియోగికలదు. ధూమాభావాధికరణ జలహ్రదనిరూపిత వృత్తి, దానియందుండు ప్రతియోగితకు అవచ్ఛేదకత అగును. వృత్తిత్వము మరియు ధూమభావాధికరణము జలహ్రదమందు కలదు. ధూమాభావాధికరణ జలహ్రదమందు ఏ ప్రతియోగితా వచ్ఛేదకతకలదో దానికి రెండు అవచ్ఛేదకములున్నవి. అవి 1. ధూమాభావాధికరణత్వము, 2. జలహ్రదత్వము. ఈవిధముగా ఆ ప్రతియోగితావచ్ఛేదకత సాధ్యాభావాధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన జలహ్రదత్వనిష్ఠ అవచ్ఛేదకతకంటే నిరూపితమగుటవలన, సాధ్యాభావాధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకతకంటే భిన్న అవచ్ఛేదకత కంటే అనిరూపితముకాదు. అందుచేతనే ధూమాభావాధికరణ జలహ్రదనిష్ఠ అవచ్ఛేదకతా సాధ్యాభావాధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన

అవచ్ఛేదకత కావలసివచ్చును. అందుచేత దానితో ప్రథమ అభావమునకు ప్రతియోగితకు నిరూపితమగుట వలన ఆ అభావము సాధ్యాభావాధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకతకంటే భిన్నమైన అవచ్ఛేదకతతో అనిరూపిత సాధ్యాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన మరియు వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకతకంటే భిన్నమైన అవచ్ఛేదకతతో అనిరూపిత ప్రతియోగితకు నిరూపక అభావము కానేరదు.

ఈ ప్రకారము ద్వితీయ అభావము కూడా సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావరూపము కాలేదు. ఎందుచేతననగా దాని ప్రతియోగిత ధూమాభావాధికరణ నిరూపిత వృత్తి మరియు జలము రెండింటియందు కలదు. <u>అందుచేత చెప్పబడిన ప్రతియోగితకు నాలుగు అవచ్ఛేదకములు కలవు. ధూమాభావాధికరణము, వృత్త్యము, జలత్వము, ఉభయత్వము.</u> కనుక ఆ అభావమునకు ప్రతియోగిత సాధ్యాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకత మరియు వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన జలత్వ మరియు ఉభయత్వనిష్ఠ అవచ్ఛేదకతతో నిరూపిత మగుటవలన సాధ్యాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకత మరియు వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన అవచ్ఛేదకతతో అనిరూపితముకాదు. అందుచేత అభావము కూడా సాధ్యాభావాధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన అవచ్ఛేదకతతో అనిరూపిత సాధ్యాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకతకంటే భిన్నమైన మరియు వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన అవచ్ఛేదకతతో అనిరూపిత ప్రతియోగితకు నిరూపకము కాకపోవుటవలన, చెప్పబడిన, సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావరూపముకాదు.

చివరకు చెప్పబడిన రెండు అభావములూ వ్యాప్తి రూపములుకావు. కాని 'ధూమాభావాధికరణ నిరూపిత వృత్తిర్నాస్తి' అను ప్రతీతికి విషయభూతమైన 'ధూమాభావాధికరణ నిరూపిత వృత్త్యభావమే చెప్పబడిన సాధ్యాభావాధికరణ నిరూపతి వృత్తి సామాన్యాభావము. ఎందుచేతననగా దీని ప్రతియోగితకు రెండు అవచ్ఛేదకములున్నవి. 1. ధూమాభావాధికరణము, 2. వృత్తిత్వము. ఈ విధముగా ధూమాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకతకు ఒకే అవచ్ఛేదకము కలదు. అది 'ధూమాభావాధికరణత్వము', అందుచేత ''సాధ్యాభావాధికరణత్వనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకతా అనిరూపిత సాధ్యాభావాధికరణనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న ఏవం వృత్తిత్వ నిష్ఠ అవచ్ఛేదకతా భిన్న అవచ్ఛేదకతా అనిరూపిత ప్రతియోగితా నిరూపక అభావము, ధూమమునకు వ్యాప్తిఅగును.

ఈ అభావము వహ్నియందుండదు. కారణమేమనగా వహ్నియందు ధూమాభావాధికరణ అయోగోలకనిరూపిత వృత్తి ఉండుటవలన దానియందు ధూమాభావాధికరణ నిరూపితవృత్తి లేదు అను ప్రతీతి కలుగదు. అందుచేత వహ్నియందు ధూమవ్యాప్తికి అతివ్యాప్తి కలుగదు.

మాధురీ మూలం - సాధ్యాభావవద్వృత్తిశ్చ హేతుతావచ్ఛేదక సంబంధేన వివక్షణీయా, తేన వహ్న్యభావవతి ధూమావయవే జలహ్రదాదౌచ సమవాయేన కాలికవిశేషణ తాదినా చ ధూమస్య వృత్తావపి న క్షతిః॥

సంపత్కరీ - చెప్పబడిన వ్యాప్తి లక్షణమందు సాధ్యాభావవన్నిరూపిత వృత్తియందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వమును నివేశనంచేసి 'సాధ్యాభావాధికరణ నిరూపిత హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న వృత్తిసామాన్యాభావము' వ్యాప్తిగా చెప్పవలసివున్నది. అలాకానిచో వహ్నిసాధ్యక ధూమమునందు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా ధూమావయవమందు సమవాయ సంబంధము చేతనూ, అలాగే జలహ్రదాదులయందు కాలిక సంబంధము చేతను ధూమముండుటవలన వహ్న్యభావాధికరణ ధూమావయవ నిరూపిత సమవాయసంబంధావచ్ఛిన్న వృత్తి, అలాగే వహ్న్య భావాధికరణ జలహ్రదాది నిరూపిత కాలికసంబంధావచ్ఛిన్న వృత్తి ధూమమందూ ఉండును. అందుచేత 'వహ్న్య భావాధికరణ వృత్తిలేదు' అను ప్రతీతికి విషయభూతమైన వహ్న్య భావాధికరణ నిరూపిత సంయోగ సంబంధావచ్ఛిన్న వృత్త్యభావము ధూమమందు అవశ్యముండును. ఎందుచేతననగా వహ్న్యభావమునకు ఏ అధికరణము నందునూ ధూమము సంయోగసంబంధముచే ఉండదు. కాని ఈ అభావము వహ్న్య భావాధికరణ వృత్తి సామాన్యాభావము కాదు. ఎందుచేతననగా ఈ అభావమునకు ప్రతియోగితా సాధ్యాభావాధికరణ, సంయోగసంబంధావచ్ఛిన్నత్వ మరియు వృత్తిత్వ ఈ మూడు ధర్మములతో అవచ్ఛిన్న మగుటచే సాధ్యాభావాధికరణనిష్ఠ అవచ్ఛేదకత కంటేభిన్నమైన అలాగే వృత్తిత్వ నిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన సంయోగసంబంధావచ్ఛిన్నత్వ నిష్ఠ అవచ్ఛేదకతతో నిరూపితమగుటవలన సాధ్యాభావాధికరణ నిష్ఠ అవచ్ఛేదకతకంటే భిన్నమైన అలాగే వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకతా కంటేభిన్న అవచ్ఛేదకతతో అనిరూపితా ప్రతియోగితకు నిరూపకము కాబోదు. కాని ఎప్పుడు 'సాధ్యాభావాధికరణ నిరూపిత హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న వృత్తి సామాన్యాభావమును వ్యాప్తిగా అంగీకరింతుమో అప్పుడు దాని అర్థము

ఇట్లుండును. "సాధ్యాభావాధికరణనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న, హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వ నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న, వృత్తిత్వ నిష్ఠ అవచ్ఛేదకతా భిన్న అవచ్ఛేదకతా అనిరూపిత సాధ్యాభావాధికరణ నిరూపిత - హేతుతా వచ్ఛేదక సంబంధావచ్ఛిన్న వృత్తినిష్ఠ ప్రతియోగితా నిరూపకాభావము".

సారాంశముగా - వహ్నిని సంయోగసంబంధసాధ్యముగాను మరియు ధూమమును సంయోగ సంబంధముచేత హేతువుగానూ చేయుటవలన 'వహ్న్యభావాధికరణ నిరూపిత సంయోగ సంబంధావచ్ఛిన్న వృత్తిసామాన్యాభావం' వహ్నినిరూపిత వ్యాప్తి అగును, మరియు అదిధూమమునందున్నది. అందుచేత ధూమమునందు వహ్నివ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తికలుగదు.

మాధురీమూలం - సాధ్యాభావశ్చ సాధ్యతావచ్ఛేధక సంబంధావచ్ఛిన్న సాధ్యతా వచ్ఛేదకావచ్ఛిన్న ప్రతియోగితాకో బోధ్యః॥ తేన వహ్నిమాన్ ధూమాదిత్యాదౌ సమవాయాది సంబంధేన వహ్ని సామాన్యాభావవతి సంయోగ సంబంధేన తత్తద్వహ్నిత్వ వహ్ని జలత్వో భయత్వాద్య వచ్ఛిన్నా భావవతి చ పర్వతాదౌ సంయోగేన ధూమస్య వృత్తావపినక్షతిః॥

సంపత్కరీ - చెప్పబడిన లక్షణమందు 'సాధ్యాభావము' నకు అర్థము సాధ్యప్రతియోగికా భావము, కాని సాధ్యాభావమునకు ఈ అర్థముచెప్పినపుడు అ లక్షణము వహ్నిసాధ్యక ధూమహేతువునందు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా సమవాయ సంబంధముచేత వహ్న్యభావము కూడా సాధ్యప్రతియోగికాభావమే. అలాగే సంయోగ సంబంధముచే అయా వహ్న్యభావము మరియు వహ్నిజలోభయా భావముకూడా సాధ్యప్రతియోగికాభావమే. మరియు ఈ అన్ని అభావములకు అధికరణము పర్వతమగుచున్నది. ఎందుచేతననగా 'పర్వతే సమవాయసం బంధేన వహ్నిర్నాస్తి' - పర్వతే తత్తద్వహ్నిర్నాస్తి' - అలాగే 'పర్వతే సంయోగసంబంధేన వహ్నిజలోభయంనాస్తి' అను ప్రతీతులు కలుగుచున్నవి. అందుచేత సాధ్యప్రతియోగికమైన ఈ అభావములకు అధికరణము పర్వతాదులందు సంయోగ సంబంధముచే ధూమముండుటవలన ధూమమందు 'సాధ్యప్రతియోగిక అభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావము' ఉండదు. అందుచేత సాధ్యాభావశబ్దమునకు అర్థము 'సాధ్యప్రతియోగికాభావము' చెప్పకుండా 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావము చెప్పాలి.

సాధ్యాభావమునకు ఈ అర్థము చెప్పినపుడు సమవాయ సంబంధముతో వహ్న్యభావము, అలాగే సంయోగసంబంధముచే తత్తద్వహ్న్యభావము, సాధ్యాభావ శబ్దమువలన గృహీతము కాకపోవలసి వచ్చును. ఎందుచేతననగా సమవాయ సంబంధముచే వహ్న్య భావమునకు ప్రతియోగిత సమవాయ సంబంధముచే అవచ్ఛిన్నమగును. సాధ్యతావచ్ఛేదక నంబంధముతో అవచ్ఛిన్నముకాదు. ఎందుచేతననగా సంయోగసంబంధముచే వహ్ని సాధ్యమైనపుడు ధూమము సంయోగ సంబంధముచే వహ్నికి వ్యాప్తమగును. అందుచేత సాధ్యతావచ్ఛేదక నంబంధము నంయోగమగును. నమవాయముకాదు. ఈ విధముగా సంయోగసంబంధముచే అయా వహ్న్యభావప్రతియోగిత ఆయావహ్నియందున్న తత్తద్వ్యక్తిత్వముచే అవచ్ఛిన్న మగుచున్నవి. సాధ్యతావచ్ఛేదక వహ్నిత్వముచే అవచ్ఛిన్నమగుటలేదు. కనుక ఈ అభావముకూడా సాధ్యాభావ శబ్దముచే గృహీతముకాలేదు. కాని నంయోగ, నమవాయ, ఉభయ సంబంధములచే వహ్న్యభావమూ అలాగే సంయోగ నంబంధముచే వహ్నిజలోభ యాభావము, సాధ్యాభావమునకు చెప్పబడిన అర్థము స్వీకరించినప్పటికీ సాధ్యాభావ శబ్దముచే గృహీతము కావచ్చును. ఎందుచేతననగా ప్రథమఅభావ ప్రతియోగిత వహ్నిత్వరూప సాధ్యతావచ్ఛేదక ధర్మముచే అవచ్ఛిన్నమగును. అలాగే సంయోగ, సమవాయ, ఉభయ సంబంధముచే అవచ్ఛిన్న మగుటచే సంయోగరూప సాధ్యతావచ్ఛేదక నంబంధము చేతకూడా అవచ్ఛిన్నమగును. అందుచేత ఆ అభావము సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న, సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపకము, అలాగే రెండవ అభావము కూడా ప్రతియోగితా నంయోగ రూప సాధ్యతావచ్ఛేదక సంబంధముచే అవచ్ఛిన్నమై అలాగే వహ్నిత్వ జలత్వ, ఉభయత్వ ఈ మూడు ధర్మములచే అవిచ్ఛిన్నమగుటచే వహ్నిత్వరూప సాధ్యతావచ్ఛేదక ధర్మముచే కూడా అవిచ్ఛిన్నమగును.

అందుచేత ఆ అభావముకూడా 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న, సాధ్యతా వచ్ఛేదక ధర్మావచ్ఛిన్న' ప్రతియోగితా నిరూపక అభావము అగుచున్నది. ఆ అభావములకు అధికరణమైన పర్వతాదులందు ధూమము నంయోగ సంబంధముచే ఉంటున్నది. అందుచేత ధూమమందు 'సాధ్యతావచ్ఛేదక నంబంధావచ్ఛిన్న' సాధ్యతా వచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపకఅభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావము, లేకపోవుట వలన వహ్ని సాధ్యక ధూమహేతువునందు అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

అందుచేత ప్రతియోగిత యందు సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వ స్థానమందు సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధానవచ్ఛిన్నత్వమును అలాగే సాధ్యతా వచ్ఛేదక ధర్మావచ్ఛిన్నత్వ స్థానమందు సాధ్యతావచ్ఛేదక ధర్మేతర ధర్మానవచ్ఛిన్నత్వమును నివేశనంచేసి 'సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధావచ్ఛిన్న, సాధ్యతా వచ్ఛేదక ధర్మేతరధర్మానవచ్ఛిన్న వృత్తి సమాన్యాభావము'ను వ్యాప్తిగా అంగీకరించుట అవశ్యకము. ఇటువంటి అభావమును వ్యాప్తిగా అంగీకరించుటచే వహ్నిసాధ్యక ధూమహేతువునందు అవ్యాప్తికలుగదు. ఎందుచేతననగా సంయోగ, సమవాయ, ఉభయ సంబంధముచే వహ్న్యభావము సాధ్యతావచ్ఛేదక సంయోగ సంబంధేతర సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితకు నిరూపక మగుటచే అలాగే సంయోగ సంబంధముచే వహ్నిజలోభయాభావ సాధ్యతావచ్ఛేదక వహ్నిత్వముతో ఇతర జలత్వ మరియు ఉభయత్వముతో అవచ్ఛిన్న ప్రతియోగితకు నిరూపకమగుటచే సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధానవచ్ఛిన్న మరియు సాధ్యతావచ్ఛేదక ధర్మేతర ధర్మానవచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావము లేకపోవుటచే సాధ్యాభావ శబ్దముచే గృహీతముకాదు. కాని 'సంయోగసంబంధావచ్ఛిన్న వహ్నిత్వా వచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావమే సాధ్యాభావ శబ్దముచే గృహీతమగును. అది పర్వతాదులందుండదు, కాని జలహ్రదాదులందుండును అందుచేత చెప్పబడిన సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తిసామాన్యాభావ వహ్నిసాధ్యక ధూమహేతువుచే అబాధితమగుచున్నది.

మాధురీమూలం - నను తథాపి 'గుణత్వవాన్ జ్ఞానత్వాత్' సత్తావాన్ జాతేరిత్యాదౌ విషయిత్వావ్యాప్యత్వాది సంబంధేన తాదృశ సాధ్యాభావవతి జ్ఞానాదౌ జ్ఞానత్వ జాత్యాదేర్వర్తమానత్వాద్ అవ్యాప్తిః॥

సంపత్కరీ - పైన చెప్పినట్లుగా వ్యాప్తిలక్షణము పరిష్కారమయినప్పటికీ ఈ శంక కలుగును. ఏమిటంటే - సమవాయసంబంధముచే జ్ఞానత్వహేతువుచే గుణత్వ సాధ్యక అనుమానముచేసినపుడు జ్ఞానత్వమందు గుణత్వనిరూపిత వ్యాప్తికి పైన చెప్పిన లక్షణమునకు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా గుణత్వాభావరూప సాధ్యాభావమునకు విషయతా సంబంధముచే గుణత్వాభావ విషయక జ్ఞానము అధికరణమగును. దానియందు జ్ఞానత్వము సమవాయసంబంధముచే ఉండును. అందుచేత జ్ఞానత్వమందు 'గుణత్వాభావాధికరణ నిరూపిత సమవాయ

సంబంధావచ్ఛిన్న వృత్తి సామాన్యాభావరూప' వ్యాప్తి ఉండలేదు. లక్షణమందు సాధ్యాభావనిరూపిత అధికరణత చెప్పి ఆ అధికరణత వృత్తి నియామక సంబంధముచే ఉండును అని చెప్పినచో, విషయత వృత్తినియామక సంబంధముకాదు. అందుచేత ఆ సంబంధముచే గుణత్వాభావవిషయక జ్ఞానము గుణత్వాభావరూప సాధ్యాభావమునకు అధికరణము కాలేదు, అయినప్పటికీ ఉక్తలక్షణము అవ్యాప్తముక్తముకాలేదు. ఎందుచేతననగా జాతి సమవాయసంబంధముచే సత్తాకు వ్యాప్యమగుచున్నది. ఎందుచేత దానియందు సత్తానిరూపిత వ్యాప్తికి ఉక్తలక్షణము యొక్క సమన్వయము ఆవశ్యకము; కాని ఈ సమన్వయము సంభవంకాదు. ఎందుచేతననగా సత్తాభావరూప సాధ్యాభావమునకు అవ్యాప్యత్వ సంబంధముచే జ్ఞానాదులు అధికరణమగును, ఎందుచేతననగా జ్ఞానాధికరణమైన ఆత్మయందు సత్తాభావము ఉండకపోవుటచే జ్ఞానాదులు సత్తాభావమునకు అవ్యాప్యమగును మరియు దానియందు జ్ఞానత్వాది జాతియుండును అందుచేత జాతియందు 'సత్తాభావాధికరణ నిరూపితవృత్తి సామాన్యాభావరూప' వ్యాప్తి సంభవించదు.

అయితే దీనియందుకూడా ఇలాశంకించవచ్చు. 'అవ్యాప్యత్వముకూడా వృత్తినియామక సంబంధముకాదు, ఎందుచేత ఆ సంబంధముచే సాధ్యాభావమునకు అధికరణము సంభవముకాకపోవుటచే అవ్యాప్తి కలుగదు' అన్నచో కుదరదు. ఎందుచేతననగా అవ్యాప్యత్వమునకు అర్థము - 'వ్యాప్యత్వాభావం అనగా వ్యభిచారి, మరియు వ్యభిచారికి వృత్తినియామక సంబంధము అంగీకరించడం ఆవశ్యకం, ఎందుచేతననగా 'ధూమసాధ్యకవహ్నిహేతువునందు ఆర్ద్రేంధన సంయోగ ఉపాధి' అను ఉపాధి యందు హేతునిరూపిత వృత్తితకు వ్యవహారము సర్వసమ్మతము మరియు ఇదికూడా వ్యభిచార వృత్తినియామక సంబంధమున్నపుడే కుదురును. ఎందుచేతననగా వ్యభిచారిహేతువుతోబాటు ఉపాధి వ్యభిచారియే సంబంధమగును. దీని ఉద్దేశ్యమేమనగా సాధ్యమునకు వ్యాపకమూ మరియు సాధనకు అవ్యాపక పదార్థమే ఉపాధియగును. ఉపాధియందు సాధన అవ్యాపకత అగుట అనగా 'సాధనయందు ఉపాధి వ్యభిచారి యగుటే' ఎందుచేతననగా ఉపాధి శూన్యమందు సాధన ఉండుటచేతనే ఉపాధి సాధనకు అవ్యాపకమగును. అందుచేతనే ఉపాధియందు సాధనానిరూపిత వ్యభిచారిత్వ సంబంధముచే

సత్తాభావమునకు అధికరణజ్ఞానాదులందు జ్ఞానాదిజాతి ఉండుటచేత జాతియందు సత్తానిరూపిత వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

మాధురీమూలం - నచ సాధ్యాభావాధికరణత్వం అభావీయ విశేషణతా విశేషణతా సంబంధేన వివక్షితమితి వాచ్యం, తథా సతిఘటత్వాత్యంతాభావవాన్ ఘటాన్యోన్య వా పటత్వాదిత్యాదౌ సాధ్యాభావస్య ఘటత్వాదేర్విశేషతా విశేష సంబంధేనాధి కరణస్య అప్రసిద్ధ్యా అవ్యాప్తిరితి చేత్, న, అత్యంతాభావాన్యోన్యాభావయో రత్యంతాభావస్య సప్తమ పదార్థ స్వరూపత్వాత్ ।

సంపత్కరీ - ఇలాచెప్పినచో - లక్షణమందు అభావీయ విశేషణతా విశేషము అనగా స్వరూప సంబంధముచే సాధ్యాభావ నిరూపిత అధికరణత నివేశనం చేసినచో, అవ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా జ్ఞానాది గుణత్వాభావము అలాగే సత్తాభావమునకు స్వరూప సంబంధము అధికరణము కాలేదు, ఎందుచేతననగా దానియందు దాని అభావవిరోధి గుణత్వమూ అలాగే సత్తా విద్యమానమగుచున్నవి, కాని స్వరూప సంబంధముచే నగుణత్వాభావము అలాగే సత్తా భావమునకు అధికరణము క్రమముగా ఘటాది మరియు సామాన్యాది పదార్థములగును. అందుచేత దానియందు సమవాయ సంబంధముచే జ్ఞానత్వాదులు లేకపోవుటచే అవ్యాప్తి కలుగదు. అయినా ఇదిసరికాదు, ఎందుచేతననగా స్వరూప సంబంధముచే 'సాధ్యాభావ నిరూపిత అధికరణత' నివేశన చేసినచో ఘటాత్వాత్యంతాభావ మరియు ఘటాన్యోన్యాభావరూప సాధ్యమునకు వ్యాప్యమైన పటత్వహేతువునందు అవ్యాప్తికలుగును, ఎందుచేతననగా ఘటత్వాత్యంతా భావరూప సాధ్యమునకు అభావము అలాగే ఘటాన్యోన్యాభావరూప సాధ్యమునకు అభావము ఘటత్వరూపమగును మరియు ఘటత్వ జాతిఅగును. అందుచేతనే దానికి స్వరూ సంబంధముచే అధికరణము అప్రసిద్ధమగును. అందుచేత స్వరూప సంబంధముచేత సాధ్యాభావాధి కరణ నిరూపిత వృత్తిత్వాభావమునకు కూడా అప్రసిద్ధి కలుగుటచే అవ్యాప్తి కలుగును. కాని ఇది సరికాదు. ఎందుచేతననగా అత్యంతాభావముయొక్క అత్యంతాభావము, అత్యంతాభావమునకు ప్రతియోగి స్వరూపమూ, అలాగే అన్యోన్యా భావముయొక్క అత్యంతాభావములు, అన్యోన్యాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదక ధర్మ స్వరూపము కాదు, అంతేగాక అభావాత్మక సప్తమ పదార్థ స్వరూపమగును. అందుచేత ఘటాత్యంతాభావము యొక్క అభావము అలాగే ఘటాన్యోన్యాభావము యొక్క అభావము

ఘటత్వస్వరూపముకావు - కాని అభావ స్వరూపమగును, అందుచేత స్వరూప సంబంధముచే సాధ్యాభావాధికరణమునకు అప్రసిద్ధి కలుగకపోవుటచే అవ్యాప్తి కలుగదు.

మాధురీమూలం - అత్యంతాభావ అన్యోన్యా భావయోరత్యంతాభావస్య ప్రతియోగ్యాది స్వరూపత్వ నయే తు సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్యీయ ప్రతియోగితావచ్ఛేదక సంబంధేన సాధ్యాభావాధి కరణత్వం వక్తవ్యమ్, వృత్త్యంతం ప్రతియోగితావిశేషణమ్, తాదృశ సంబంధశ్చ వహ్నిమాన్ ధూమాదిత్యాది భావసాధ్యకస్థలే విశేషణతా విశేష ఏవ, ఘటత్వాభావవాన్ పటత్వాదిత్యాద్య భావసాధకస్థలేతు సమవాయాదిరేవ ।

సంపత్కరీ - అత్యంతాభావముయొక్క అత్యంతాభావమునకు అలాగే అన్యోన్యా భావముయొక్క అత్యంతాభావమునకు అభావస్వరూపము భావించినచో పూర్వోక్తదోషము వారణమగును. అయినప్పటికీ అత్యంతాభావముయొక్క అత్యంతా భావమునకు ప్రథమ అత్యంతా భావముయొక్క ప్రతియోగి స్వరూపమూ, అలాగే అన్యోన్యాభావముయొక్క అత్యంతాభావమునకు ప్రతియోగితావచ్ఛేదక ధర్మస్వరూపము భావించిన ఉక్తదోషము పరిహారముకాదు, ఎందుచేతననగా పటత్వహేతువుచే ఘటత్వాత్యంతాభావమును లేదా ఘటాన్యోన్యా భావమును సాధ్యముచేసిన సాధ్యాభావము ఘటత్వ స్వరూపమగును మరియు అది ఘటత్వజాతి అగును. అందుచేత స్వరూప సంబంధముచే సాధ్యాభావాధికరణము అప్రసిద్ధిఅగుటచే స్వరూప సంబంధముచే సాధ్యాభావనిరూపిత అధికరణతను ప్రవేశింపచేసి వ్యాప్తిలక్షణము నిర్వచించిన పూర్వోక్తస్థలములందు వ్యాప్తికి అప్రసిద్ధికలుగును.

అందుచేత అత్యంతాభావముయొక్క అత్యంతాభావము ప్రతియోగిస్వరూప మగును. అలాగే అన్యోన్యాభావముయొక్క అత్యంతాభావము ప్రతియోగితావచ్ఛేదక ధర్మస్వరూపమగును. ఈమతమందు కూడా ఉక్తస్థలము లందు వ్యాప్తికి ఉక్తలక్షణము యొక్క అప్రసిద్ధికలుగకపోదు అను ఉద్దేశ్యముతో స్వరూప సంబంధముచే సాధ్యాభావ నిరూపిత అధికరణత ప్రవేశింపచేయక 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తి - సాధ్యసామాన్యీయ ప్రతియోగితావచ్ఛేదక సంబంధము' చే, సాధ్యాభావ నిరూపిత అధికరణత యొక్క నివేశనం చేయాలి. ఈ సంబంధ శరీరమందు

(పూర్తివాక్యమందు) 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితా సాధ్యాభావవృత్తి' - ఈ అంశము సాధ్యసామాన్యీయ ప్రతియోగితకు విశేషణము. (వృత్యంతం ప్రతియోగితా విశేషణం) ఈ సంబంధముచే సాధ్యాభావనిరూపిత అధికరణత ప్రవేశింపచేసిన దోషావకాశముండదు. ఎందుచేతననగా 'వహ్నిమాన్ ధూమాత్ - గుణత్వవాన్ జ్ఞానత్వాత్ - సత్తావాన్ జాతేః । ఇత్యాది స్థలములందు ఎచ్చట సాధ్యా భావస్వరూపమున్నదో అచ్చట స్వరూపసంబంధమే ఉక్త సంబంధమగును, మరియు 'ఘటత్వాభావవాన్ పటత్వాత్' అలాగే 'ఘటాన్యోన్యాభావవాన్ పటత్వాత్' ఇత్యాది స్థలములందు ఎచ్చట సాధ్యాభావ స్వరూపమున్నదో, అచ్చట సమవాయాది సంబంధమే అగును. వహ్నిమాన్ ధూమాత్ అను స్థలమునందు సాధ్యతావచ్ఛేదక సంబంధము సంయోగము, సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావము, 'సంయోగ సంబంధముచే వహ్న్యాభావము - సంయోగసంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక వహ్న్యాభావము' దీనియందు వృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యగుచున్నది. వహ్న్యాభావమునకు స్వరూపసంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు స్వరూపస్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగిత, ఎందుచేతననగా వహ్న్యాభావముయొక్క స్వరూపమే అగుచున్నది, అందుచేతనే ఆ అభావమునకు ప్రతియోగిత వహ్నిరూప సాధ్యసామాన్యముచే నిరూపితమగుచున్నది. అలాగే 'గుణత్వవాన్ జ్ఞానత్వాత్' - 'సత్తావాన్‌జాతేః' అను స్థలములందుకూడా గుణత్వాభావము, మరియు సత్తాభావరూప సాధ్యాభావమునందు వృత్తి, గుణత్వ మరియు సత్తారూప సాధ్యసామాన్యముచే నిరూపిత ప్రతియోగిత అగుచున్నది. గుణత్వాభావముయొక్క స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగితా, అలాగే సత్తాభావము యొక్క స్వరూప సంబంధావచ్ఛిన్నప్ర ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగితా అగుచున్నవి. ఎందుచేతననగా గుణత్వాభావాభావము అలాగే సత్తా భావాభావమూ కూడా క్రమముగా లాఘవముచే గుణత్వ స్వరూపమూ అలాగే సత్తా స్వరూపమూ అగుచున్నవి. ఆ ప్రతియోగిత యొక్క అవచ్ఛేదక సంబంధము స్వరూప సంబంధము, విషయితగాని అవ్యాప్యత్వ సంబంధముగాని కాదు. అందుచేత విషయితా అలాగే అవ్యాప్యత్వ సంబంధముచేత సాధ్యాభావమునకు అధికరణము స్వీకరించిన ఉక్తస్థలములందు అవ్యాప్తికలుగదు.

'ఘటత్వాభావవాన్ పటత్వాత్' అను స్థలమందు ఘటత్వాభావము, స్వరూప సంబంధముచే సాధ్యము, అందుచేత 'సాధ్యతా వచ్ఛేదక సంబంధావచ్ఛిన్న

ప్రతియోగితాక సాధ్యాభావము' - ఘటత్వాభావము యొక్క స్వరూప సంబంధముచే అభావమగుచున్నది. ఆ అభావము లాఘవముచే ఘటత్వస్వరూపమగుచున్నది. అందుచేత ఉక్తస్థలమందు సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావము ఘటత్వమగుచున్నది, దాని యందు వృత్తి ఘటత్వాత్యంతాభావరూప సాధ్యసామాన్యముయొక్క ప్రతియోగితకు అవచ్ఛేదక సంబంధము సమవాయమగుచున్నది. ఎందుచేతననగా సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ఘటత్వాత్యంతాభావమే అందు సాధ్యమగుచున్నది.

మాధురీమూలం - సమవాయ, విషయిత్వాది సంబంధేన ప్రమేయాది సాధ్యకే జ్ఞానత్వాది హేతౌ సాధ్యతా వచ్ఛేదక సమవాయాది సంబంధా వచ్ఛిన్న ప్రమేయాద్యభావస్య కాలికాది సంబంధేన యోఽభావఃసోఽపి ప్రమేయతయా సాధ్యాంతర్గతస్తదీయ ప్రతియోగితా వచ్ఛేదక కాలిక సంబంధేన సాధ్యాభావాధికరణే జ్ఞానత్వాదేః వృత్త్యాఽవ్యాప్తి వారణాయ సామాన్య పదోపాదానమ్। సాధ్యసామాన్యీయత్వంచ యావత్ సాధ్యనిరూపితత్వం స్వానిరూపక సాధ్యక భిన్నత్వమితి యావత్।

సంపత్కరీ - సాధ్యాభావనిరూపిత అధికరణతకు నియామకం ఉక్త సంబంధమందు ప్రతియోగితయందు, సాధ్యసామాన్య నిరూపితత్వం నివేశం చేయక కేవల సాధ్యానిరూపితత్వమునే ప్రవేశముచేసినట్లయితే, ప్రమేయవాన్ జ్ఞానత్వాత్ అను జ్ఞానత్వహేతువుతో సమవాయ సంబంధముచే ప్రమేయమును సాధ్యము చేసినపుడు జ్ఞానత్వమందు ప్రమేయనిరూపిత వ్యాప్తిలక్షణము అవ్యాప్తమగును, ఎందుచేతననగా అచ్చట సాధ్యతావచ్ఛేదక సంబంధము సమవాయమగును, తత్సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావమగుచున్నది. సమవాయసంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ప్రమేయాభావము' దానియందు వృత్తి సాధ్యనిరూపిత ప్రతియోగిత అగుచున్నవి. దాని అభావముయొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగిత యగును; ఎందుచేతననగా ప్రమేయాభావము యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము కూడా ఒక ప్రమేయమగుటచే ప్రమేయసామాన్య రూపము సాధ్యముయొక్క అంతర్గతమగుచున్నది, అందుచేత దాని ప్రతియోగితకూడా సాధ్యనిరూపిత ప్రతియోగిత యగుచున్నది. ఈ ప్రతియోగితకు అవచ్ఛేదకము కాలిక సంబంధముచే ప్రమేయాభావరూప

సాధ్యాభావము యొక్క అధికరణ జన్యజ్ఞానమునందు జ్ఞానత్వ హేతువు విద్యమానమగుచున్నది, అందుచేత ఉక్తహేతువునందు 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావ వృత్తి సాధ్యనిరూపిత ప్రతియోగితా వచ్ఛేదక' సంబంధముచే సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావమున లేకపోవుటవలన అవ్యాప్తి యగుట అనివార్యమగుచున్నది.

అయినప్పటికీ సాధ్యాభావాధికరణ తానియామకము ఉక్తసంబంధమందు ప్రతియోగితా అంశమందు 'సాధ్యతావచ్ఛేదక సంబంధముచే వృత్తిగత సాధ్యనిరూపితత్త్వము నివేశన చేయుటచే అవ్యాప్తి నివారణమగును. (ఎందుచేతననగా - ప్రమేయాభావము యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము, అభావ స్వరూపమగుటచే సాధ్యతావచ్ఛేదక సమవాయ సంబంధముచే వృత్తిమత్ కాదు. అందుచేతనే దాని ప్రతియోగిత సాధ్యతావచ్ఛేదక సంబంధముచే వృత్తిమత్సాధ్య నిరూపిత ప్రతియోగితా శబ్దముచే పొందలేము అందుచేతనే దాని ప్రతియోగితయొక్క అవచ్ఛేదక కాలికసంబంధముచే సాధ్యాభావధికరణమును స్వీకరించిన అవ్యాప్తికలుగదు.) అయినప్పటికీ 'ప్రమేయవాన్ జ్ఞానత్వాత్' అను స్థలమునందు తద్జ్ఞానత్వ - ప్రమేయ విషయక జ్ఞానత్వ హేతువుచే, విషయతా సంబంధముచే ప్రమేయమును సాధ్యముచేసిన అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా అచట 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావము'న్నది. 'విషయిత్వ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ప్రమేయాభావము' దానియందు వృత్తి 'సాధ్యతావచ్ఛేదక సంబంధముచే వృత్తిమత్ - సాధ్యనిరూపిత ప్రతియోగితయగు చున్నది. ఉక్త అభావముయొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగిత యగుచున్నది. ఎందుచేతననగా ప్రమేయాభావము యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము విషయతా సంబంధముచే స్వవిషయక జ్ఞానమందు వృత్తిమత్ అగుచున్నది. అందుచేత దాని అభావప్రతియోగితకు అవచ్ఛేదకము కాలిక సంబంధముచే విషయిత్వ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ప్రమేయాభావరూప సాధ్యాభావము యొక్క అధికరణము ప్రమేయ విషయక జ్ఞానమందు ఉక్తహేతువు వుండుటచే అవ్యాప్తి అనివార్యమగుచున్నది. అందుచేతనే సాధ్యాభావ నిరూపిత అధికరణతకు నియామకము ఉక్త సంబంధముచే ప్రతియోగితాంశమందు సాధ్యనిరూపితత్వమును నివేశనంచేయక సాధ్యసమానీయయత్వ సాధ్యసామాన్య నిరూపితత్వము చేయబడినది.

సాధ్యసామాన్యీయత్వమునకు అర్థము 'యావత్ సాధ్యనిరూపితత్వము'. ఉక్త స్థలమందు ప్రమేమాభావము యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగిత కేవలం ఆ భావము చేతనే నిరూపితం. యావత్ సాధ్య = ఎంతలో ప్రమేయనిరూపితముకాదో, ఎందుచేతననగా అభావము ఒక అతిరిక్త అభావముగుటచే ఒక ప్రమేయ స్వరూపమగుచున్నది. యావత్ ప్రమేయ స్వరూపముకాదు 'యావత్ సాధ్య నిరూపితత్వ రూప సాధ్యసామాన్యీయత్వ' నివేశన చేయుటవలన 'గుణత్వవాన్ జ్ఞానత్వాత్' ఇత్యాది స్థలములందు గుణత్వాది జాతిరూపము ఒకేవ్యక్తి సాధ్యము అగుచున్నది. యావత్ సాధ్యము అప్రసిద్ధము ఎందుకనగా యావత్ పదము అనే కార్థకము.

అందుచేత సాధ్యసామాన్యీయత్వమునకు సరైన అర్థము గ్రహించాలి. (అది స్వానిరుపక సాధ్యక భిన్నస్వరూపముకావాలి) దీనిరీత్యా ఆ ప్రతియోగిత సాధ్యసామాన్య నిరూపితమగును (దీనికి అనిరూపకము ఏదీ సాధ్యము కాదో అది) సారాంశముగా ప్రమేయాభావము యొక్క కాలిక సంబంధా వచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగిత సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితకాలేదు. ఎందుచేతననగా ఆ ప్రతియోగితా నిరూపకము కేవలం ఉక్త అభావరూప ప్రమేయమే అగుచున్నది. దానికంటే భిన్న అన్యప్రమేయరూప సాధ్యము ఆ ప్రతియోగితకు అనిరూపక మగుచున్నది. అందుచేత ఏ ప్రతియోగితయొక్క అనిరూపకము ఏ సాధ్యమూ కాదో అట్టి ప్రతియోగిత రూపంలో ప్రమేయాభావముయొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగిత గ్రహించలేదు.

మాధురీమూలం - అస్యోక్తి మాత్రపరతయా గౌరవస్యాదోషత్వాత్, అనుమితి కరణతావచ్ఛేదకేచ భావసాధ్యకస్థలే అభావీయ విశేషణతా విశేషేణ సాధ్యాభావాధి కరణత్వమ్, అభావ సాధ్యకస్థలే చ యథాయథం సమవాయ సంబంధేన సాధ్య భేదేన కార్యకరణ భావభేదాత్ ।

సంపత్కరీ - ఏమైనా ఉక్తసంబంధముచే సాధ్యాభావాధికరణతా రవవేశముచే గౌరవమగును. ఎందుచేతననగా భావసాధ్యక స్థలమందు స్వరూప సంబంధముచే సాధ్యాభావాధికరణత్వ నివేశనచే అలాగే అభావసాధ్యక స్థలమందు సమవాయాది సంబంధములందు ఏ సంబంధము ఎక్కడ ఉపయుక్తమగునో ఆ సంబంధముచే సాధ్యాభావాధికరణత్వ నివేశన చేసిననూ, ఆయా స్థలములందు వ్యాప్తి కలుగును. అందుచేత అంతటా వ్యాప్తిలక్షణమందు సాధ్యాతావచ్ఛేదక

సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్యనిరూపిత ప్రతియోగితా వచ్ఛేదక సంబంధత్వ రూపముచే సాధ్యాభావాధికరణత యొక్క నియామక స్వరూపము, సమవాయాది నివేశన చేయుటవలన గౌరవం స్పష్టమగుచున్నది. అయినప్పటికీ ఇది గౌరవదోషముకాదు. ఎందుచేతననగా, అన్ని స్థలములందూ వ్యాప్తి ఒక లక్షణ వాక్యముచే చెప్పవచ్చు. ఈ అభిప్రాయము చేతనే సాధ్యాభావాధికరణతా నియామక సంబంధముల సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక - సాధ్యాభావవృత్తి - సాధ్యసామాన్య- నిరూపిత ప్రతియోగితావచ్ఛేదకములు సంబంధ శబ్దముచే చెప్పబడినది.

ఇలా చెప్పడంలో తాత్పర్యాన్ని - సాధ్యభావాధికరణతా నియామక సంబంధమునకు విషయము అగువ్యాప్తి జ్ఞానమునకు అనుమితికారణ మంగీకరించుటలో అభీష్టమని తలచరాదు. కాని వస్తుస్థితి ఇచ్చట - వ్యాప్తి జ్ఞానమందు ఏ అనుమితికరణత కలుగునో దానికి అవచ్ఛేదక కోటియందు భావసాధ్యక స్థలమందు సాధ్యాభావాధికరణత యొక్క నియామక సబంధమునకు అభావీయవిశేషణతా విశేషత్వ - స్వరూప సంబంధత్వ రూపముచేతనే నివేశనమగును, మరియు అభావసాధ్యక స్థలమందు సమవాయాది సంబంధములందు ఏది ఎక్కడ సాధ్యాభావాధికరణత యొక్క నియామకము ఉపయుక్త సంబంధమగునో అక్కడ ఆ సంబంధముయొక్క సమవాయత్వాది రూపముచేతనే వ్యాప్తి జ్ఞాన నిష్ఠ అనుమితి కారణత యొక్క అవచ్ఛేదక కుక్షియందు ప్రవేశమగును. ఎందుచేతననగా విభిన్న సాధ్యహేతుక స్థలములందు వ్యాప్తి యొక్క ఏకాకార లక్షణవాక్యముచే చెప్పడమే అభీష్టమగుచున్నది. కాని అనుమితి మరియు వ్యాప్తి జ్ఞానమందు ఏకార్యకారణభావమునుండో అది సాధ్యభేదముచేత భిన్నమే అగును. ఎందుచేతననగా విభిన్న సాధ్యక స్థలములందు వ్యాప్తి శరీరమునందు అభిన్నసాధ్యముల విభిన్న రూపములచేతనే ప్రవేశముండును. ఎలాగంటే - వహ్నిసాధ్యక అనుమితియందు వహ్న్యా భావాధికరణ నిరూపిత వృత్తిత్వా భావరూప వ్యాప్తి జ్ఞానము అలాగే గుణత్వసాధ్యక అనుమితియందు గుణత్వాభావాధికరణ నిరూపిత వ్యాప్తి జ్ఞానము కారణమగుచున్నది.

ఒకవేళ సామాన్యరూపముచే అనుమితిని గూర్చి వ్యాప్తి జ్ఞానమును కారణముగా భావించినచో, ఒక సాధ్యముయొక్క వ్యాప్తి జ్ఞాననముచే ఇతర సాధ్యక అనుమతికి కూడా ఆపత్తి కలుగును; అలాగే సాధ్యవిశేషము యొక్క అనుమతిని

గూర్చి సామాన్యరూపముచే సాధ్యాభావాధికరణ నిరూపతి వృత్తిత్వాభావరూప వ్యాప్తి జ్ఞానమును కారణముగా అంగీకరించినచో అప్పుడుకూడా అన్యసాధ్యక వ్యాప్తిజ్ఞానముచే అన్యసాధ్యక అనుమితి యొక్క ఆపత్తి కలుగును. అందుచేత అనుమితి నిష్ఠకార్యత అలాగే వ్యాప్తి జ్ఞాన నిష్ఠకారణత యొక్క అవచ్ఛేదక కోటియందు విభిన్నసాధ్యములు విభిన్నరూపములచే ప్రవేశించి, తత్తద్ సాధ్యకఅనుమితియందు తత్తద్ సాధ్యనిరూపిత వ్యాప్తిజ్ఞానమును వేరువేరు కారణముగా అంగీకరించవలసి వుంటుంది. ఈ ప్రకారముగా అప్పుడు సాధ్యభేదముచే వ్యాప్తి జ్ఞానమునకు కారణత భిన్నమగునో అప్పుడు ఏ స్థలమందు సాధ్యాభావముయొక్క అధికరణతా నియామకము ఏ సంబంధమగునో దాని స్వరూపత్వ, సమవాయత్వాది విశేషరూపముచేతనే వ్యాప్తి జ్ఞాననిష్ఠ అనుమితి కారణత యొక్క అవచ్ఛేదక కుక్షియందు ప్రవేశమగును. అందుచేత విభిన్నసాధ్యక స్థలములందు వ్యాప్తుల ఒకేలక్షణవాక్యముచే వ్యవహరించుటకు విభిన్న సాధ్యముల సాధ్యము ఈ సామాన్య శబ్దముచే అలాగే సాధ్యాభావాధికరణతా నియామక విభిన్న సంబంధముల యొక్క 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తి సాధ్యాసామాన్య నిరూపిత ప్రతియోగితా వచ్ఛేదక సంబంధము' ఈ గురుతర శబ్దముచే చెప్పుటయందు ప్రసరతాగౌరవము బాధకముకాలేదు.

మాధురీమూలం - న చ తథావిచ ఘటాన్యోన్యాభావవాన్ పటత్వాదిత్యత్రాన్యోన్యా భావ సాధ్యస్థలే ఘటత్వాదిరూపే సాధ్యాభావే న సాధ్యప్రతియోగిత్వం, న వా సమవాయాది నబంధస్తదవచ్ఛేదకః తాదాత్మ్యస్యైవ తదవచ్ఛేదకత్వాదిత్యవ్యాప్తిస్తద వస్థేతి వాచ్యమ్; అత్యంతాభావాభావస్య ప్రతియోగిరూపత్వేన ఘటభేదస్య ఘటభేదాత్యంతాభావత్వావచ్ఛిన్న ప్రతియోగితాకాభావ రూపతయా ఘటభేదాత్యంతా భావరూపస్య ఘటభేదప్రతియోగితావచ్ఛేదకీ భూత ఘటత్వస్యాపి సమవాయ సంబంధేన ఘటభేద ప్రతియోగిత్వాత్ ।

సంపత్కరీ - ఉక్త సంబంధముచేత సాధ్యాభావ నిరూపిత అధికరణత నివేశనచేసినప్పటికీ ఈ శంకకలుగును. 'ఘటాన్యోన్యాభావవాన్ పటత్వాత్' అనుస్థలమందు ఘటాన్యోన్యాభావరూప సాధ్యమునకు వ్యాప్యమైన పటత్వహేతువునందు అవ్యాప్తికలుగును. ఎందుచేతననగా అన్యోన్యాభావము యొక్క అత్యంతాభావము, అన్యోన్యాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదక

ధర్మస్వరూపమగును. అందుచేత ఈ స్థలమందు ఘటాన్యోన్యాభావరూప సాధ్యముయొక్క అభావము ఘటత్వరూపమగును, ఎందుచేతననగా ఘటాన్యోన్యాభావము యొక్కప్రతియోగితా వచ్ఛేదకము ఘటత్వమగు చున్నది. కాని దానియందు ఘటాన్యోన్యాభావరూప సాధ్యముయొక్క ప్రతియోగితలేదు. అందుచేత ఈ స్థలమందు సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్యనిరూపిత ప్రతియోగిత అప్రసిద్ధమగుచున్నది, ఒకవేళ అన్యోన్యాభావము యొక్క అభావమునకు అన్యోన్యాభావముయొక్క ప్రతియోగితా వచ్ఛేదక ధర్మస్వరూపము చెప్పకుండా ప్రతియోగితా స్వరూపము చెప్పిననూ ఈ స్థలమందు ఘటాన్యోన్యా భావరూప సాధ్యమునకు అభావము ఘటస్వరూపమగును. మరియు దానియందు వృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత ఏర్పడును. అందుచేత సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యొక్క అప్రసిద్ధి కలుగకపోవుటచే అవ్యాప్తి కలుగదు అన్నచో అదిసరికాదు, ఎందుచేతననగా అన్యోన్యాభావముయొక్క అభావమునకు అన్యోన్యాభావము ప్రతియోగి స్వరూపము అంగీకరించిన సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితకు ప్రసిద్ధి కలిగిననూ అవ్యాప్తి కలుగును, ఎందుచేతననగా దాని ప్రతియోగితయొక్క అవచ్ఛేదక సంబంధము సమవాయము కాకుండా తాదాత్మ్యమగును మరియు తాదాత్మ్యము వృత్తి నియామక సంబంధముకాదు. అందుచేత సాధ్యాభావవృత్తి సాధ్యాసామాన్యనిరూపిత ప్రతియోగితా వచ్ఛేదక తాదాత్మ్య సంబంధముచే సాధ్యాభావాధికరణమునకు అప్రసిద్ధి కలుగును. మరియు వ్యాప్తిలక్షణమందు సాధ్యాభావాధికరణముయొక్క స్థానమందు సాధ్యాభావ సంబంధి అని నివేశనము చేసి సాధ్యాభావసంబంధి నిరూపిత వృత్తిత్వాభావమును వ్యాప్తిగా అంగీకరించి ఈ దోషనివారణ యగునని తలచినచో 'ఘటాన్యోన్యాభావవాన్ ఘటత్వాత్' అను స్థలమునందు ఘటాన్యోన్యా భావముయొక్క వ్యాప్యము ఘటత్వహేతువునందు అవ్యాప్తికలుగును, ఎందుచేతననగా అన్యోన్యాభావము యొక్క అత్యంతాభావమునకు కేవల ప్రతియోగి స్వరూపము లేదా కేవల ప్రతియోగితా వచ్ఛేదక స్వరూపము అంగీకరించక ఉభయస్వరూపము అంగీకరించవలసివచ్చును. ఎందుచేతననగా ఎక్కడ అన్యోన్యాభావముయొక్క ప్రతియోగి ఒకే వ్యక్తిఅగునో అక్కడ అన్యోన్యాభావముయొక్క అత్యంతాభావమునకు ప్రతియోగిస్వరూపము అంగీకరించుటకు లాఘవమేర్పడును, ఎలాగంటే - ఆకాశభేదముయొక్క అత్యంతాభావమునకు ఆకాశ స్వరూపమంగీకరించుటలో లాఘవమేర్పడును. కాని ఎక్కడ

అత్యంతాభావము యొక్క ప్రతియోగి అనేకమగునో కాని ప్రతియోగితావచ్ఛేదక ధర్మము ఒకటే అగునో అక్కడ అన్యోన్యాభావముయొక్క అత్యంతాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదక స్వరూపము అంగీకరించుటలో లాఘవమేర్పడును. ఎలాగంటే - ఘటాన్యోన్యా భావము యొక్క ప్రతియోగి ఘటము అనేకముకాని ప్రతియోగితావచ్ఛేదక ఘటము ఒకటే, అందుచేత ఘటాన్యోన్యా భావముయొక్క అత్యంతాభావమునకు ఘటత్వరూపము అంగీకరించుటలో లాఘవమున్నది. అందుచేత అన్యోన్యాభావముయొక్క అత్యంతాభావ సంబంధమందు సామాన్య నియమము ఈ ప్రకారము కావచ్చును. అన్యోన్యా భావముయొక్క అత్యంతాభావ ప్రతియోగి మరియు ప్రతియోగితావచ్ఛేదకము అన్యతర స్వరూపమగును, ఫలతః - ఘటాన్యోన్యాభావాత్యంతాభావ శబ్దముచే ఘటము మరియు ఘటత్వము రెండూ గృహీతములగును. అందుచేత 'ఘటాన్యోన్యాభావవాన్ ఘటత్వత్వాత్' అను స్థలమందు ఘటరూప సాధ్యాభావమునందు వృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యొక్క అవచ్ఛేదకము తాదాత్మ్య సంబంధముచే ఘటత్వరూప సాధ్యాభావ సంబంధి ఘటత్వమందు ఘటత్వత్వ హేతువు ఉండుటచే అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

దీనికి సమాధానముగా **మధురానాథుడు** ఇలా తర్కించాడు. ఎక్కడ అన్యోన్యాభావము యొక్క ప్రతియోగి అనేకమగునో మరియు ప్రతియోగితా వచ్ఛేదకము ఒకటే యగునో అక్కడ అన్యోన్యా భావముయొక్క అత్యంతాభావము లాఘవముచే అన్యోన్యాభావముయొక్క ప్రతియోగితా వచ్ఛేదక ధర్మస్వరూపమేయగును. అందుచేత ఘటాన్యోన్యాభావ సాధ్యక స్థలమందు సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యొక్క అవచ్ఛేదక సంబంధము తాదాత్మముకాలేదు; ఎందుచేతననగా అన్యోన్యాభావరూప సాధ్యముయొక్క అత్యంతా భావమునకు ప్రతియోగిత అన్యోన్యాభావముయొక్క ప్రతియోగియందుఉండదు; కాని ఈమతమందు ఈ దోషము చెప్పబడినది - ఘటాన్యోన్యాభావ సాధ్యక స్థలమందు సాధ్యాభావఘటత్వ స్వరూపమున్నది మరియు దానియందు ఘటాన్యోన్యాభావ రూప సాధ్యముయొక్క ప్రతియోగితలేదు. అందుచేత సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత అప్రసిద్ధి యగుటచే ఘటాన్యోన్యాభావ సాధ్యకస్థలమందు అవ్యాప్తికలుగును. **దీనికి సమాధానము** - ఘటాన్యోన్యాభావ సాధ్యక స్థలమందు సాధ్యభావమున్నది. ఘటాన్యోన్యాభావము యొక్క అత్యంతాభావము దానియందు వృత్తి సాధ్యసామాన్య

నిరూపిత ప్రతియోగిత ఉన్నది. ఘటాన్యోన్యా భావముయొక్క అత్యంతాభావమునకు సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితా అత్యంతాభావమునకు ప్రతియోగిత, ఎందుచేతననగా అత్యంతాభావము యొక్క అభావము ప్రతియోగితా స్వరూపమగుచున్నది. అందుచేత ఘటాన్యోన్యాభావము యొక్క అత్యంతాభవమునకు అత్యంతా భావ ద్వితీయ భావమునకు ప్రతియోగి ఘటాన్యోన్యాభావ స్వరూపమగును. అందుచేతనే దాని ప్రతియోగిత కూడా సాధ్యనిరూపిత ప్రతియోగిత అగును. ఈ ప్రకారము సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితకు ప్రసిద్ధి కలుగుటచే దోషము కలుగబోదు. ఎందుచేతననగా ఉక్త ప్రతియోగిత యొక్క అవచ్ఛేదకము సమవాయసంబంధముచే ఘటాన్యోన్యాభావము యొక్క అత్యంతాభావరూప సాధ్యముయొక్క అధికరణమందు అనగా ఘటమందు పటత్వ మరియు ఘటత్వత్వహేతువు అవృత్తి యగుచున్నది.

మాధురీమూలం - న చ అన్యత్రాత్యంతా భావాభావస్య ప్రతియోగిరూపత్వే2పి ఘటాదిభేదాత్యంతా భావత్వావచ్ఛిన్నాభావో న ఘటాది భేదస్వరూపః, కింతు తత్ ప్రతియోగితా వచ్ఛేదకీభూత ఘటత్వాత్యంతా భావస్వరూప ఏవేతి సిద్ధాంత ఇతివాచ్యమ్, తథాహి ఘటత్వావచ్ఛిన్న ఘటవత్తాగ్రహే ఘటాత్యంతా భావాగ్రహాత్ ఘటాత్యంతా భావాభావవ్యవహారాచ్చ ఘటాత్యంతాభావాభావో ఘటస్వరూపః, తథా ఘటభేదవత్తాగ్రహే ఘటభేదాత్యంతా భావాగ్రహాత్ ఘటభేదాత్యంతా భావభావ వ్యవహారాచ్చ ఘటభేద ఏవ తదత్యంతా భావత్వావచ్ఛిన్న ప్రతియోగితాకాభావ ఇతి తత్సిద్ధాంతో న యుక్తి సహ ఇతి।

సంపత్కరీ - ఈ శంకకూడా చేసినచో - అన్యఅత్యంతా భావముయొక్క అభావమునకు ప్రతియోగి స్వరూపమయిననూ, ఘటాదిభేదముయొక్క అత్యంతాభావమునకు అభావము ఘటాదిభేదస్వరూపము కాబోదు. కాని ఘటాది యొక్క ప్రతియోగితా వచ్ఛేదకమైన ఘటత్వాది అత్యంతాభావస్వరూపమే అగును ఇదే సిద్ధాంతమగుచున్నది. అందుచేత ఉక్తరీతిచే ఘటభేదాత్యంతా భావముయొక్క అత్యంతాభావమునకు ఘటభేదస్వరూపము చెప్పి ఘటభేదా త్యంతాభావరూప సాధ్యాభావమందు ఘటభేదరూప సాధ్యమునకు ప్రతియోగిత యొక్క అస్తిత్వము యొక్క సమర్థన సంభవముకాక పోవుటచే పటత్వమందు ఘటాన్యోన్యాభావము యొక్క వ్యాప్తికి ఉక్తలక్షణ అవ్యాప్తి పరిహారముకాబోదు. కాని ఇదిసరికాదు,

ఎందుచేతననగా ఏ యుక్తిచే అన్యఅత్యంతాభావముయొక్క అభావము అత్యంతాభావముయొక్క ప్రతియోగి స్వరూపముగా సిద్ధమగుచున్నదో ఆయుక్తి ఘటాభేదాత్యంతా భావము యొక్క అభావముపై కూడా సంభవించును. **ఎలాగంటే** - ఘటాత్యంతాభావ భావముయొక్క ఘటాత్మక ప్రతియోగి స్వరూపము సిద్ధించుయుక్తి ఇది - ఎక్కడ ఏ సంబంధముచే ఘటత్వావచ్ఛిన్న ఘటముయొక్క జ్ఞానము కలుగునో అక్కడ ఘటముయొక్క తత్సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అత్యంతాభావముయొక్క స్వరూప సంబంధముచే జ్ఞానము కలుగదు. కాని ఘటాత్యంతా భావము యొక్క స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు 'అత్ర ఘటాత్యంతా భావోనాస్తి' (ఇక్కడ ఘటాత్యంతా భావములేదు) అనువ్యవహారము కలుగుచున్నది. అందుచేత ఘటాత్యంతాభావము యొక్క అభావమునకు ఘటము కంటే భిన్నముగా భావించక లాఘవముగా ఘటస్వరూపము భావించబడుచున్నది. సరిగ్గా ఇదే విధమైన యుక్తి ఘటభేదాత్యంతా భావము యొక్క అభావ సంబంధమందు కూడా యున్నది. ఎలాగంటే ఎక్కడ ఘటభేదము యొక్క జ్ఞానము కలుగునో అక్కడ ఘటభేదాత్యంతాభావ జ్ఞానము కలుగదు. కాని 'అత్రఘటభేదాత్యంతా భావోనాస్తి' (ఇక్కడ ఘటభేదాత్యంతా భావములేదు) అను ఘటాభేధాత్యంతా భావముయొక్క అభావము యొక్క వ్యవహారము కలుగుచున్నది. అందుచేతనే ఈ అభావమునకు కూడా ఘటభేదము కంటే భిన్నముగా భావించక లాఘవముగా ఘటభేదస్వరూపము భావించుట ఉచితమగును. కనుకనే ఉక్తసిద్ధాంతము యుక్తి సంగతముకాదు.

మాథురీమూలం - వినిగమకాభావేనాపి ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాకాత్యంతా భావవద్ ఘటభేదస్యాపి ఘటభేదాత్యంతాభావ భావత్వ సిద్ధేర ప్రత్యూహత్వాచ్చ। అతేవ తాదృశసిద్ధాంతోన ఉపాధ్యాయ సమ్మతః॥

సంపత్కరీ - ఇంకో విషయమేమిటంటే, ఘటభేదముయొక్క అత్యంతాభావము ఘటస్వరూపమగుచున్నది. అందుచేత రెండు ధర్మములుండును. ఘటత్వత్వము మరియు ఘటభేదాత్యంతా భావత్వము, ఈ రెండు రూపములచే దానికి రెండు విధముల అభావములు కలుగును. ఒకటి ఘటత్వత్వా వచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావము మరొకటి ఘటభేదాత్యంతా భావత్వావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావము. వీటియందు ప్రథమ అభావము సర్వసమ్మతము, రెండవ అభావము యొక్క సంబంధమందు ఈ ప్రశ్న కలుగును

- దానికంటే వేరైన అభావము భావించాలా ? లేదా ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపిత అభావస్వరూపమా ఏది ఘట భేదస్వరూపముగా భావించాలి ? అతిరిక్తముగా భావించిన, గౌరవము స్పష్టము, అందుచేత ఆ రెండు అభావములందు ఏదో ఒక అభావస్వరూపమే అంగీకరించాలి. ఈ పరిస్థితిలో దానిని ఘటత్వాత్యంతాభావ స్వరూపముగా భావించాలా ? లేక ఘటభేద స్వరూపముగా భావించాలా ? ఇందు ఏ వినిగమకమూ లేదు. (నిశ్చతరూపముచే ఏదో'ఒక దానిని స్వీకరించుటలో ఏయుక్తీ లేదు) అందుచేత ఘటత్వాత్యంతా భావము యొక్క సమానఘట భేదమందు కూడా ఘటభేదాత్యంతా భావాభావత్వము యొక్క సిద్ధి నిర్బాధమగుచున్నది. కనుకనే ఇది సిద్ధాంత మగుచున్నది. అన్య అత్యంతాభావమునకు అభావము ప్రతియోగీ స్వరూపమగుచున్నది. కాని ఘటభేదము యొక్క అత్యంతాభావము ఘటభేదాత్యంతాభావమునకు అభావము ఘటభేదాత్యంతా భావముయొక్క ప్రతియోగి ఘటభేదము యొక్క స్వరూపము కాబోదుకాని ఘటభేదము యొక్క ప్రతియోగితా వచ్ఛేదక ఘటత్వము యొక్క అత్యంతాభావ స్వరూపమగుచున్నది. ఇది ఉపాధ్యాయ సమ్మతముకాదు.

మధురీమూలం - అతఏవచ అభావవిరహాత్మత్వం వస్తునః ప్రతియోగితేత్యాచార్యాః, అన్యథా ఘటభేదాత్యంతా భావప్రతియోగిని ఘటభేదే తల్లక్షణావ్యాప్త్యా పత్తేః అన్యోన్యాభావ ప్రతియోగితా వచ్ఛేదక ఘటత్వాత్యంతాభావే తల్లక్షణ స్యాతివ్యాప్త్యా పత్తేశ్చ ।

సంపత్కరీ - ఉక్త సిద్ధాంతము యుక్తి సంగతము కాకపోవుటచేతనే ఉదయనాచార్యులు ఇలా తర్కించారు. ఏ వస్తువునందు ఉన్న ప్రతియోగిత ఆ వస్తువుయొక్క అభావప్రతియోగి లక్షణమగును. ఆచార్యుని అభిప్రాయమేమనగా ఆయావస్తువుల అభావముయొక్క ప్రతియోగి ఆయా వస్తువులయొక్క ధర్మమోలేక మరొకటో ఆయా వస్తువు యొక్క అభావప్రతియోగి కావు. ఇట్టి పరిస్థితిలో వాటిచే అభావాభావత్వమునకు ప్రతియోగీ లక్షణము చెప్పబడినది. ఎందుకనగా ఉక్తయుక్తిచేత ఆయావస్తువుయొక్క అభావము యొక్క అభావము ఆయావస్తు స్వరూపమే అగుచున్నది. అందుచేతనే ఆయా వస్తువులందే ఆయావస్తువుయొక్క అభావాభావత్వముండుటచే ఆయా వస్తువో, ఆయా వస్తువులయొక్క అభావప్రతియోగియో అగుచున్నది. కాని అభావప్రతియోగి యొక్క అభావాభావత్వరూప లక్షణము ఎప్పుడు సంగతమగుననగా, ఘటభేదాత్యంతా

భావము యొక్క అభావమునకు ఘటభేదస్వరూపము భావించినపుడు ఒకవేళ దాని ఘటభేదస్వరూపము భావించక ఘటత్వాత్యంతా భావ స్వరూపము భావించినచో ఘటభేదాత్యంతా భావము యొక్క ఘటభేదస్వరూప ప్రతియోగియందు ఘటభేదాత్యంతాభావ ప్రతియోగియొక్క ఘటభేదాత్యంతా భావత్వరూప లక్షణమునకు అవ్యాప్తి కలుగును. అలా ఘటభేదము యొక్క ప్రతియోగితా వచ్ఛేదక ఘటత్వముయొక్క అత్యంతాభావమందు అతి వ్యాప్తి కలుగును. ప్రతియోగికి ఆచార్యోక్త లక్షణముచే స్పష్టమగునదేమనగా, ఉక్త సిద్ధాంతము ఆచార్యునకు కూడా మాన్యముకాదు.

మాధురీమూలం - న చైవం ఘటత్వావచ్ఛిన్న ప్రతియోగితాక *ఘటత్వాత్యంతా భవస్యాపి ఘటభేద స్వరూపత్వాపత్తిరితి వాచ్యమ్; తదత్యంతా భావత్వా వచ్ఛిన్న ప్రతియోగితా కీభావస్యైవ తత్ స్వరూపాభ్యుపగమాత్, తద్వత్త్వాగ్రహే తాదృశ తదత్యంతా భావాభావస్యైవ వ్యవహారాత్ । ఉపాధ్యాయైర్ఘ టత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాక ఘటత్వాత్యంతా భావస్యాపి ఘటస్వరూపత్వాభ్యుపగమాచ్చ ।*

సంపత్కరీ - ఉక్త నిర్ణయ సంబంధములో ఈ శంక కలుగును. ఘటత్వముయొక్క ఘటభేదాత్యంతా భావత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము ఘటభేద స్వరూపమైనచో, ఘటత్వముయొక్క ఘటత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అత్యంతాభావమునకు కూడా ఘటభేదస్వరూపము అంగీకరించవలసి వచ్చును. ఎందుచేతననగా ఘటభేదాత్యంతాభావత్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అభావము మరియు ఘటత్వత్వావ చ్ఛిన్న ప్రతియోగితాక అభావము, ఎప్పుడు రెండూ ఘటత్వమునకే అభావములగునో, మరియు పరస్పర సమనియతము లూ అయినపుడు వాటియందు మొదటిదానికి ఘటభేదస్వరూపము అంగీకరించి, రెండవదానికి అంగీకరించనిచో ఇందు యుక్తి ఏమీలేదు, కాని ఈ ప్రశ్నకు సమాధానము ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము ఘటభేదాత్యంతాభావా భావము స్వరూపము కాలేదు, కాని ఘటభేదాత్యంతా భావత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమే ఘటభేదస్వరూపము కావచ్చును. ఎందుచేతననగా ఘటభేద జ్ఞానము కలిగినపిమ్మట ఘటభేదాత్యంతాభావము యొక్క జ్ఞానమునకు ప్రతిరోధము అయి ఘటభేదాత్యంతాభావము యొక్క అభావమునకే వ్యవహారము అగుచున్నది. ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు వ్యవహారమగుట

లేదు. అందుచేత ఏయుక్తిచేత అత్యంతాభావము యొక్క ప్రతియోగిత యందు అత్యంతాభావ భావత్వమునకు సిద్ధియగునో ఆయుక్తి యొక్క ఘటత్వాత్యంతా భావమందు సమన్వయము కాకపోవుటచే ఘటత్వాత్యంతా భావమందు ఘటభేదాత్యంతా భావభావత్వ అభ్యుపగమం చేయలేము, మరియు ఇంకో విషయమేమిటంటే, ఎందువలన ఘటత్వము యొక్క ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అత్యంతాభావమూ, మరియు ఘటభేదాత్యంతా భావత్వావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావమూ రెండూ పరస్పర సమనియతములగుచున్నవి. వాటియందు దేనికీ కూడా ఘటభేదస్వరూపము అంగీకరించుటలో ఏ ఆపత్తిలేదు. అందుచేతనే ఉపాధ్యాయునిచే ఘటత్వము యొక్క ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు కూడా ఘటభేద స్వరూపము అంగీకరించబడుచున్నది. ఇలా ఘటత్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అత్యంతాభావమందు ఘటభేదస్వరూపత్వమునకు ఆపత్తి ఇష్టమే యగుచున్నది.

మాధురీమూలం - న చైవం సాధ్యసామాన్యీయ ప్రతియోగితావచ్ఛేదక సంబంధేనైవ సాధ్యాభావాధి కరణత్వం వివక్షతాం, కిం సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యాభావ వృత్తిత్వస్య ప్రతియోగితా విశేషణత్వేన ఇతివాచ్యమ్, కాలిక సంబంధావచ్ఛిన్న సాధ్యాభావస్య విశేషణతా విశేషణయోఽభావస్త్యాపి సాధ్యీయ ప్రతియోగితావచ్ఛేదక సంబంధస్తేన సంబంధేనాత్మత్వ ప్రకారక ప్రమావిశేష్యత్వరూప సాధ్యాభావవతి ఆత్మని హేతోరాత్మ త్వస్యవృత్తేః॥

సంపత్కరీ - సాధ్యాభావాధికరణత యొక్క - నిమాయకము ఉక్త సంబంధ విషయమందు ఈ ప్రశ్న కలుగుతుంది - ఉక్త సంబంధ కుక్షియందు ప్రవిష్టమైన ప్రతియోగితయందు సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తిత్వము యొక్క నివేశన చేయు అవసరమేమున్నది ? లాఘవముగా సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితా వచ్ఛేదక సంబంధముచేతనే సాధ్యాభావాధికరణత్వము ఎందుకు నివేశన చేయుటలేదు ? **దీనికి సమాధానము** । ఆత్మత్వప్రకారక ప్రమావిశేష్యత్వము యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు స్వరూపసంబంధముచే సాధ్యము చేయుటలో ఆత్మత్వ హేతువు దీనికి వ్యాప్యమగుచున్నది. ఎందుచేతననగా ఆత్మత్వము ఆత్మయందుండును. కనుక దానియందు ఆత్మత్వప్రకారక ప్రమాత్మక జ్ఞానముండుటచే ఆత్మత్వప్రకారక

ప్రమానిరూపిత విశేష్యత దానియందు స్వరూప సంబంధముచే ఉంటున్నది. కాని కాలిక సంబంధముచే ఉండుటలేదు, ఎందుచేతననగా 'నిత్యేషుకాలికాయోగాత్' మహాకాలము కంటే అతిరక్త నిత్యపదార్థములందు కాలిక సంబంధముండదు. ఇది నియమము. అందుచేతనే అత్మత్వప్రకారక ప్రమావిశేష్యత్వమునకు కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము అత్మయందున్నది. కనుకనే అత్మత్వము దానికి వ్యాప్యమగుచున్నది. ఒకవేళ సాధ్యాభావాధికరణత నియామక సంబంధమందు ప్రతియోగితా అంశమందు వృత్యంతము యొక్క నివేశనం చేయనిచో ఈ స్థలమందు అవ్యాప్తి కలుగుట ధృవము. ఎందుచేతననగా ఉక్త సాధ్యమునకు కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము అత్మత్వ ప్రకారక ప్రమావిశేష్యతా రూపము కాకుండా అతిరిక్త అభావ స్వరూపమగుచున్నది. మరియు దానికి స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము సాధ్య స్వరూపమగుచున్నది. ఎందుచేతననగా ఉక్త అభావము తృతీయ అభావము అగుచున్నది, మరియు సాధ్యము ప్రథమ అభావమగుచున్నది. తృతీయాభావము లాఘవముచే సర్వత్ర ప్రథమాభావ స్వరూపమగుచున్నది. అందు చేత అది తృతీయాభావముయొక్క ప్రతియోగిత కూడా సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యగును. అది ప్రతియోగితకు అవచ్ఛేదక సంబంధమగును, స్వరూప సంబంధము, ఈ సంబంధముచే అత్మ సాధ్యాభావము యొక్క అధికరణమగును. ఎందుచేతననగా అత్మత్వప్రకారక ప్రమా విశేష్యత యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావరూప సాధ్యమునకు సాధ్యతావచ్ఛేదకీ భూత స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము, అత్మత్వ ప్రకారక ప్రమావిశేష్య రూప విశేష్యతయొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావ రూప సాధ్యమునకు సాధ్యతావచ్ఛేదకీ భూత స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము అత్మప్రకారక ప్రమావిశేష్యరూపమగును. ఎందుచేతననగా అభావాభావము ప్రతియోగి స్వరూపమగును. అందుచేత సాధ్యసామాన్య నిరూపిత ఉక్త ప్రతియోగితకు అవచ్ఛేదక స్వరూప సంబంధముచే అత్మత్వప్రకారక ప్రమావిశేష్యత్వరూప సాధ్యాభావమునకు అధికరణము అత్మయందు అత్మత్వముయొక్క వృత్తిఅగుటచే ఉక్తస్థలమందు అవ్యాప్తి అనివార్యమగుచున్నది. అందుచేత ఈ అవ్యాప్తి పరిహారమునకు సాధ్యాభావాధికరణతా నియామక సంబంధము యొక్క సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితా అంశమందు

సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితా సాధ్యాభావవృత్తిత్వము యొక్క నివేశనము అవశ్యకమగుచున్నది.

అలాచేసినచో అవ్యాప్తికలుగదు. ఎందుచేతననగా కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు, ఏ స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము తన్నిరూపిత ప్రతియోగిత సాధ్యము యొక్క కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమందు వృత్తియగుచున్నది. సాధ్యతావచ్ఛేదకీ భూత స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావమునందు వృత్తిలేదు. ఎందుచేతననగా సాధ్యముయొక్క స్వరూపసంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము ఆత్మత్వప్రకారక ప్రమావిశేష్య తారూపమగుచున్నది. అందుచేత దానికి కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగితయే సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత అగుచున్నది. దానికి స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమునకు ప్రతియోగితకాదు, ఎందుచేతననగా ఆత్మత్వ ప్రకారక ప్రమావిశేష్యత్వ రూప సాధ్యాభావమునకు స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము సాధ్య స్వరూపము కాదు. అందుచేత కాలిక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక <u>ఆత్మత్వ ప్రకారక ప్రమావిశేష్యత్వా భావరూప సాధ్యమునకు</u> ఏ సాధ్యతావచ్ఛేదకీ భూత స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము కలదో దానియందు వృత్తి - సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యొక్క అవచ్ఛేదకము కాలిక సంబంధముచే ఆత్మత్వ ప్రకారము ప్రమావిశేష్యత్వ రూప సాధ్యాభావమునకు <u>అధికరణమైన కాలమందు</u> ఆత్మత్వము యొక్క అవృత్తియుండుటచే అవ్యాప్తి కలుగదు.

ఉక్తసంబంధముచేత సాధ్యాభావాధికరణత్వము నివేశనముచేసిన ఈ శంకకలుగును. 'అయంఘటఃఏతత్వాత్' అనుస్థలమందు తాదాత్మ్య సంబంధముచే ఘటసాధ్యక ఏతత్త్వ హేతువునందు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా తాదాత్మ్య సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ఘటాభవరూప సాధ్యాభావమునందు వృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత అప్రసిద్ధమగును, <u>ఎందుచేతననగా తదాత్మ్య సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ఘటాభావరూప సాధ్యాభావము యొక్క అభావము ఘటస్వరూపము కాక, ఘటత్వస్వరూపమగును.</u> ఎందుచేతననగా అన్యోన్యా భావముయొక్క అభావము అన్యోన్యాభావము యొక్క ప్రతియోగితా వచ్ఛేదక ధర్మస్వరూపమగుచున్నది. అందుచేత సాధ్యాభావ భావమునకు ప్రతియోగిత

సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత కాలేదు, కాని ఇది సరికాదు, ఎందుచేతననగా అన్యోన్యా భావము యొుక్క అభావము అన్యోన్యాభావము యొుక్క ప్రతియోగితావచ్ఛేదక ధర్మమునకు సమాన అన్యోన్యాభావము యొుక్క ప్రతియోగికి కూడా స్వరూపమగుచున్నది. అందుచేత ఘటాన్యోన్యా భావాభావ ఘటత్వమునకు సమాన ఘటస్వరూపము కూడా ఉన్నది. ఇందు కొరకు ఘటాన్యోన్యా భావరూప సాధ్యాభావమందు వృత్తి సాధ్యనిరూపిత ప్రతియోగితా శబ్దముచే ఘటాన్యోన్యాభావాభావ నిరూపిత ప్రతియోగిత తీసుకొనవచ్చును. అందుచేతనే ఉక్తఅవ్యాప్తికలుగదు, ఎందుచేతననగా ప్రతియోగితయొుక్క అవచ్ఛేదకము స్వరూప సంబందముచే ఘటాన్యోన్యాభావరూప సాధ్యాభావము యొుక్క అధికరణమైన పటాదియందు ఏతత్త్వ హేతువు అవృత్తియగుచున్నది.

మాధురీమూలం - ప్రతియోగితావచ్ఛేదకవత్ ప్రతియోగ్యవి అన్యోన్యాభావః, తేన తాదాత్మ్య సంబంధేన సాధ్యతాయాం సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్యీయ ప్రతియోగిత్వస్య నాప్రసిద్ధిః॥

సంపత్కరీ - అన్యోన్యాభావమునకు ప్రతియోగితావచ్ఛేదక ధర్మముయొుక్క సమాన ప్రతియోగిస్వరూపము భావించిన ఈశంక కలుగును. ఘటత్వత్వ హేతువుచేత ఘటాన్యోన్యా భావమును సాధ్యముచేసిన ఘటత్వత్వ హేతువునందు ఘటాన్యోన్యా భావరూప సాధ్యము యొుక్క వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తికలుగును. ఎందుచేతననగా ఘటాన్యోన్యాభావాభావమునకు ఘటరూపమగుటచే ఘటాన్యోన్యాభావనిరూపిత తాదాత్మ్య సంబంధావచ్ఛిన్న ప్రతియోగిత కూడా సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్యనిరూపిత ప్రతియోగిత యగును మరియు ఆప్రతియోగితకు అవచ్ఛేదకము తాదాత్మ్య సంబంధముచే ఘటాన్యోన్యాభావాభావరూప సాధ్యాభావమునకు వ్యధికరణ ఘటత్వము కూడా అగును, ఎందుచేతననగా ఘటాన్యోన్యా భావాభావము ఘటత్వస్వరూపముకూడా అగుచున్నది. అందుచేత సాధ్యాభావాధికరణ ఘటత్వమందు ఘటత్వత్వ హేతువునుంచుటచే అవ్యాప్తి అనివార్యమగుచున్నది. **దీనికి సమాధానము** - సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యందు అత్యంతాభావత్వ నిరూపితత్వము, అనగా తాదాత్మ్య సంబంధా వచ్ఛిన్నత్వము యొుక్క నివేశనము చేసిన ఉక్తఅవ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా ఘటస్వరూప సాధ్యాభావమునందు ఏ ఘటాన్యోన్యాభావరూప సాధ్యప్రతియోగిత ఉన్నదో అది

అన్యోన్యాభావత్వనిరూపితము అనగా తాదాత్మ్య సంబంధావచ్ఛిన్న మగుచున్నది. అత్యంతాభావత్వనిరూపితము అనగా తాదాత్మ్య సంబంధావచ్ఛిన్నము కాదు, అందుచేత సాధ్యాభావవృత్తి అత్యంతాభావత్వ నిరూపిత సాధ్యసామాన్యీయ ప్రతియోగితా శబ్దముచే ఘటాన్యోన్యాభావ నిరూపిత ఘటనిష్ఠ ప్రతియోగిత పట్టుకొనలేము (తెలియులేము), కాని ఘటాన్యోన్యాభావము యొక్క ఘటత్వస్వరూప అభావమునకు ఏ సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావ తన్నిరూపిత ప్రతియోగితయే తెలియగలము ఎందు చేతననగా ఆ అభావము కూడా అభావాభావము యొక్క ప్రతియోగిరూపతను సిద్ధింపచేయు ఉక్తయుక్తి ననుసరించి ఘటాన్యోన్యా భావరూప సాధ్యమునకు స్వరూప మగుచున్నది, కాని ఆ ప్రతియోగితయొక్క అవచ్ఛేదక సంబంధము తాదాత్మ్యము కాకుండా సమవాయమగును మరియు ఆసంబంధముచే ఘటరూప సాధ్యాభావము యొక్క అధికరణమైన కపాలమందు లేదా ఘటత్వరూప సాధ్యాభావము యొక్క అధికరణమైన ఘటమందు ఘటత్వహేతువు అవృత్తియగుచున్నది.

మాధురీమూలం - ఇత్థంచ అత్యంతాభావత్వనిరూపతత్వేనాపి సాధ్యసామాన్యీయ ప్రతియోగితా విశేషణీయా, అన్యథా ఘటాన్యోన్యా భావవాన్ ఘటత్వాదిత్యాదౌ అవ్యాప్యత్వాపత్తేః, తదాత్మ్య సంబంధస్యాపి సాధ్యాభావృత్తి సాధ్యీయ ప్రతియోగితావచ్ఛే దకత్వాత్ ।

సంవత్కరీ - ఈ శంక చేసినచో అన్యోన్యాభావముయొక్క ప్రతియోగితావచ్ఛేదకము అలాగే ప్రతియోగీ ఉభయస్వరూపము అంగీకరించిన అలా సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితయందు అత్యంతా భావత్వ నిరూపితత్వము నివేశనం చేసిన 'ఘటభిన్నం కపాలత్వాత్' అనుస్థలములో కపాలత్వహేతువునందు ఘటభేదము యొక్క వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా సాధ్యాభావ వృత్తి, అత్యంతాభావత్వ నిరూపిత ప్రతియోగితా శబ్దముచే ఘటత్వ స్వరూప సాధ్యాభావము యొక్క సమవాయ సంబంధముచే ఘటస్వరూప సాధ్యాభావము యొక్క అధికరణము కపాలమగును. దానియందు కపాలత్వ హేతువు వృత్తియగుచున్నది. ఈ శంకకు అవకాశము లేకుండా చేయుటకు లక్షణ స్వరూపమును ఇలామార్చాలి. ఎటువంటి సాధ్యాభావమునందు వృత్తి సాధ్యసామాన్యీయ ప్రతియోగితకు అవచ్ఛేదకము ఏ సంబంధమగునో ఆ సంబంధముచే అటువంటి సాధ్యా భావాధికరణ నిరూపిత

వృత్త్యభావము వ్యాప్తి అగుచున్నది. అప్పుడు అవ్యాప్తి కలుగదు ఎందుచేతననగా ఉక్త అవ్యాప్తి సమవాయ సంబంధముచే ఘటస్వరూప సాధ్యాభావమునకు అధికరణమైన కపాలమునకు గ్రహించియే ప్రసక్తము కాగలదు, కాని లక్షణము మార్చుటవలన అధికరణము గ్రహించబడదు. ఎందుచేతననగా సమవాయ సంబంధము ఘటత్వస్వరూప సాధ్యాభావమునందు వృత్తి సాధ్యసామాన్యీయ ప్రతియోగితకే అవచ్ఛేదకమగుచున్నది. ఘటస్వరూప సాధ్యాభావవృత్తి సాధ్యాసామాన్యీయ ప్రతియోగితకు అవచ్ఛేదకము కాజాలదు.

అందుచేత సమవాయ సంబంధముచేత ఘటస్వరూప సాధ్యాభావమునకు అధికరణము కుదరదు, కాని ఘటత్వస్వరూప సాధ్యాభావమునకే అధికరణము కుదురును, మరియు ఆ అధికరణము కపాలము కాకుండా ఘటమగును (దేనియందు కపాలత్వము అవృత్తియగునో అది)

ఎటువంటి సాధ్యాభావమో అటువంటి సాధ్యాభావ శబ్దములయొక్క ఉపాదానముచే అభిమతానుసారముగా వ్యాప్తిలక్షణమిట్లుండును. - సాధ్యాభావ విశిష్ట అధేయతా నిరూపిత అధికరణతావన్ని రూపిత హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న వృత్తిసామాన్యాభావము। అధేయత యందు సాధ్యాభావవై శిష్ట్యము రెండు సంబంధములచే అపేక్షితమగును. 1. స్వవృత్తిత్వము, 2. స్వవృత్తిసాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితా వచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వము.

ఇలా చెప్పుటచే 'ఘటభిన్నం కపాలత్వాత్' అనుచోట కపాలత్వమందు ఘటభేద వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా ఏ అవ్యాప్తి చెప్పబడినదో అది ఘటత్వస్వరూప సాధ్యాభావమునందు వృత్తి సాధ్యాసామాన్య నిరూపిత ప్రతియోగితా వచ్ఛేదకము సమవాయ సంబంధముచే ఘటస్వరూప సాధ్యాభావము యొక్క అధికరణత గ్రహించి కలుగుచున్నది, కాని లక్షణమునకు ఇలా నిర్వచనము చెప్పినపుడు ఈ విధమైన అధికరణత గ్రహించలేదు, ఎందుచేతననగా ఘటస్వరూప సాధ్యాభావమునందు వృత్తిమైన సమవాయ సంబంధావచ్ఛిన్నాధేయతా ఘట స్వరూప సాధ్యాభావముచే లేదా ఘటత్వ స్వరూప సాధ్యాభావముచే విశిష్టముకాదు. ఎందుచేత ననగా ఘటస్వరూప సాధ్యాభావమందు వృత్తిమైన సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత యొక్క అవచ్ఛేదక సంబంధము సమవాయముకాదు. కాని తాదాత్మ్యము ఉన్నది మరియు తదవచ్ఛిన్నత్వ సమవాయ సంబంధావచ్ఛిన్న అధేయతయందులేదు. అందుచేత

ఉక్త ఆధేయతయందు ఘటస్వరూప సాధ్యాభావమునకు రెండవ సంబంధము కాకపోవుటచే అది ఉక్త ఉభయసంబంధములచే ఘటస్వరూప సాధ్యాభావముచే విశిష్టము అవదు. ఇలా, చెప్పబడిన ఆధేయత ఘటత్వస్వరూప సాధ్యాభావముచే కూడా విశిష్టము కాదు ఎందుచేతననగా అది ఘటత్వమునందు వృత్తి కాకుండా ఘటమందు వృత్తియగుచున్నది. అందుచేతదానియందు ఘటత్వ స్వరూప సాధ్యాభావమునకు స్వవృత్తిత్వ సంబంధములేదు.

మాధురీమూలం - యద్వా సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్యీయ నిరుక్త ప్రతియోగిత్వ తదవచ్ఛేదకత్వాన్యతరావచ్ఛేదక సంబంధేనైవ సాధ్యాభావాధికరణత్వం వివక్షణీయమ్, వృత్త్యంతమన్యతర విశేషణమ్, ఏవంచ ఘటాన్యోన్యభావవాన్ పటత్వాదిత్యాదౌ సాధ్యాభావస్య ఘటత్వాదేః సాధ్యీయ ప్రతియోగిత్వ విరహేపి న క్షతిః తాదృశాన్యతరస్య సాధ్యీయ ప్రతియోగితావచ్ఛేద కత్వస్యైవ తత్రసత్త్వాత్।

నచతథాపి కపిసంయోగీ ఏతద్వృక్షత్వాది త్యాద్యవ్యాప్యవృత్తి సాధ్యక సద్ధేతౌ అవ్యాప్తిరితివాచ్యమ్; నిరుక్తసాధ్యాభావత్వ విశిష్టనిరూపతా యా నిరుక్త సంబంధ సంసర్గక నిరవచ్ఛిన్నాధికరణ తాతదాశ్రయ వృత్తి స్వస్య వివక్షితత్వాత్। గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభావవాన్ గుణత్వాదిత్యాదౌ సత్త్వాత్మకసాధ్యాభావాధికరణత్వస్య గుణాది వృత్తిత్వేఽపి సాధ్యాభావత్వ విశిష్ట నిరూపితాధికరణత్వస్య గుణాద్యవృత్తిత్వాన్నావ్యాప్తిః॥

సంక్షిప్తకరీ - సాధ్యాభావముయొక్క అధికరణతకు నియామక సంబంధము సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితావచ్ఛేదక సంబంధమాత్రమును అంగీకరించక తాదృశసాధ్యా భావమందు వృత్తి అయిన ఏ సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత్వము మరియు సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితా వచ్ఛేదకత్వాన్యతరము వాటి యొక్క అన్యతర అవచ్ఛేదక సంబంధము అంగీకరించాలి. అటువంటి సాధ్యాభావవృత్తిత్వము అన్యతరముయొక్క విశేషణము, ఇలా అంగీకరించిన 'ఘటాన్యోన్యా భావవాన్ పటత్వాత్' అను స్థలమందు అవ్యాప్తికలుగును. ఎందుచేతననగా ఘటత్వస్వరూప సాధ్యాభావమందు సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత లేకపోయినప్పటికీ సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితావచ్ఛేదకత యున్నది. అందుచేత తాదృశ సాధ్యాభావవృత్తి

సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత అలాగే సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితావచ్ఛేదకము వీటిలో ఒక దానిచే ప్రతియోగితావచ్ఛేదక కాలగ్రహణము కలుగును, మరియు దానికి సమవాయము అవచ్ఛేదక సంబంధమగును ఆ సంబంధము ఘటత్వ స్వరూప సాధ్యాభావమునకు ఘటము అధికరణమగును తన్నిరూపిత వృత్త్యభావము పటత్వము నందున్నది.

లక్షణమును అలాచెప్పిననూ 'కపిసంయోగీ ఏతద్వృక్షత్వాత్' అనుచోట కపిసంయోగము యొక్క వ్యాప్యము ఏతద్ వృక్షత్వమునందు అవ్యాప్తి కలుగును, ఎందుచేతననగా కపిసంయోగరూప సాధ్యము అవ్యాప్యవృత్తియగుచున్నది. అర్థాత్ - అది వృక్షమునందు కపిసంయోగభావముతో బాటు ఉండును అందుచేత కపిసంయోగాభావ రూప సాధ్యాభావమునకు ఉక్త సాధ్యాభావాధికరణతా నియామకము స్వరూప సంబంధముచే అధికరణమగును, మూలావచ్ఛేదేన ఏతద్వృక్ష తన్నిరూపిత వృత్త్యభావము ఏతద్వృక్షత్వమునందు లేదు. కాని ఇది సరికాదు ఎందుచేతననగా సాధ్యాభావాధికరణత యొక్క నిరుక్త సాధ్యాభావత్వ విశిష్టముచే నిరూపిత నిరుక్త సంబంధావచ్ఛిన్న నిరవచ్ఛిన్న అధికరణతా రూపముగా ప్రవేశింపచేసి తదాశ్రయ నిరూపిత వృత్త్యభావమే ఉక్తలక్షణ వాక్యముచే వివక్షితమగుచున్నది, మరియు అది ఉక్తహేతువునందు అక్షుణ్ణముగా నున్నది అది ఈ క్రింది ప్రకారము తెలియదగును.

చెప్పబడిన సాధ్యాభావమునకు అర్థము - సాధ్యాతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్య సామాన్యాభావము మరియు తాదృశ సాధ్యాభావత్వ విశిష్ట నిరూపితత్వమునకు అర్థము - తాదృశ సాధ్యాభావత్వా వచ్ఛిన్నత్వము అలాగే నిరుక్త సంబంధావచ్ఛిన్నత్వమునకు అర్థము - సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావవృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత్వము అలాగే సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితావచ్ఛేదక అన్యతరము తాదృశ అన్యతరావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వము, అలాగే నిరవచ్ఛిన్నత్వమునకు అర్థము - దేశకాలానవచ్ఛిన్నత్వము అపుడు ఈ ప్రకారము లక్షణ స్వరూపముండును - 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితా సాధ్యాభావత్వా వచ్ఛిన్నము అలాగే ఉక్తసాధ్యాభావ వృత్తి - సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగిత, తాదృశ ప్రతియోగితావచ్ఛేదకతా2న్య తరావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న

ఆధేయతా నిరూపిత దేశకాలాన వచ్ఛిన్న అధికరణతా వన్నిరూపిత హేతుతావచ్ఛేదకా సంబంధావచ్ఛిన్న వృత్తి సామాన్యాభావము. <u>ఈ లకణమందు అవచ్ఛిన్నత్వ ఆధేయత అలాగే దేశకాలాన వచ్ఛిన్నత్వ అధికరణత రెండూ విశేషములగుచున్నవి.</u>

సాధ్యాభావనిరూపిత అధికరణతయందు దేశకాలానవచ్ఛిన్నత్వ నివేశనము చేయుటచే, చెప్పబడిన అవ్యాప్తి కలుగదు, ఎదుచేతననగా ఏతద్ వృక్షమునందు కపిసంయోగాభావము యొక్క మూలదేశావచ్ఛేదేన అధికరణత దేశకాలాన వచ్ఛిన్న అధికరణతావాన్ ఏతద్వృక్షముకాబోదు, కాని గుణాదులగును, తన్నిరూపిత వృత్త్యభావము ఏతద్వృక్షత్వమునందున్నది.

ఆధేయతయందు ఏ సాధ్యాభావత్వావచ్ఛిన్నత్వము నివేశన చేయబడినదో అదితీసివేసి సాధ్యాభావనిష్ఠ ఆధేయతను ప్రవేశము చేసినచో, 'గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభవవాన్ గుణత్వాత్' అనుచోట గుణత్వహేతువునందు గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభావ వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభావము యొక్క అభావము గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాస్వరూపమగును, ఎందుచేతననగా ద్వితీయ అభావము లాఘవంగా ప్రథమ అభావమునకు ప్రతియోగి స్వరూపమగుచున్నది మరియు 'విశిష్టం శుద్ధాన్నాతిరిచ్యతే = విశిష్టము శుద్ధముకంటే భిన్నముకాదు, ఈ నియమానుసారము గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తా మరియు శుద్ధసత్తా ఒకటియగును. అందుచేత గుణకర్మాన్యత్వవిశిష్ట సత్తాభావాభావ గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాస్వరూపమగుటచే సత్తా స్వరూపముకూడా అగును. ఫలితంగా సాధ్యాభావనిష్ఠ అధేయతా శబ్దముచే సత్తాత్వా వచ్ఛిన్న ఆధేయతకూడా గ్రహించవలసివచ్చును.

అందుచేత తన్నిరూపిత అధికరణతయొక్క ఆశ్రయగుణమందు గుణత్వముండుటచే అవ్యాప్తి కలుగుట తప్పదు. కాని అధేయతయందు సాధ్యాభావత్వావచ్ఛిన్నత్వ నివేశన చేయుటచే అవ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా సత్వాత్వము మరియు గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభావాభావత్వము రెండూ పరస్పరము భిన్నములు, అందుచేత సాధ్యాభావత్వావచ్ఛిన్న ఆధేయతా శబ్దముచే సత్తాత్వావచ్ఛిన్న ఆధేయత గ్రహించబడదు మరియు గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభాబాభావత్వావచ్ఛిన్న అధేయతానిరూపిత అధికరణత గుణమందు ఉండదు - ద్రవ్యమందే ఉండును, ఎందుచేతననగా 'గుణేగుణకర్మాన్యత్వా వశిష్ట సత్తాభావోనాస్తి' అను ప్రతీతికలుగదు. 'ద్రవ్యేగుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభావోనాస్త

అను ప్రతీతికలుగును, అందుచేత సాధ్యాభావత్వావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత అధికరణతావాన్ ద్రవ్యమందు గుణత్వ అవృత్తి కలుగుటచే ఉక్తస్థలమందు అవ్యాప్తి కలుగదు.

మాధురీమూలం - న చైవం కపిసంయోగాభావవాన్ సత్త్వాద్ ఇత్యాదౌ నిరవచ్ఛిన్న సాధ్యాభావాధికరణత్వా ప్రసిద్ధ్యా అవ్యాప్తిరితి వాచ్యమ్, కేవలాన్వయితి అభావాదిత్యనేన గ్రంథకృతైవాస్యదోషస్య వక్ష్యమాణత్వాత్।

నచతథాపి కపిసంయోగి భిన్న గుణత్వాదిత్యాదౌ నిరవచ్ఛిన్న సాధ్యాభావాధికరణత్వా ప్రతిసద్ధ్యా అవ్యాప్తిః, అన్యోన్యాభావస్య వ్యాప్యవృత్తిత్వ నియమవాదినయే తస్య కేవలాన్వయ్యనంతర్గతత్వాదితి వాచ్యమ్; అన్యోన్యాభావస్య వ్యాప్యవృత్తితా నియమవాదినయే అన్యోన్యాభావాంతరాత్యంతా భావస్య వ్యాప్యవృత్తి స్వరూప స్యాతిరిక్త స్యాభ్యుపగమాత్ తచ్చఅగ్రే స్ఫుటీభవిష్యతి ।

సంపత్కరీ - సాధ్యాభావ నిరూపిత అధికరణతయందు దేశకాలానవచ్ఛిననత్వరూప నిరవచ్ఛిన్నత్వ నివేశన వలన ఈ శంక కలుగును. ఏమిటనగా - 'కపి సంయోగాభావవాన్ సత్త్వాత్' అనుచోట సత్తాయందు కపిసంయోగాభావ వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా ఈ స్థలమందు సాధ్యముకపిసంయోగాభావము, సాధ్యాభావము కపి సంయోగాభావాభావము, అది లాఘవముగా కపిసంయోగాభావము యొక్క ప్రతియోగి కపిసంయోగ స్వరూపమగుచున్నది, మరియు కపిసంయోగము తన ఆశ్రయమందు ఏ కించిదుద్దేశముతో అవచ్ఛిన్నము అయ్యేఉంటున్నది. అదుచేత సాధ్యాభావ నిరూపిత నిరవచ్ఛిన్న అధికరణత అప్రసిద్ధియగుటచే అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

కాని ఈశంక సరికాదు. ఎందుచేతననగా కపిసంయోగాభావము కపిసంయోగముచే శూన్యముతో సమానమైన కపిసంయోగ ఆశ్రయమందు కూడా ఉంటున్నది. అందుచేత నిఖిల పదార్థవృత్తియగుటచే కపి సంయోగాభావము కేవలాన్వయి అగుచున్నది. అందుచేతనే ఇది కేవలాన్వయి సాధ్యక సద్ధేతు స్థలమగుచున్నది, మరియు కేవలాన్వయిసాధ్యక సద్ధేతువునందు 'కేవలాన్వయిని అభావాత్' అను శబ్దముచే మూల గ్రంథకారుడే ప్రస్తుత వ్యాప్తిలక్షణమందు అవ్యాప్తి దోషము చెప్పను. కాని అది సరికాదు. ఏదోషము గ్రంథకారుని దృష్టిలో లేదో, దాని ప్రదర్శన గ్రంథకారుని లక్షణమందు అగ్రాహ్యమగుచున్నది. ఈ దోషము వర్తమాన స్థితిలో ఉపేక్షణీయమే.

కపిసంయోగాభావము కేవలాన్వయి అగుటచే, తత్సాధక సద్ధేతువునందు అవ్యాప్తి ప్రదర్శన ఉచితముకానప్పటికీ 'కపిసంయోగభిన్నం గుణత్వాత్' అనుచోట అవ్యాప్తి ప్రదర్శనకలుగును. ఎందుచేతననగా అన్యోన్యా భావముయొక్క వ్యాప్యవృత్తి స్వప్రతియోగియందు అవృత్తియగుటచే కపిసంయోగభేద కేవలాన్వయి కాబోదు, ఫలతః ఇచ్చట సాధ్యము - కపిసంయోగభేదము, సాధ్యాభావము కపిసంయోగభేదాభావము మరియు అదిలాఘువవముగా కపిసంయోగ స్వరూపమగుచున్నది. ఎందుచేతననగా అన్యోన్యాభావము యొక్క అభావము లాఘవముగా అంతటా అన్యోన్యాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదక స్వరూపమగుచున్నది. ఈ ప్రకారము ఇచట సాధ్యాభావము కపిసంయోగ స్వరూపమగుటచే తన్నిరూపిత నిరవచ్ఛిన్న అధికరణత అప్రసిద్ధమగుటచే అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

కాని ఇలా చెప్పడం సరికాదు, ఎందుచేతననగా అన్యోన్యాభావము వ్యాప్యవృత్తి యగుచున్నది. ఈ నియమవాది మతమందు అన్యఅన్యోన్యాభావము యొక్క అత్యంతాభావము లాఘవముగా అన్యోన్యాభావము యొక్క ప్రతియోగితా వచ్ఛేదక స్వరూపమే, కాని అవ్యాప్యవృత్తిమత్ అయిన అన్యోన్యాభావము యొక్క అభావము అనగా అవ్యాప్యవృత్తి ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావము యొక్క అభావము ప్రతియోగితా వచ్ఛేదకము స్వరూపముకాదు, ఎందుచేతననగా అన్యోన్యాభావము యొక్క వ్యాప్యవృత్తిత్వమతమందు అన్యోన్యాభావముయొక్క అభావమునకు కూడా వ్యావ్యవృత్తి అవడమే ఉచితం, అందుచేత అది అన్యోన్యాభావము యొక్క ప్రతియోగితా వచ్ఛేదకీ భూత అవ్యాప్యవృత్తి ధర్మస్వరూము కాలేదు కాని అది ఒక అతిరిక్త వ్యాప్యవృత్తి అభావ స్వరూపము కావచ్చును, మరియు 'సకలసాధ్యాభావవన్నిష్ఠ అభావప్రతియోగిత్వం' అను చతుర్థలక్షణ వ్యాఖ్యానందర్భములో అన్యోన్యాభావము యొక్క వ్యాప్యవృత్తిత్వ పక్షమందు అవ్యాప్యవృత్తి ధర్మావచ్ఛిన్న ప్రియోగితాక అన్యోన్యాభావము యొక్క అభావము ప్రతియోగితావచ్ఛేదక స్వరూపము కాదు, కాని అతరిక్త వ్యావ్యవృత్తిరూప మగుచున్నది, ఎందుచేతననగా దానిని ప్రతియోగితావచ్ఛేదక స్వరూపముగా అంగీకరించిచనో వృక్షమందు మూలావచ్ఛేదేన కపిసంయోగి భేదాభావము గ్రహింపవీలుకాదు, ఎందుచేతననగా కపిసంయోగి భేదాభావము కపి సంయోగస్వరూపమగుటచే మూలావచ్ఛేదకముగా నుండలేదు. ఫలతః - కపిసంయోగిభేదాభావము కనిసంయోగ స్వరూపముగాక అతిరిక్త వ్యాప్యవృత్తి

అభావస్వరూపమగుచున్నది అయితే తన్నిరూపిత నిరవచ్ఛిన్న అధికరణత యొక్క అప్రసిద్ధికలుగకపోవుటచే అవ్యాప్తి కాలేదు.

మాధురీమూలం - నను తథాపి సమవాయాదినా గగనాది హేతుకే ఇదం వహ్నిమద్ గగనాదిత్యాదావతివ్యాప్తిః, వహ్న్యాభావవతి హేతుతావచ్ఛేదక సమవాయాది సంబంధేన *గగనాదేరవృత్తేః;* న చ తల్లక్ష్యమేవ హేతుతావచ్ఛేదక సంబంధేన పక్షధర్మత్వాభావచ్చా సద్ధేతుత్వ వ్యవహార ఇతివాచ్యమ్, తత్రాపి వ్యాప్తిభ్రమణైవానుమితే రనుభవసిద్ధత్వాత్; అన్యథా ధూమవాన్ వహ్నే రిత్యాదేరపి లక్ష్యత్వస్య సువచత్వాత్ ।

ఏవంద్రవ్యం గుణకర్మాన్యత్వ విశిష్ట సత్త్వాదిత్యాదావవ్యాప్తిః, విశిష్ట సత్త్వస్య కేవలసత్త్వానతిరేకతయా ద్రవ్యత్వా భావవత్యపి గుణాదౌతస్యవృత్తేః, గుణే గుణకర్మాన్యత్వ విశిష్టసత్తేతి ప్రతీతేః సర్వసిద్ధత్వాత్।

సంపత్కరీ - వ్యాప్తిలక్షణము ఇట్లు చెప్పననూ 'ఇదం వహ్నిమత్ గగనాత్' అనుచోట సమవాయ సంబంధముచే గగనమును హేతువుచేసిననూ వ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి కలుగును, ఎందుచేతననగా వహ్న్య భావరూప సాధ్యాభావము యొక్క అధికరణమందు గగన హేతుతావచ్ఛేదక సమవాయ సంబంధముచే అవృత్తియున్నది. ఎందుకనగా గగనము నిత్యద్రవ్యము, అందుచేతనే అది సమవాయ సంబంధముచే ఉండలేదు, ఎందుచేతననగా ద్రవ్యము తన అవయవమందు మాత్రమే సమవాయ సంబంధముచే నుండును మరియు నిత్య ద్రవ్యమునకు ఏ అవయవమూ ఉండదు.

వహ్న్య భావము యొక్క అధికరణమందు సమవాయ సంబంధముచే అవృత్తియుండుటచే వహ్నిసాధ్యకస్థలమందు సమవాయ సంబంధముచే గగనరూపహేతువు వ్యాప్తి లక్షణమునకు లక్ష్యమే అగుచున్నది; దానియందు అసద్హేతుత్వమునకు ఏవ్యవహారమగుచున్నదో అది వ్యాప్తి అభావముచేకాదు, కాని హేతుతావచ్ఛేదక సమవాయ సంబంధముచే అనుపక్షమందు అవృత్తి యుండుటచే కుదురును అనుట సరికాదు ఎందుచేతననగా సమవాయ సంబంధముచే గగన హేతువుద్వారా ఏవహ్ని అనుమితి యగుచున్నదో అది వ్యాప్తి భ్రమచేతనే యగుచున్నది. ఇది అనుభవసిద్ధము. ఈ అనుభవరీత్యా గగనము వహ్నికి అవ్యాప్య కమని భావించుట ఆవశ్యకమగుటచే అది వ్యాప్తి లక్షణమునకు

లక్ష్యముగా అంగీకరించలేము. మరియు ఉక్త అనుభవము కలిగిననూ గగనము వహ్నివ్యాప్యముగా అంగీకరించినచో 'ధూమవాన్ వహ్నేః' అనుచోట వహ్నిహేతువునందు ధూమాభావాధికరణ జలహ్రదనిరూపిత వృత్త్య భావమూ అలాగే ధూమాధికరణ వృత్తి జలోభయాభావరూప సాధ్యాభావవన్నిరూపిత వృత్తి ప్రతియోగిత అభావమూ ఉండుటచే వహ్నికి కూడా ధూమవ్యాప్తి లక్షణము లక్ష్యముగా భావించి సాధ్యాభావవన్నిరూపిత వృత్తిప్రతియోగిక అభావమునందుకూడా వ్యాప్తిత్వ సమర్థనం సంభవమగును. అందుచేత ఉక్తలక్షణము సాధ్యాభావాధికరణ, నిరూపిత వృత్తి సామాన్యాభావ పర్యంతము చెప్పిన పరిష్కారము వ్యర్థమగును, ఫలతః సమవాయ నంబంధముచే గగనమందు వహ్నివ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి అనివార్య మగుచున్నది.

ఈ ప్రకారము గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాహేతువుచే ద్రవ్యత్వమును సాధ్యము చేయుటవలన 'ద్రవ్యం గుణకర్మాన్యత్వ విశిష్టసత్త్వాత్' అనుచోట గుణకర్మాన్యత్వ విశిష్ట నత్తాయందు ద్రవ్యత్వ వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి కలుగును, ఎందుచేతననగా ద్రవ్యత్వాభావాధికరణ గుణాదులందు గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తావృత్తిఉన్నది. 'గుణేగుణకార్మన్యత్వ విశిష్టసత్తా' గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాయందు గుణవృత్తిత్వమును గ్రహించు ప్రతీతిచే సర్వసమ్మతమగుచున్నది.

మాధురీమూలం - సత్తావాన్ ద్రవ్యత్వాదిత్యా దావవ్యాప్తిశ్చ సత్తాభావవతి సామాన్యాదౌ హేతుతావచ్ఛేదక సమవాయ సంబంధేన వృత్తేరప్రసిద్ధేరితి చేత్, న, హేతుతావచ్ఛేదకా వచ్ఛిన్న హేత్వధికరణ తాప్రతియోగిక హేతుతావచ్ఛేదక నంబంధావచ్ఛిన్నా ధేయతా నిరూపిత విశేషణతా విశేష నంబంధేన నిరుక్త సాధ్యాభావత్వ విశిష్ట నిరూపిత నిరుక్త నంబంధ నంనర్గక నిరవచ్ఛిన్నాధి కరణతాశ్రయవృత్తిత్వ సామాన్యాభావస్య వివక్షితత్వాత్ వృత్తిత్వంచ న హేతుతా వచ్ఛేదక నంబంధేన వివక్షణీయమ్ । అస్తి చ నత్తావాన్ ద్రవ్యత్వాదిత్యాదౌ నత్తాభావాధికరణతా శ్రయవృత్తిత్వస్య హేతుతావచ్ఛేదక నమవాయ సంబంధావచ్ఛిన్నా ధేయతా నిరూపిత విశేషణతా విశేష సంబంధేన సామాన్యాభావో ద్రవ్యత్వాదౌ, సమవాయ సమవాయ సంబంధావచ్ఛిన్నా ధేయతా నిరూపిత - విశేషణతా విశేష సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సత్తాభావాధికరణత్వా శ్రయ వృత్తిత్వాభావస్య వ్యధికరణ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాకా భావతయా సంయోగ సంబంధావచ్ఛిన్న గుణాభావాదేరివ కేవలాన్వయి త్వాత్ ।

సంపత్కరీ - 'సత్తావాన్ ద్రవ్యత్వాత్' అనుచోట సమవాయ సంబంధముచే హేతుభూత ద్రవ్యత్వమందు సత్తానిరూపిత వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా సత్తా భావరూప సాధ్యాభావము యొక్క అధికరణము సామాన్యాదిచే నిరూపిత హేతుతావచ్ఛేదక సమవాయసంబంధావచ్ఛిన్న వృత్తి అప్రసిద్ధమగుచున్నది. ఎందుచేతననగా సామాన్యాదులయందు సమవాయ సంబంధముచే ఏవస్తువూ ఉండకపోవుటచే సామాన్యాది నిరూపిత సమవాయ సంబంధావచ్ఛిన్న వృత్తికాలేదు.

కాని మధురానాథుడు ఆ శంకానివారణ ఇలా గావించాడు. సాధ్యాభావవదవృత్తిత్వ శబ్దముచే హేతుతావచ్ఛేదకావచ్ఛిన్న హేత్వధికరణతా ప్రతియోగిక హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత విశేషణతా విశేష సంబంధముచే నిరుక్త సాధ్యాభావత్వ విశిష్టముచే నిరూపిత నిరవచ్ఛిన్న సంబంధము సంసర్గక నిరవచ్ఛిన్న అధికరణతా శ్రయవృత్తి సామాన్యాభావము వివక్షితమగుచున్నది. వృత్తి యందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వము వివక్షితముకాదు. ఇందు నిరుక్త సాధ్యాభావత్వ విశిష్ఠ నిరూపిత నిరుక్త సంబంధము సంసర్గక నిరవచ్ఛిన్న అధికరణత యొక్క అర్థము చెప్పబడినది. మరియు సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తియొక్క యత్సంబంధమందు హేతుతావచ్ఛేదకావచ్ఛిన్న హేత్వధికరణతా ప్రతియోగితకు అర్థము - హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత అధికరణతా నిరూపితము, మరియు అది హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతకు విశేషణమగుచున్నది. అందుచేత హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత అధికరణతచే నిరూపిత హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతా శబ్దముచే హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక ధార్మవచ్ఛిన్న ఆధేయతా ప్రతియోగిక విశేషణతా విశేష సంబంధ లాభమగుచున్నది. విశేషణతా విశేషము యొక్క అర్థము - స్వరూప సంబంధము. <u>లకణస్వరూపమిట్లుండును.</u> హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ఆధేయతా ప్రతియోగిక స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావమునకు విశేషణము. లక్షణ స్వరూపమిట్లు ఏర్పడిన ఉక్తదోషముల నివారణమగుచున్నది. ఏవిధముగా 'సత్తావాన్ ద్రవ్యత్వాత్' అనుచోట సత్తాభావరూప సాధ్యాభావముయొక్క అధికరణము సామాన్యాదిచే నిరూపిత వృత్తిత్వము హేతుతావచ్ఛేదకీభూత సమవాయసంబంధావచ్ఛిన్న **ఆధేయతా ప్రతియోగిత స్వరూప** సంబంధముచే

అభావము ద్రవ్యత్వము నందున్నది. ఎందుచేతననగా ఏవిధముగా సంయోగ సంబంధము గుణముయొక్క వ్యధికరణ సంబంధమగుచున్నదో అలా సంయోగసంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక గుణాభావము కేవలాన్వయి అంతటా వృత్తియగుచున్నది. అదేవిధముగా సత్తాభావాధికరణ సామాన్యాధినిరూపిత వృత్తి సమవాయసంబంధముచే అవచ్ఛిన్నముకాదు, కాని స్వరూప సంబంధముచే అవచ్ఛిన్నమగుచున్నది. అందుచేతనే సమవాయ సంబంధావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత స్వరూప సంబంధము ఉక్త వృత్తిత్వమునకు వ్యధికరణ సంబంధమగుచున్నది. అందుచేత సమవాయసంబంధావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత స్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ఏ సత్తాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావము అదికూడా వ్యధికరణ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావమగుటచే, కేవలాన్వయి అగుటచే ద్రవ్యత్వము నందుంటున్నది.

మాధురీమూలం - 'ద్రవ్యం సత్త్వాత్' అనుచోట సమవాయ సంబంధముచే హేతుభూతసత్తాయందు ద్రవ్యత్వ నిరూపిత వ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా ద్రవ్యత్వా భావాధికరణ గుణాదియందు సమవాయ సంబంధముచే సత్తాఉండుటచే సమవాయ సంబంధావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత స్వరూప సంబంధముచే ద్రవ్యత్వాభావాధికరణ నిరూపిత వృత్తియే సత్తాయందుంటున్నది. దీని అభావముండుటలేదు.

సాధ్యాభావాధికరణవృత్తి సామాన్యాభావమునకు ఉక్త ప్రతియోగితా వచ్ఛేదక సంబంధములో ఆధేయతయందు హేతుతావచ్ఛేదకావచ్ఛిన్న హేత్వధికరణతా ప్రతియోగికత్వము - **అర్థాత్** హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అధికరణతా నిరూపితత్వము నివేశన చేయక కేవలం హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతా ప్రతియోగిక స్వరూప సంబంధముచే సాధ్యాభావాధికరణ వృత్త్యభావమును వ్యాప్తి లక్షణముగా అంగీకరించిన 'ద్రవ్యం విశిష్ట సత్త్వాత్' అనుచోట గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాహేతువునందు ద్రవ్యత్వ నిరూపిత వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తికలుగును, ఎందుచేతననగా ద్రవ్యత్వాభావాధికరణ, గుణనిరూపిత వృత్తి సమవాయ సంబంధావచ్ఛిన్న ఆధేయతా ప్రతియోగిక స్వరూప సంబంధముచే శుద్ధ సత్తాయందుండుటచే గుణ కర్మాన్యత్వ విశిష్ట సత్తాయందుకూడా ఉంటున్నది, ఎందుచేతననగా విశిష్టము శుద్ధము కంటే అతిరిక్తము కాలేదు.

మరియు ఎప్పుడు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతయందు చెప్పబడిన అధికరణతా ప్రతియోగికత్వ నివేశనమగునో అప్పుడు హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతా ప్రతియోగిక స్వరూప సంబంధముచే సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావము వ్యాప్తి లక్షణమగును. అందుచేత ఉక్త స్థలమందు అవ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాయందు ఏ ద్రవ్యత్వాభావాధికరణ గుణ నిరూపిత వృత్తి ఉన్నదో అది సత్తాత్వమాత్రముచేతనే అవచ్ఛిన్నమగుచున్నది. గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాత్వముచే అవచ్ఛిన్నముకాదు. అందుచేత గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాత్వావచ్ఛిన్న సమవాయసంబంధావచ్ఛిన్న ఆధేయత ప్రతియోగిక స్వరూప సంబంధము దానికి వ్యధికరణ సంబంధమగును. అందుచేత ఉక్త సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక ద్రవ్యత్వా భావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావముగుణ కర్మాన్యత్వ విశిష్ట సత్తాయందుంటున్నది.

మాధురీమూలం - వస్తుతస్తు ఏతల్లక్షణ కర్తృమతే విశిష్టసత్త్వం విశిష్ట నిరూపితాధారతా సంబంధేనైవ ద్రవ్యత్వవ్యాప్యం న తు సమవాయసంబంధేన తథా చ ప్రతియోగి కాంతమాధేయతా విశేష మనుపాదేయమేవ, తదుపాదానే హేతుతావచ్ఛేదక భేదేన కార్యకారణభావ భేదాపత్త్యేః హేతుతావచ్ఛేదక సంబంధేన సంబంధిత్వేనతి ఇత్యనేనాపి విశేషణాద్వహ్నిమాన్ గగనాతిద్యాదౌ నాతివ్యాప్తిః

సంపత్కరీ - వాస్తవానికి ఈలక్షణకారుని మతమందు గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తా గుణకర్మాన్యత్వ విశిష్టనిరూపిత ఆధారతా గుణకర్మాన్యత్వవైశిష్ట్య సత్తాత్వ ఏతదుభయ ధర్మావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అధికరణతా సంబంధముచేతనే ద్రవ్యత్వమునకు వ్యాప్యమగుచున్నది. సమవాయసంబంధముచేతకాదు, ఎందుచేతననగా శుద్ధసత్తాయందు మరియు గుణకర్మాన్యత్వవిశిష్ట సత్తాయందు భేదము లేకపోవుటచే గుణకర్మాన్యత్వవిశిష్ట సత్తా సమవాయ సంబంధముచే గుణమందు ద్రవ్యత్వమునకను వ్యభిచారియగుచున్నది. ఉక్త ఆధారతా సంబంధముచే దానిని ద్రవ్యత్వమునకు వ్యాప్యముగా అంగీకరించిన గుణమందు వ్యభిచారి శంకకలుగదు, ఎందుచేతననగా 'గుణః గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తావాన్' అనుప్రతీతి ప్రామాణికముకాదు, అంతేగాక 'ద్రవ్యం గుణకర్మాన్య విశిష్ట సత్తావత్' అను ప్రతీతి ప్రామాణికము, అందుచేత గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తానిరూపిత ఆధారతా సంబంధము ద్రవ్యమందే ఉండుట గుణమందు ఉండదు. ఫలితంగా సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావ ప్రతియోగితకు అవచ్ఛేదకము

సంబంధము చెప్పబడినదో దానియందు ఆధేయతాంశములో హేతుతావచ్ఛేదకావచ్ఛిన్న హేత్వధికరణతా ప్రతియోగికాంత నివేశనము అనావశ్యకమగుటచే అనుపాదేయము సిద్ధమగుచున్నది.

ఈ ప్రకారము హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత విశేషణా విశేష సంబంధావచ్ఛిన్న సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి నిష్ఠ ప్రతియోగితా నిరూపక అభావమే వ్యాప్తి యగుచున్నది. వ్యాప్తి లక్షణమందు సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తి నిష్ఠ ప్రతియోగిత యొక్క అవచ్ఛేదక సంబంధకుక్షియందు హేతుతావచ్ఛేదకము నివేశన చేయుటవలన హేతుతావచ్ఛేదకముండుటచే అనుమతి మరియుకార్యకారణ భావమందు భేదము కలుగును. కాని ఇపుడు చెప్పిన ప్రతియోగితా వచ్ఛేదక సంబంధకుక్షియందు హేతుతావచ్ఛేదకము నివేశన చేయకపోవుటచే చెప్పబడిన ఆపత్తి కలుగు అవకాశముండదు.

కాని 'వహ్నిమాన్‌ధూమాత్' అనుచోట గగనమందు వహ్నివ్యాప్తి లక్షణము అతివ్యాప్తి గానే యుంటుంది. అందుచేత దానినివారణకొరకు వ్యాప్తి లక్షణమందు హేతుతావచ్ఛేదక సంబంధముచే సంబంధిత్వరూప విశేషణము కూడా జోడించడం అవసరం. అలా చేసినచో అతివ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా ఆకాశము హేతుతావచ్ఛేదక సమవాయ సంబంధముచే ఎక్కడా సంభవిచదు, అందుచేత దానియందు స్వతంత్ర విశేషణ అభావమువలన దీనియందు వ్యాప్తి లక్షణం అతి ప్రసంగంకాదు.

మాధురీమూలం - నను తథాపి ఉభయత్వము భయ్మత్రైవ పర్యాప్తం న తు ఏకత్రేతి సిద్ధాంతాదరే ఘటత్వవాన్ ఘటత్వతదభావవదుభయత్వాదౌ పర్యాప్త్యాఖ్య సంబంధేన హేతుత్వే2తివ్యాప్తిః ఘటాభావవతి హేతుతావచ్ఛేదక పర్యాప్త్యాఖ్య సంబంధేన హేతోరవృత్తేః। ఘటో న ఘట పటోభయమితివత్ ఘటత్వాభావవాన్ న ఘటత్వ తదభావవదుభయ మిత్యపి ప్రతీతేరితిచేత్, న, తాదృశసిద్ధాంతాదరే హేతుతావచ్ఛేదక సంబంధేన సాధ్యసామాన్యాధి కరణత్వే నతిత్యనేనైవ విశేషణీయత్వాదితి । అతఏవ నివిశితాంవా వృత్తిమత్త్వం సాధ్యసామాన్యాధికరణత్వంవేతికేవలాన్వయి గ్రంథే దీధితికృతః॥

సంపత్కరీ - వ్యాప్తిలక్షణమందు హేతుతావచ్ఛేదక సంబంధముచే సంబంధత్వము నివేశన చేసినప్పటికీ 'ఘటత్వవాన్ ఘటపటోభయత్వాత్' అనుచోట సమవాయ సంబంధముచే ఘటత్వము సాధ్యమూ మరియు పర్యాప్తి సంబంధముచే ఘటపటోభయత్వమును హేతువూ చేసిననూ ఘటపటోభయత్వమందు ఘటత్వ వ్యాప్తి లక్షణమునకు అతి వ్యాప్తి కలుగును. ఎందుచేతననగా ఉభయత్వ-ద్విత్వము పర్యాప్తి సంబంధముచే ఉభయమందేయుండును, ఏకమందుకాదు. ఈ సిద్ధాంతానుసారము ఘటత్వాభావరూప సాధ్యాభావము యొక్క అధికరణమైన పటమందు ఘటపటోభయత్వము పర్యాప్తి సంబంధముచే ఉండలేదు. అందుచేత ఘటత్వాభావాధికరణ నిరూపిత వృత్తియొక్క పర్యాప్తి సంబంధావచ్ఛిన్నాధేయతా ప్రతియోగిక - స్వరూప సంబంధావచ్ఛిన్న - ప్రతియోగితాక అభావము ఘటపటోభయత్వమందున్నది, ఎట్లనగా 'ఎలా ఘటో న ఘటపటోభయం' అను ప్రతీతిచే ఘటమందు పర్యాప్తి సంబందముచే ఘటపటోభయత్వము యొక్క అభావము సిద్ధమగుచున్నదో, అలాగే 'ఘటత్వాభావవాన్ న ఘట పటోభయం' అను ప్రతీతిచే ఘటత్వాభావాధికరణము నందు కూడా పర్యాప్తి సంబంధముచే ఘటపటోభయత్వాభావము సిద్ధమగుచున్నది. కాని ఇది సరికాదు, ఎందుచేతననగా అది అంగీకరించిన వ్యాప్తి లక్షమందు హేతుతావచ్ఛేదక సంబంధముచే సాధ్య సమానాధికరణత్వ నివేశనచే ఆదోషముకలుగదు, ఎందుచేతననగా హేతుతావచ్ఛేదక పర్యాప్తి సంబంధముచే ఘటపటోభయత్వము ఏవిధముగా ఘటత్వాభావమునకు సమానాధికరణము కాదో అదేవిధముగా ఘటత్వమునకు కూడా సమానాధికరణముకాదు, ఎందుచేతననగా ఘటత్వమునకు అధికరణము ఘటమాత్రమే అగును అందుచేత అంతమాత్రమున ఉక్త సిద్ధాంతపక్షమందు ఘటపటోభయత్వము పర్యాప్తి సంబంధముచే ఉండదు. కనుకనే దీధితి కారుడు కేవలాన్వయి గ్రంధమందు వ్యాప్తిలక్షణ చర్చలో ఇలా అన్నాడు. ఈ లక్షణమందు వృత్తిమత్త్వము కాదా సాధ్యసామానాధికరణత్వము ప్రవేశంజరగాలి. దీని ఆశయమేమనగా, ఉభయత్వము పర్యాప్తి సంబంధముచే ఉభయమందే యుండును, ప్రత్యేకమందుండదు. ఈ సిద్ధాంతమును అంగీకరించినచో వృత్తిమత్త్వమాత్రనివేశనచే లక్షణము నిర్దోషసిద్ధముకాదు. ఎందుచేతననగా ఘటపటోభయత్వమునందు ఘటత్వాభావాధికరణ నిరూపిత వృత్త్యభావము మరియు పర్యాప్తి సంబంధముచే వృత్తిమత్త్వము రెండూ ఉండుటచే 'ఘటత్వవాన్ ఘటపటోభయత్వాత్' అనుచోట ఘటపటోభయత్వమునందు ఘటత్వనిరూపిత **వ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి పరిహారము కాబోదు. అందుచేత ఉక్త సిద్ధాంత**

పక్షమందు వృత్తిమత్త్వమును కాక హేతుతావచ్ఛేదక సంబంధముచే సాధ్యాభావాధికరణ వృత్తిత్వరూప సాధ్యసమానాధికరణత్వ దళనివేశనం అవశ్యకమగుచున్నది. 'వహ్నిమాన్ గగనాత్' అనుచోట గగనమందు హేతుతావచ్ఛేదక సమవాయసంబంధముచే సాధ్య సమానాధికరణత్వరూప విశేషణము లేకపోవుటచే అతివ్యాప్తి కలుగుబోదు.

కొందరు తార్కికులు చెప్పేదేమంటే 'వహ్నిమాన్గగనాత్' అనుచోట అతివ్యాప్తి, అలాగే 'ద్రవ్యం గుణకర్మాన్యత్వవిశిష్టసత్త్వాత్' మరియు 'సత్తావాన్ ద్రవ్యత్వాత్' అను స్థలములందు అవ్యాప్తి - అలాగే 'ఘటత్వవాన్ ఘటపటోభయత్వాత్' అను చోట అతివ్యాప్తి, నివారించుటకు వ్యాప్తి లక్షణము మరొక విధముగా చెప్పవలసియుంటుంది. ఎలాగంటే హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న యద్ధర్మావచ్ఛిన్న - ఆధేయతానిరూపిత - అధికరణతా సామాన్యమందు నిరుక్త సాధ్యాభావత్వ విశిష్టనిరూపితం అనగా - నిరుక్త సాధ్యాభావత్వావచ్ఛిన్న ఆధేయతానిరూపిత ఏ విశేషణతా విశేష సంబంధావచ్ఛిన్న లేదా సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావ వృత్తి సాధ్యసామాన్య నిరూపిత ప్రతియోగితావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న నిరవచ్ఛిన్న అధికరణతా తాదృశ అధికరణతాశ్రయ వృత్తిత్వాభావమో తద్ధర్మవత్త్వము వ్యాప్తి అగుచున్నది.

ఈ నూతన లక్షణ స్వరూపమందు తేడా ఏమిటంటే, మొదటి హేతువునందు సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తిత యొక్క హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ఆధేయుతా ప్రతియోగికస్వరూప సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావ నివేశనము ఉన్నది. మరియు ప్రస్తుతం హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక ధర్మవచ్ఛిన్న ఆధేయతా నిరూపిత అధికరణత యందు సాధ్యాభావాధికరణ నిరూపిత స్వరూప సంబంధావచ్ఛిన్న వృత్తిత్వాభావ నివేశమున్నది. లక్షణమును ఇలా పరిష్కరించినచో ఉక్తదోషముకలుగదు - ఎలాగంటే 'వహ్నిమాన్ గగనాత్' అనుచోట హేతతావచ్ఛేదకీభూత సమవాయ సంబంధావచ్ఛిన్న గగనత్వావచ్ఛిన్న ఆధేయత అప్రసిద్ధియగుటచే <u>అతివ్యాప్తికలుగదు.</u> అలాగే సమవాయ సంబంధావచ్ఛిన్న గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాత్వావచ్ఛిన్నాధేయతా నిరూపిత అధికరణతయందు ద్రవ్యత్వాభావాధికరణ నిరూపిత వృత్తిత్వముండుటచే <u>అవ్యాప్తి కలుగదు.</u> అలాగే సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తితయందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వ నివేశనము లేకపోవుటచే, అదేవిధముగా

సమవాయ సంబంధావచ్ఛిన్న ద్రవ్యత్వాధి కరణతయందు సత్తాభావాధికరణ జాత్యాది నిరూపిత స్వరూప సంబంధావచ్ఛిన్న వృత్తిత యొక్క అభావముండుటచే 'సత్తావాన్ ద్రవ్యత్వాత్' అనుచోట అవ్యాప్తి కలుగబోదు.

ఇదే విధముగా 'ఘటత్వవాన్ ఘటపటోభయత్వాత్' అనుచోట కూడా అతివ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా ఘటపటోభయత్వ పర్యాప్తి సంబంధముచే కలుగువృత్తి ఉభయమాత్రవృత్తియగును. కాని పర్యాప్తిసంబంధావచ్ఛిన్న ఘటపటోభయత్వాధికరణత చేకలుగువృత్తికాదు. అందుచేత పర్యాప్తి సంబంధావచ్ఛిన్న ఘటపటోభయాత్వాధికరణత యందు ఘటత్వాభావాధికరణ పటనిరూపిత స్వరూపసంబంధావచ్ఛిన్న వృత్తితయుండును. అందుచేత పర్యాప్తి సంబంధావచ్ఛిన్న హేత్వధికరణత యందు ఘటత్వాభావాధికరణ వృత్తిత్వాభావముండదు.

ఈ ప్రస్తుతరూపములో హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న యద్ధర్మావచ్ఛిన్నాధికరణతో సామాన్యమందు సాధ్యాభావాధికరణ వృత్తిత్వాభావ నివేశనం చేయకుండా కేవలం హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న యద్ధర్మావచ్ఛిన్నాధికరణత యందు సాధ్యాభావాధికరణ వృత్తిత్వాభావము నివేశన చేసినచో 'ధూమవాన్ వహ్నేః' అనుచోట అతివ్యాప్తికలుగును. ఎందుచేతననగా హేతుతావచ్ఛేదకీభూత సంయోగసంబంధావచ్ఛిన్న వహ్నిత్వావచ్ఛిన్నాధేయతానిరూపిత పర్వతనిష్ఠ అధికరణత యందు ధూమాభావాధికరణ వృత్తిత్వాభావమున్నది, <u>కాని ఎప్పుడు</u> అటువంటి అధికరణతా సామాన్యమందు సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తిత్వాభావ నివేశనమగునో <u>అప్పుడు</u> అతివ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా అటువంటి అధికరణతా సామాన్యమునకు అంతర్గతమైన సంయోగసంబంధావచ్ఛిన్న వహ్నిత్వావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అయోగోలకనిష్ఠ అధికరణత కూడా గ్రహించనగును, మరియు దానియందు ధూమాభావాధికరణ అయోగోలక నిరూపిత వృత్తిత్వముంటున్నది. అందుచేత సంయోగసంబంధావచ్ఛిన్న వహ్నిత్వావచ్ఛిన్న అధికరణతా సామాన్యమునందు ధూమాభావాధికరణ నిరూపిత వృత్తిత్వాభావము లేకపోవుటచే అతివ్యాప్తి కలుగదు.

మాధురీమూలం - అన్యేతు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతా వచ్ఛేదకావచ్ఛిన్న స్వాధికరణతా శ్రయవృత్తియన్నిరవచ్ఛిన్నాధికరణత్వం

తదవృత్తినిరుక్త సాధ్యాభావత్వవిశిష్ట నిరూపితయద్ధోక్త సంబంధావచ్ఛిన్నాధికరణతాత్వకత్వమితి విశేషణవిశేష్య భావవ్యత్యాసే తాత్పర్యమ్, స్వపదం హేతుపరమ్, ఇత్థంచ కపిసంయోగాభావవాన్ సత్వాత్ కపిసంయోగిభిన్న గుణత్వాదిత్యాదావపి నావ్యాప్తిరిత్యా హురితి సంక్షేపః॥

ఇది ప్రథమం లక్షణం సమాప్తం।

సంపత్కరీ - ఇతర తార్కికులు ఈ లక్షణమును మరొకలా పరిష్కరించుచున్నారు. - నిరుక్త సాధ్యాభావత్వావచ్ఛిన్న నిరుక్త సంబంధావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అధికరణతాత్వము నందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతా వచ్ఛేదక ధర్మావచ్ఛిన్న స్వనిష్ఠ ఆధేయతా నిరూపిత అధికరణ తాశ్రయవృత్తి నిరవచ్ఛిన్న అధికరణతా నిరూపిత వృత్తిత్వాభాము, తనకు సాధ్యమునకు వ్యాప్తమగుచున్నది. ఇంతకుముందు కొందరు చెప్పిన దానికి దీనికి తేడా ఏమిటంటే పూర్వలక్షణమందు చెప్పబడిన విశేషణ విశేష్యభావము ఈ లక్షణమందు పరివర్తన చేయబడింది. - ఎలాగంటే <u>మొదట లకణమందు</u> - హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక ధర్మవచ్ఛిన్న ఆధేయతా నిరూపిత అధికరణత విశేష్యము, మరియు సాధ్యా భావాధికరణత సాధ్యాభావాధికరణనిరూపిత వృత్తిత్వాభావ రూప విశేషణకుక్షియందు ప్రవిష్ఠమైయున్నది. మరియు <u>ఇతరుల లకణమందు</u> నిరుక్త సాధ్యాభావత్వావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అధికరణతాత్వము విశేష్యమైనది, మరియు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతా వచ్ఛేదకావచ్ఛిన్న ఆధేయతా నిరూపిత అధికరణత తాదృశ అధికరణతా శ్రయవృత్తినిరవచ్ఛి న్నాధికరణతా నిరూపిత వృత్తిత్వాభావరూప విశేషణ కుక్షియందు పవిత్రమైయున్నది. <u>మరొక భేదమేమిటంటే</u> మొదట నిర్వచనమందు నిరవచ్ఛిన్నత్వము సాధ్యాభావాధి కరణత్వమునందు నివేశమైయున్నది. మరియు ప్రస్తుత నిర్వచనమునందు హేత్వధికరణవృత్తి అధికరణతయందు నిరవచ్ఛిన్నత్వము నివేశమైయున్నది. ఈ లక్షణమునందు లాఘవము కూడాయున్నది. ఎలాగంటే <u>పూర్వలకణమునందు</u> హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అధికరణతా సామాన్య నివేశన చేయుటచే సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్తిత్వాభావమునందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేధక ధర్మావచ్ఛిన్న ఆధేయతానిరూపిత అధికరణతాత్వ వ్యాపకత నివేశనమగుచున్నది. <u>ప్రస్తుత లకణమందు</u> ఉక్త అధికరణత, తాదృశ

అధికరణతాశ్రయవృత్తి నిరవచ్ఛిన్న అధికరణత్వ నిరూపిత వృత్తిత్వాభావము యొక్క ప్రతియోగితావచ్ఛేదక కోటియందు నివేశమైయున్నది. అందుచేత తాదృశఅధికరణతా సామాన్యము స్వతంత్రనివేశనము కాకపోవుటచే లాఘవము స్పష్టమగుచున్నది. ప్రస్తుత నిర్వచనమునందు స్వపదము హేతుపరకము. ఇలా పరిష్కరించిన సాధ్యాభావాధికరణతయందు నిరవచ్ఛిన్నత్వము నివేశము కాకపోవుటచే 'కపిసంయోగాభావవాన్ సత్త్వాత్' అలాగే 'కపిసంయోగిభిన్నం గుణత్వాత్' అనుచోట్ల కపిసంయోగరూప సాధ్యాభావముయొక్క నిరవచ్ఛిన్న అధికరణతకు అప్రసిద్ధికలుగుటచే వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తి ప్రసక్తికలుగదు ఇది కూడాపూర్వ లక్షణముకంటే ఇందున్న మరొక విశేషము.

ప్రథమ లక్షణ వాఖ్య

'సంపత్కరీ' తెలుగు వ్యాఖ్య సమాప్తం.

ద్వితీయ లక్షణం

తత్త్వచింతామణి - సాధ్యవద్భిన్న సాధ్యాభావవదవృత్తిత్వమ్ ।

మాధురీమూలం - లక్షణాంతరమాహ - సాధ్యవద్భిన్నేతి । సాధ్యవద్భిన్నోయః సాధ్యాభావవాన్ తదవృత్తిత్వమిత్యర్థః । కపిసంయోగీ ఏతద్వృక్షత్వాద్యవ్యాప్య వృత్తి సాధ్యకా వ్యాప్తివారాణాయ- సాధ్యవద్భిన్నేతి సాధ్యాభావవతో విశేషణమితి ప్రాంచః, తదసత్, సాధ్యాభావవత్ ఇత్యస్యవ్యర్థతాపత్తేః సాధ్యవదేభిన్నావృత్తిత్వం ఇత్యస్యైవ సమ్యక్తాత్।

సంపత్కరీ - ప్రథమవ్యాప్తిలక్షణము యథాశృతార్థముగా గ్రహించిన 'కపిసంయోగీ ఏతద్వృక్షత్వాత్' ఇత్యాది స్థలములందు అవ్యాప్తికలుగును. ఎందుచేతననగా కపిసంయోగాభావరూప సాధ్యాభావమునకు మూలావచ్ఛేదముచే అధికరణము ఏతద్వృక్షము కూడా అగును, అందుచేత దానియందు వృత్తి ఏతద్వృక్షత్వ హేతువునందు సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభాము ఉండదు. అందుచేత గ్రంథకారుడు వ్యాప్తికి మరొక లక్షణము చెప్పుచున్నాడు - అది - సాధ్యవద్ భిన్న సాధ్యాభావవదవృత్తిత్వం - ప్రాచీన నైయాయికులు సాధ్యవద్ భిన్నశబ్దమునకు సాధ్యాభావవత్ శబ్దముతో బాటు కర్మధారయసమాసముచేసి ఇలా చెప్పారు. సాధ్యవద్ భిన్నమైన

ఏసాధ్యాభావాధికరణము తన్నిరూపిత వృత్త్యభావము అగునో అదివ్యాప్తి లక్షణము. అదిఅంగీకరించిన 'కపిసంయోగీ ఏతద్వృక్షతాత్' అనుచోట అవ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా ఏతద్వృక్షరూప సాధ్యాభావాధికరణము సాధ్యవత్‌కంటే భిన్నముకాదు, ఎందుచేతననగా ఏతద్వృక్ష శాఖావచ్ఛేదముచే కపిసంయోగవాన్ అగుచున్నది. అందుచేత సాధ్యవద్భిన్న సాధ్యాభావాధికరణము గుణాదులే యగుచున్నవి మరియు దీనియందు ఏతద్వృక్షత్వ అవృత్తియున్నది.

మధురానాథుడు దీనిని అసంగతమనుచున్నాడు. సాధ్యవద్భిన్నమునకు సాధ్యాభావవద్ విశేషణము అంగీకరించినచో సాధ్యాభావవత్‌అను నివేశనమే వ్యర్థమగును. ఎందుచేతననగా సాధ్యవద్ భిన్ననిరూపిత వృత్తిత్వ సామాన్యాభావము అనులఘులక్షణము సమీచీనమగును.

'సాధ్యవద్భిన్న సాధ్యాభావవ దవృత్తిత్వం' అనులక్షణమందు సాధ్యాభావమను అంశము వ్యర్థము, ఎందుచేతననగా తాదాత్మ్యసంబంధముచే సాధ్యవద్భిన్న విశిష్టము ఏధర్మిఅగునో తన్నిరూపిత వృత్త్యభావము అను లక్షణము సమీచీనమగును. ఇలా వ్యాఖ్యానించిన సాధ్యవద్భిన్న సాధ్యాభావవద్వృత్తిత్వత్వము సంబంధముచే సాధ్యవద్భిన్నవిశిష్టము ఏధర్మిఅగునో తన్నిరూపిత వృత్త్యభావము అను లక్షణము సమీచీనమగును. ఇలా వ్యాఖ్యానించిన సాధ్యవద్భిన్న సాధ్యాభావవద్ వృత్తిత్వత్వము తాదాత్మ్య సంబంధముచే సాధ్యవద్భిన్న విశిష్టధర్మి - వృత్త్యి భావత్వ రూపమైన స్వసమానాధికరణము అలాగే స్వేతరభేదరూప ప్రకృత సాధ్యమునకు వ్యాప్యతావచ్ఛేదకము అలాగే స్వాపేక్షయా లఘుభూత ధర్మాంతరము, దానిచే ఘటితమగుటచే వ్యర్థ విశేషణఘటిత మగుచున్నది. ఎందుచేతననగా సాధ్యవద్ భిన్న సాధ్యాభావవదవృత్తిత్వమునకు అర్థము - సాధ్యవద్ భిన్న నిష్ఠ తాదాత్మ్య సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతాభిన్న, సాధ్యాభావనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకత్వా నిరూపిత, నిరుపితత్వ సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతా భిన్న, వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకతా భిన్న అవచ్ఛేదకత్వానిరూపిత ప్రతియోగితాకాభావము, మరియు ఈఅభావము తాదాత్మ్య సంబంధముచే సాధ్యవద్భిన్న విశిష్టమగు ఏ ధర్మియో తన్నిరూపిత వృత్త్యభావము కూడా అగుచున్నది.

ఈ గ్రంధాంశము యధాశృతార్థముగా గ్రహించిన సంగతికుదరదు. ఎందుచేతననగా సాధ్యవద్ భిన్న అవృత్తిత్వమునకు అర్థము సాధ్యవద్ భేదనిష్ఠ అవచ్ఛేదకతా నిరూపిత సాధ్యవద్ భిన్ననిష్ఠ నిరూపితత్వ సంబంధావచ్ఛిన్న

అవచ్ఛేదకతా నిరూపిత వృత్తినిష్ఠ ప్రతియోగితాకాభావము. ఈ అభావము సాధ్యవద్ భిన్ననిష్ఠ తాదాత్మ్య సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతాభిన్న సాధ్యాభావనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకత్వా నిరూపిత నిరూపితత్వ సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతానిరూపిత వృత్తి నిష్ఠ ప్రతియోగితాకా భావరూపముకాలేదు. ఎందుచేతననగా సాధ్యవద్‌భిన్న నిష్ఠ తాదాత్మ్య సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతాభిన్నము అలాగే సాధ్యాభావ నిష్ఠ అవచ్ఛేదకతా భిన్న అవచ్ఛేదకత అగును సాధ్యవదభేద నిష్ఠ స్వరూప సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకత దానిచే సాధ్యవద భిన్న వృత్తిత్వా భావమునకు సాధ్యవద్ భిన్ననిష్ఠ నిరూపితత్వ సంబంధావచ్ఛిన్నా ప్రతియోగితావచ్ఛేదకత నిరూపితమే యగుచున్నది, అనిరూపితముకాదు. అందుచేత సాధ్యవద్‌భిన్న సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావమును పక్షముచేసి ఎప్పుడు స్వేతరభేదము యొక్క అనుమానమగునో, అప్పుడు సాధ్యవద్‌భిన్న నిరూపిత వృత్త్యభావమందు స్వేతరభేదరూప సాధ్యము ఉండకపోవుటచే సాధ్యవద్‌భిన్న వృత్త్యభావత్వము స్వేతర భేదరూప సాధ్యాభావమునకు వ్యాపకతావచ్ఛేదకము కాబోదు. అలాగే సాధ్యవద్‌భిన్న సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావత్వమునకు సామానాధికరణ్యము కూడా కాబోదు. అందుచేత సాధ్యవద్‌భిన్న నిరూపిత వృత్త్యభావత్వమును గ్రహించి సాధ్యవద్‌భిన్న సాధ్యాభావ వన్నిరూపిత వృత్త్య భావత్వమునందు స్వసమానాధికరణ ప్రకృత సాధ్యవ్యాప్యతా వచ్ఛేదక లఘుభూత ధర్మాంతర ఘటితత్వరూప వ్యర్థవిశేషణము ఘటితత్వముకాలేదు.

మాధురీమూలం - నవ్యాస్తు సాధ్యవద్‌భిన్నే సాధ్యాభావః, సాధ్యవద్‌భిన్న సాధ్యాభావః, తద్వదవృత్తిత్వమితి సప్తమీ తత్పురుషోత్తరం మతుప్‌ప్రత్యయః। తథా చ సాధ్యవద్ భిన్నవృత్తిర్యః సాధ్యాభావస్తద్వదవృత్తిత్వమిత్యర్థః। ఏవంచ సాధ్యవద్‌భిన్నవృత్తిత్యనుక్తౌ సంయోగో ద్రవ్యత్వాదిత్యాదావవ్యాప్తిః। సంయోగాభావవతి ద్రవ్యే ద్రవ్యత్వస్యవృత్తేః, తదుపాదానే చ సంయోగవద్ భిన్నవృత్తిః, సంయోగాభావో గుణాదివృత్తిః, సంయోగాభావేవ అధికరణభేదేన అభావభేదాత్, తదవృత్తిత్వాన్నా వ్యాప్తిః।

సంపత్కరీ - మధురానాథుడు ప్రాచీనుల వాఖ్యను అసంగతమనుచూ నవ్యనైయాయికుల వ్యాఖ్యప్రస్తావించుచున్నాడు. 'సాధ్యవద్‌భిన్నశబ్దమునకు సాధ్యాభావవత్‌తో బాటు కర్మధారయము కాదు, కాని సాధ్యాభావ శబ్దముతోబాటు 'సాధ్యవద్‌భిన్నే సాధ్యాభావః' అను సప్తమీ తత్పురుష, మరియు దానికి ఉత్తరము

'మతుప్' చేయాలి అందుచేత లక్షణవాక్యము ఇట్లు సిద్ధించును 'సాధ్యవద్భిన్నవృత్తి ఏసాధ్యాభావమున్నదో తదధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావము.

ఈ లక్షణములో సాధ్యాభావమందు సాధ్యవద్భిన్న వృత్తిత్వమును నివేశించక కేవలము సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావమును అంగీకరించిన 'సంయోగీద్రవ్యత్వాత్' అనుచోట ద్రవ్యత్వమందు సంయోగ నిరూపిత వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా నవ్యనైయాయికుల మతరీత్యా ద్రవ్యమందు సంయోగ సామాన్యాభావముండును అందుచేత సంయోగ సామాన్యాభావరూప సాధ్యాభావమునకు అధికరణమైన ద్రవ్యమందు ద్రవ్యత్వము యొక్క వృత్తి ఉండుటవలన అవ్యాప్తి సుస్పష్టము. కాని సాధ్యాభావమందు సాధ్యవద్ భిన్నవృత్తిత్వమే నివేశన చేసిన ఈ దోషముండదు, ఎందుచేతననగా సంయోగవద్ భిన్నవృత్తి సంయోగాభావము గుణాదివృత్తి సంయోగాభావమే అగును మరియు అధికరణభేదముచే అభావభేదమగుటచే ద్రవ్యమందు ఉండక గుణాదులందే ఉండును, మరియు ద్రవ్యత్వము దానియందు అవృత్తియగుచున్నది. అందుచేత అవ్యాప్తి కలుగదు.

మాధురీమూలం - న చ తథాపి సాధ్యవద్భిన్నావృత్తిత్వమేవాస్తులక్షణం *కిం సాధ్యాభావవద్ ఇత్యనేన ఇతివాచ్యమ్ । యథోక్తలక్షణే తస్యఅప్రవేశేన వైయర్థ్యాభావాత్ తస్యాపి లక్షణాంతరత్వాత్।*

సంపత్కరీ - సాధ్యవద్ భిన్నవృత్తిత్వమునే లక్షణముగా అంగీకరించిన, దానియందు సాధ్యాభావవత్ అనునది నివేశనచేయరాదు, ఎందుచేతననగా సాధ్యవద్భిన్నావృత్తిత్వం అని కేవలం అంత్రమాత్రమునే చెప్పుటచే లక్షణము నిర్దోషమై సాధ్యాభావవద్ అను అంశము వ్యర్థమగును. కాని ఇది సరికాదు. ఎందుచేతననగా సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావము అను యథోక్త లక్షణమందు సాధ్యవద్ భిన్నావృత్తిత్వరూప లక్షణముయొక్క ప్రవేశము లేనిచో సాధ్యాభావవత్ అను అంశము వ్యర్థముకాదు కాని సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావ వదవృత్తిత్వమూ మరియు సాధ్యవద్ భిన్నావృత్తిత్వమూ ఈ రెండూ భిన్న భిన్న స్వతంత్ర లక్షణములగును.

స్వసమానాధికరణ ప్రకృత సాధ్యవ్యాప్యతావచ్ఛేదక లఘుభూత ధర్మాంతరముచే ఘటితమగుచున్నది, అదే వ్యర్థవిశేణ ఘటితమగుచున్నది -

ఎలాగంటే వహ్నిసాధ్యక అనుమానము కొరకు నీలధూమత్వరూపముచే ధూమరూపహేతువునకు 'పర్వతోవహ్నిమాన్‌నీలధూమాత్' అను ప్రయోగముచేసిన నీలధూమత్వము వ్యర్థ విశేషణ ఘటితమగుచున్నది, ఎందుచేతననగా నీలధూమత్వ స్వసమానాధికరణము అలాగే వహ్నికి వ్యాప్యతావచ్ఛేదక ధూమత్వరూప లఘుధర్మాంతరముచే ఘటితమగుచున్నది. ప్రకృతమందు సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావవదవృత్తిత్వమును వ్యాప్తి లక్షణముగా అంగీకరించిన అది వ్యర్థ విశేషణఘటితమని చెప్పుటకు వీలులేదు, ఎందుచేతననగా సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావవన్నిరూపిత వృత్త్య భావమునకు తాదాత్మ్య సంబంధముచే హేతువుచేసి స్వేతరభేదమును అనుమానముచేసినచో అప్పుడు సాధ్యవద్‌భిన్నవృత్తి సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావము ఉక్తలక్షణానుసారముగా వ్యర్థ విశేషణ ఘటితముకాదు. ఎందుచేతననగా సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావవన్ని రూపిత వృత్త్యభావత్వ స్వసమానాధికరణము మరియు స్వేతరభేదరూప సాధ్యముయొక్క వ్యాప్యతకు అవచ్ఛేదకము అలాగే స్వాపేక్షయాలఘు భూత ధర్మాంతరమేచే ఘటితముకాదు, ఎందుచేతననగా సాధ్యవద్‌భిన్న వృత్తిసాధ్యాభావ వన్నిరూపిత వృత్త్య భావము ప్రతియోగితావచ్ఛేదక కోటియందు సాధ్యాభావమును ప్రవేశము చేయుటచే మరియు సాధ్యవద్‌భిన్న నిరూపిత వృత్త్యభావము ప్రతియోగితావచ్ఛేదకము కోటియందు సాధ్యాభావమును ప్రవేశము చేయకపోవుటచే రెండు అభావములూ వరస్పరమందు భిన్నములగును. అందుచేత సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావత్వము యొక్క సామానాధికరణ్యము సాధ్యవద్ భిన్న నిరూపిత వృత్త్యభావ త్వమునందులేదు, దానితోబాటు 'సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావరూప' పక్షమందు స్వేతరభేద అనుమానము చేసిన, ఉక్త అభావపరక స్వ శబ్దముచే సాధ్యవద్ భిన్ననిరూపిత వృత్త్యభావము గ్రహించకపోవుటచే ఆ అభావము స్వేతరమే అగును. అందుచేత ఉక్త అభావత్వము స్వేతర భేదరూప సాధ్యమునకు వ్యాప్యతావచ్ఛేదకము కూడాకాదు. అలాగే సాధ్యవద్‌భిన్న వృత్తి సాధ్యభావవన్నిరూపిత వృత్త్యభావత్వ సాధ్యవద్‌భిన్న వృత్త్యభావత్వత్వముచే ఘటితము కూడా కాదు. అందుచేత సాధ్యాభావశబ్దముతోబాటు సాధ్యవద్‌భిన్న శబ్దమునకు తత్పురుష సమాసము అంగీకరించి లక్షణవ్యాఖ్య చేసిన, దానియందు సాధ్యవద్‌భిన్న వృత్త్యభావత్వము గ్రహించి స్వసమానాధికరణ, ప్రకృతి సాధ్యవ్యాప్యతా వచ్ఛేదక లఘుభూత ధర్మాంతర ఘటితత్వరూప వ్యర్థ విశేషణ ఘటితత్వము తొలగును.

మాధురీమూలం - న చ తథాపి సాధ్యవద్ భిన్నవృత్తిర్యన్తద వృత్తిత్వమేవాస్తు కిం సాధ్యాభావ పదేన ఇతి వాచ్యమ్, తాదృశ ద్రవ్యత్వాదిమత్ వృత్తిత్వాత్ అసంభవాపత్తేః సాధ్యాభావేత్యత్ర సాధ్యపదమప్యతఏవ, ద్రవ్యత్వాదేరపి ద్రవ్యత్వాభావాభావత్వాత్ భావరూపాభావస్య చ అధికరణభేదేన భేదాభావాత్ ।

సంపత్కరీ - సాధ్యాభావపదము నిరుపయోగమనినచో, ఎందుకనకగా సాధ్యవద్ భిన్నమందు వృత్తి 'తద్వన్నిరూపిత వృత్తిసామాన్యాభావము' వ్యాప్తి లక్షణముగా అంగీకరించిన <u>ఏదోషమూ ఉండదు,</u> ఎందుచేతననగా సాధ్యవద్ భిన్నమందు వృత్తి ఏదైనా తద్వాన్ సాధ్యవద్భిన్నమే అగును మరియు దానియందు హేతువు అవృత్తియగును, <u>కాని ఇదిసరికాదు</u> ఎందుచేతననగా సాధ్యాభావము నివేశన చేయనిచో సాధ్యవద్ భిన్నమందు వృత్తి ద్రవ్యత్వాదులకు ఆశ్రయమైన పర్వతాదులందు ధూమాదిహేతువు యొక్క వృత్తివుండటచే వహ్నిమాన్ధూమాత్ ఇత్యాది అన్ని స్థలములందూ వ్యాప్తి లక్షణము అసంభవమగును. కేవలం సాధ్యపదము తీసివేసి సాధ్యవద్ భిన్నవృత్తి ఏ అభావతద్వన్నిరూపిత వృత్తి సామాన్యాభావమును కూడా లక్షణముగా అంగీకరించలేము, ఎందుచేతననగా ద్రవ్యత్వాదులు కూడా ద్రవ్యత్వాభావా భావరూపమగుచున్నవి మరియు భావరూప అభావము అధికరణభేదముచే భిన్నముకాదు, అందుచేత సాధ్యవద్ భిన్నవృత్తి అభావశబ్దముచే ద్రవ్యత్వాది గ్రహించి 'వహ్నిమాన్ధూమాత్' ఇత్యాదిస్థలములందు ఉక్తదోషము యథాప్రకారముగానే యున్నది. అందుచేతనే సాధ్యాభావము నివేశన చేసి సాధ్యవద్ భిన్నవృత్తి సాధ్యాభావవన్ని రూపిత వృత్త్య భావముచే వ్యాప్తిలక్షణముగా అంగీకరించాలి.

మాధురీమూలం - నను తథాపి ఘటాకాశసంయోగ - 'ఘటత్వాన్యతరాభావవాన్ గగనత్వాదిత్యాదౌ ఘటానధికరణ దేశావచ్ఛేదేన ఘటాకాశ సంయోగాభావస్య గగనే సత్వాత్ సద్ధేతుయా అవ్యాప్తిః, సాధ్యవద్భిన్నేఘటే వర్తమానస్య సాధ్యాభావస్య ఘటాకాశ సంయోగరూపస్య గగనే2పి సత్వాత్ తత్రచ హేతోర్వృత్తేఃనచ సాధ్యవద్ భిన్నవృత్తిత్వ విశిష్ఠ సాధ్యాభావావత్వం వివక్షితమితి వ్యాచ్యమ్. సాధ్యాభావపదవైయర్థ్యాపతేః సాధ్యవద్భిన్నవృత్తిత్వ విశిష్ఠవదవృత్తిత్వ స్యైవసమ్యక్త్వాదితిచేత్, న ; అభావాభావస్యా తిరిక్తత్వమ తేనైతల్లక్షణకరణాత్, తదా చ అధికరణభేదేన అభావభేదాత్ సాధ్యవద్ భిన్నే ఘటేవర్తమానస్య సాధ్యాభావస్య ప్రతియోగి వ్యధికరణస్య ప్రతియోగిమతి గగనే2సత్వాత్ అవ్యాప్తేరభావాత్ ।

సంపత్కరీ - లక్షణమందు సాధ్యాభావము నివేశనము చేసిననూ దోషముక్తముకాదు, ఎందుచేతననగా "ఘటత్వ మరియు ఘటాకాశ సంయోగము ఏతదన్యతరాభావ సాధ్యక స్థలములో గగనత్వహేతువు"నందు అవ్యాప్తి కలుగును. <u>ఎందుచేతననగా</u> గగనమందు ఘటాకాశ సంయోగము ఘటాధికరణ భూతలాది దేశరూప అవచ్ఛేదకము ద్వారానే ఉంటున్నది; మరియు ఘటానాధికరణ దేశరూప అవచ్ఛేదకము ద్వారా ఆకాశమందు ఘటాకాశ సంయోగము యొక్క అభావముంటున్నది. అందుచేత ఉక్త సాధ్యక స్థలమందు అకాశత్వము సద్ధేతువగుచున్నది, అది సాధ్యవద్ భిన్నఘటమునందున్న ఘటాకాశ సంయోగరూప సాధ్యాభావము యొక్క అధికరణము ఆకాశమందున్నది. దీనికి సమాధానముగా లక్షణమందు సాధ్యవద్భిన్నవృత్తి సాధ్యాభావము నివేశనము సాధ్యవద్ భిన్నవృత్తిత్వ విశిష్ఠ సాధ్యాభావత్వ రూపవముచే చేసి సాధ్యవద్భిన్న వృత్తిత్వ విశిష్ఠ సాధ్యాభావవన్నిరూపిత వృత్త్యభావమును లక్షణముగా అంగీకరించిన ఉక్తదోషము ఉండదు. ఎందుచేతననగా తన్నిరూపిత వృత్తిత్వ విశిష్ఠమునకు ఆశ్రయముఅదే అగును, ఈ నియమానుసారము సాధ్యవధ్భిన్న ఘటవృత్తిత్వ విశిష్ట ఘటాకాశ సంయోగరూప సాధ్యాభావమునకు అధికరణము ఘటమే అగును తన్నిరూపిత వృత్త్యభావము ఆకాశత్వమునందున్నది, అయితే ఇది సరికాదు ఎందుచేతననగా సాధ్యవద్భిన్న వృత్తిత్వమును విశేషణముగా ప్రవేశింపచేసిన సాధ్యవద్ భిన్నవృత్తిత్వ విశిష్ట వన్నిరూపిత వృత్త్యభావము అనుటచేతనే ఏదోషమూ ఉండపోవుటచే సాధ్యాభావ పదము వ్యర్థమగును.

మాధురీమూలం - న చైవం సాధ్యాభావేత్యత్ర సాధ్యపదవైయర్థ్యమ్ అభావాభావస్యాతి రిక్తత్వేన ద్రవ్యత్వాదే రభాసత్వా భావాత్ సాధ్యవద్ భిన్నవృత్తి ఘటాభావాదేస్తు హేతుమతి అసత్త్వాత్ అధికరణభేదేన అభావభేదాదితి వాచ్యమ్ । యత్రప్రతియోగి సమానాధికరణత్వ - ప్రతియోగివ్యధికరణత్వ లక్షణవిరుద్ధ ధర్మాధ్యాసస్తత్రైవ అధికరణభేదేన అభావ బేధాభ్యుపగమో న తు సర్వత్ర, తథా చ సాధ్యవద్భిన్న వృత్తి ఘటాభావాదేర్హేతు మత్యపి సత్త్వాత్ అసంభవారణాయ సాధ్యపదోపాదానాత్ ।

సంపత్కరీ - ఈ లక్షణము అభావాభావమును అతిరిక్తముగా భావించి చెప్పబడినది మరియు అభావము అధికరణ భేదముచే భిన్నమగుచున్నది. అందుచేత ఉక్తస్థలమందు అవ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా సాధ్యవద్భిన్న ఘటమందున్న ఏఅభావాత్మక సాధ్యాభావమున్నదో అది ఘటమందు ప్రతియోగి

వ్యధికరణము, ఎందుచేతనంటే సాధ్యాభావము యొక్క ప్రతియోగి ఉక్త సాధ్య ఘటమందు ఘటత్వము మరియు ఘటాకాశ సంయోగము వీటి అన్యతర ముండుటచే ఘటమందు ఉండుటలేదు. అందుచేట ఘటము మరియు ఆకాశమూనందుండు సాధ్యాభావము ఒకటి కాలేదు, సాధ్యవద్భిన్న ఘటమందువృత్తి సాధ్యాభావము యొక్క అధికరణము ఆకాశము కాలేదు. కాని ఘటము కావచ్చును మరియు దాని యందు గగనత్వ అవృత్తియున్నది. అందుచేత గగనత్వమందు ఉక్తసాధ్యముయొక్క వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి అసంభవమగుచున్నది.

ఉక్త లక్షణమందు సాధ్యాభావ అంశమునందు సాధ్యము యొక్క నివేశనము వ్యర్థము, ఎందుచేతననగా సాధ్యవద్భిన్నవృత్తి అభావశబ్దముచే ద్రవ్యత్వాది గ్రహించి ప్రసక్తమగు అసంభవ వారణార్థమే దాని నివేశనమగుచున్నది; కాని అభావాభావము అతిరిక్తమైనచో ద్రవ్యత్వాదియందు అభావత్వము ఉండకపోవుటచే సాధ్యవద్భిన్న వృత్తి అభావశబ్దముచే ఘటాభావాదినే గ్రహిచును అమరియు అది అధికరణభేదముచే అభావ భేదమగుటచే హేత్వధికరణమందు ఉండదు, అందుచేత సాధ్యవద్ భిన్నవృత్తి ఘటాభావాదుల యొక్క అధికరణమైన జలహ్రదాదులందు ధూమాదిహేతు అవృత్తిచే ఉక్తదోషము కలుగకపోవుటచే సాధ్యాంశవైయర్థ్యము అపరిహార్యమగుచున్నది; కాని ఇది సరికాదు, ఎందుచేతననగా వీటి అధికరణములందున్న అభావమునందు ప్రతియోగి సమానాధికరణత్వ మరియు ప్రతియోగి వ్యధికరణత్వరూపము విరుద్ధ దర్మము యొక్క ఆపత్తి కలుగుచున్నది. ఆ అధికరణములందున్న అభావము అధికరణ భేదముచే భిన్నమగుచున్నది, అంతేగాక అన్ని అధికరణములందునూ ఘటాభావాది అభావములకు సాధ్యాధికరణమైన పర్వతాదులందు మరియు సాధ్యవద్భిన్న జలహ్రదాదులందు ఒకటిగానే భావించిన దానియందు ప్రతియోగి సమానాధికరణత్వ మరియు ప్రతియోగి వ్యధికరణత్వరూప ధర్మ ప్రసక్తి కలుగుటలేదు, ఎందుచేతననగా ఆ రెండుచోట్లా ఘటాభావ ప్రతియోగి వ్యధికరణమే యున్నది. అందుచేత సాధ్యవద్భిన్న జలహ్రదాదులందున్న ఘటాభావాదియొక్క అధికరణమైన పర్వతాదియందు ధూమాదిహేతు వుండుటచే వ్యాప్తిలక్షణమందు అసంభవదోషము కలుగును. దాని నివారణకు అభావాంశమందు సాధ్యనివేశనము ఆవశ్యమగుచున్నది.

మాధురీమూలం - యద్వా ఘటాకాశ సంయోగ - ఘటత్వాన్యతరాభావాభావోఽతిరిక్త ఏవ ఘటాకాశ సంయోగాదినామననుగతతయాతథాత్వస్య వక్తుమశక్యత్వాత్ । ఘటత్వద్రవ్యత్వా ద్యభావాభావస్తు నాతిరిక్తః, ఘటత్వద్రవ్యత్వాదీనామ వ్యనుగతత్వాత్, తథా చ ద్రవ్యత్వాదికమాదాయాసంభవవారణాయైవ సాధ్యపదమితి ప్రాహురిత్యాస్తాం విస్తరః॥

॥ ఇతి ద్వితీయ లక్షణం సమాప్తం ॥

సంపత్కరీ - లేదా ఇలా చెప్పుట అధిక ఉచితమగును, ఘటత్వము మరియు ఘటాకాశ సంయోగము వీటి అన్యతరాభావము యొక్క అభావము కూడా అతిరిక్తమే అగుచున్నది, ఎందుచేతననగా ఘటత్వము మరియు ఘటాకాశ సంయోగము వీటి అన్యతర రూపము అంగీకరించిన ఘటాకాశము యొక్క అనుగత సంయోగస్వరూపము కూడా అంగీకరించవలసివచ్చును. అందుచేత దానిని ప్రతియోగిస్వరూపము అంగీకరించుటలో గౌరవమున్నది, కాని ఘటత్వ, ద్రవ్యత్వాదులు అనుగతమగుటచే ఘటత్వద్రవ్యత్వాదులకు అభావాభావములకు ఘటత్వ ద్రవ్యత్వాదులంగీకరించుటలో లాఘవమున్నది. అందుచేత అభావాంశమందు సాధ్యాంశము నివేశనం చేయనిచో సాధ్యవద్ భిన్నవృత్తి అభావశబ్దముచే ద్రవ్యత్వాలు గ్రహించుటచే సాధ్యవద్ భిన్నవృత్తి అభావము యొక్క అధికరణమందు హేతువృత్తి యుండుటచే వ్యాప్తిలక్షణమందు అసంభవదోషము ప్రసక్తమగును, అందుచేత దానిని నివారించుటకు అభావాంశమందు సాధ్యాంశనివేశనము ఆవశ్యకమగుచున్నది.

ఈ లక్షణము గూర్చి ఇంతకంటే ఆలోచించుట అనవసరమగుచున్నది.

॥ ద్వితీయ లక్షణవ్యాఖ్యానం సమాప్తం ॥

తృతీయలక్షణం

సాధ్యవత్ ప్రతియోగికాన్యోన్యాభావాసామానాధికరణ్యమ్ ।

మాధురీమూలం - సాధ్యవత్ ప్రతియోగికాన్యోన్యాభావేతి । హేతౌ సాధ్యవత్ ప్రతియోగి కాన్యోన్యాభావాధికరణవృత్తిత్వా భావ ఇత్యర్థః ।

అన్యోన్యాభావశ్చ ప్రతియోగ్యవృత్తి త్వేన విశేషణీయం :, తేన సాధ్యవతో వ్యాసజ్యవృత్తి ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాకా న్యోన్యాభావవతి హేతోర్వృత్తావపి నా2సంభవః।

సంపత్కరీ - సాధ్యవద్ప్రతియోగిక అన్యోన్యాభావముయొక్క అధికరణమందు అవృత్తిత్వం - ఎలాగంటే 'వహ్నిమాన్ధూమాత్' అను స్థలమందు సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమున్నది 'వహ్నిమాన్ న' అను ప్రతీతి సిద్ధ అన్యోన్యాభావము - వహ్నిమద్ భేదము దాని అధికరణము జలహ్రదాదులందు ధూమావృత్తిచే ధూమము వహ్నికి వ్యాప్యమగుచున్నది.

ఈ లక్షణమందు సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమందు స్వప్రతియోగ్య వృత్తిత్వ నివేశనము ఆవశ్యకమగుచున్నది, లేనిచో సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావ శబ్దముచే 'వహ్నిమత్ ఘటోభయంన' అను ప్రతీతిసిద్ధ వహ్నిమత్ ఘటనిష్ఠ ఉభయత్వరూప వ్యాసజ్య వృత్తి ధర్మావచ్ఛిన్న ప్రతియోగితా అన్యోన్యాభావము కూడా గ్రహించవలసి వచ్చును. మరియు దాని అధికరణమైన పర్వతాదులందు ధూమవృత్తియున్నది. అందుచేత ఉక్తరీత్యా సర్వత్రా సద్ధేతువునందు ఉక్తవ్యాప్తి లక్షణము అసంభవ గ్రస్తమగును. సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమందు స్వప్రతియోగ్యవృత్తిత్వమునివేశన చేయుటచే 'వహ్నిమత్ ఘటోభయం న। అను ప్రతీతి సిద్ధ అన్యోన్యాభావము గ్రహించబడదు, ఎందుచేతననగా ఆ అన్యోన్యాభావము తన ప్రతియోగి వహ్నిమత్ మరియు ఘటమందుండుటచే స్వప్రతియోగ్యవృత్తికాదు.

మాధురీమూలం - నను ఏవమపి నానాధికరణ సాధ్యకే వహ్నిమాన్ ధూమాదిత్యాదౌ సాధ్యాధికరణీ భూత తత్తద్ వ్యక్తిత్వావచ్ఛిన్న ప్రతియోగికాన్యోన్యాభావవతి హేతోః వృత్తే రవ్యాప్తి :దుర్వారా ఇతి ప్రతియోగ్యవృత్తిత్వమ పహాయ సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాకాన్యోన్యాభావ వివక్షణే తు పంచమేన సహపౌనరుక్త్యమితిచేత్, న, వక్ష్యమాణ కేవలాన్వయ్య వ్యాప్తివదస్యాపి అత్రదోషత్వాత్।

సంపత్కరీ - సాధ్యవత్ప్రతియోగిక అన్యోన్యాభావమందు స్వప్రతియోగ్య వృత్తిత్వమును నివేశనచేసినప్పటికీ అనేక అధికరణములందున్న వహ్న్యాదిరూప సాధ్యమునకు ధూమాది హేతువుచే అనుమానము చేసిన ధూమాది హేతువునందు

వహ్న్యాదినిరూపిత వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి కలుగును ఎందుచేతననగా స్వప్రతియోగియందు అవృత్తి సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావ శబ్దముచే వహ్నియొక్క తత్తదధికరణం యొక్క అయావ్యక్తిత్వావచ్ఛిన్న ప్రతియోగితా భేదము కూడా గ్రహించవచ్చును. మరియు దాని అధికరణమైన అన్యసాధ్యాధికరణమందు ధూమమున్నది, మరియు ఈ దోషపరిహారార్థము సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమందు స్వప్రతియోగ్యవృత్తిత్వమును విడచి సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావము ప్రవేశింపచేసిన తత్తద్ వ్యక్తిత్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావము గ్రహింపకపోవుటచే వహ్నిసాధ్యక ధూమహేతువు నందు అవ్యాప్తి పరిహారమగును, కాని ఈ లక్షణము పంచమ లక్షణముతో పునరుక్తమగును, ఎందుచేతననగా పంచమలక్షణమందు కూడా సాధ్యవత్త్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావమే నివేశమైయున్నది - కాని ఇది సరికాదు, ఎందుచేతననగా ప్రకృతలక్షణమందు స్వప్రతియోగ్యవృత్తి సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావ నివేశమేయున్నది. అందుచేత పంచమ లక్షణముచే దీనికి పునరుక్తి కలుగదు, కాని 'వహ్నిమాన్ తత్తద్ వ్యక్తిత్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావము గ్రహించి ఏ అవ్యాప్తి దోషము ప్రదర్శితమైనదో దానిచే ఈ లక్షణము దోషగ్రస్తమని చెప్పుట లక్షణకారునికి అపకర్ష సూచకము కాబోదు, ఎందుచేతననగా <u>ఏవిధముగా</u> ఇతర వ్యాప్తి లక్షణమందు కేవలాన్వయిసాధ్యక సద్ధేతువునందు అవ్యాప్తి దోషము లక్షణకారునికి అభిమతమో <u>అదేవిధముగా</u> ప్రకృత లక్షణమందు ఉక్తదోషము కూడా లక్షణకారుని అంగీకార్యమే.

మాధురీమూలం - న చ తథాపి సాధ్యవత్ ప్రతియోగి కాన్యోన్యాభావమాత్రస్యైవ ఏతల్లక్షణ ఘటకత్వే వక్ష్యమాణ కేవలాన్వయ్య వ్యాప్తిరత్రాసంగతా, కేవలాన్వయి సాధ్యకే2పి సాధ్యాధికరణీభూత తత్తద్ వ్యక్తిత్వావచ్ఛిన్న ప్రతియోగితా కాన్యోన్యాభావస్య ప్రసిద్ధత్వాదితి వాచ్యమ్ । తత్రాపి తాదృశాన్యోన్యాభావస్య ప్రసిద్ధత్వేపి తద్వతి హేతోర్ వృత్తేరేవ అవ్యాప్తేః దుర్వారత్వాత్ ।

సంపత్కరీ - ముందుచెప్పినట్లుగా వహ్నిసాధ్యక ధూమహేతువునందు అవ్యాప్తి దోషము అంగీకరించిననూ ప్రకృతలక్షణమందు ఒక దోషము అపరిహార్యమగుచున్నది మరియు గ్రంథకారునిచే అన్నిలక్షణములందూ కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు అవ్యాప్తి చెప్పబడినది కాని అది ప్రకృత లక్షణమందు అసంగతము, ఎందుచేతననగా ప్రకృత లక్షణమునందు <u>ఎప్పుడు</u>

సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమే నివేశమైనదో అప్పుడు కేవలాన్వయి సాధ్యక సద్ధేతువు స్థలమందు సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమునకు అప్రసిద్ధికలుగదు. ఎందుచేతననగా సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావ శబ్దముచే వాచ్యత్వాది కేవలాన్వయి సాధ్యమునకు ఏ తత్తదధికరణమున్నదో దానికి తత్తత్ వ్యక్తిత్వా వచ్ఛిన్న ప్రతియోగితాక భేదము గృహీతము కావలసివచ్చును. కాని ఇది సరికాదు ఎందుచేతననగా గ్రంథకారునిచేత కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు అవ్యాప్తి చెప్పబడినది కాని అన్ని లక్షణములందూ అవ్యాప్తి ఒకే ప్రకారంగా ఉంటుందని చెప్పబడలేదు. అందుచేత ఏ ఏ లక్షణములందు సాధ్యసామాన్యాభావము లేదా సాధ్యవత్ సామాన్యముయొక్క అన్యోన్యాభావమునకు ప్రవేశమున్నదో ఆయా లక్షణములందు తత్తదభావముయొక్క అప్రసిద్ధి కలుగుటచే కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు అవ్యాప్తి కలుగును, కాని ప్రకృతలక్షణమునందు అప్రసిద్ధి వలన అవ్యాప్తి కలుగుటలేదు, అయితే తత్తద్వ్యక్తి భేదస్వరూప సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావము యొక్క అధికరణము ఇతర వ్యక్తులందు హేతువుండుటచే హేతువునందు సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్తిత్వాభావము సంభవము కాకపోవుటచే అవ్యాప్తి కలుగును.

సంపత్కరీ - ఇలా కూడా చెప్పవచ్చు - సాధ్యవత్ప్రతియోగిక అన్యోన్యాభావ శబ్దముచే సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావమే వివక్షితమగుచున్నది. అందుచేత 'వహ్నిమాన్ ధూమాత్' అనుచోట సాధ్యాధికరణ తత్తద్ వ్యక్తిత్వావచ్ఛిన్న ప్రతియోగితాక భేదము తీసుకొని అవ్యాప్తికలుగుటలేదు, మరియు పంచమ లక్షణముతో పాటు ప్రకృత లక్షణము అభేదములేకపోవుటచే పునరుక్తి కూడా కలుగదు. ఎట్లనగా 'సాధ్యవదన్యావృత్తి త్వమ్' అను పంచమ లక్షణమందు - సాధ్యవదన్యము, సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావవత్వ రూపముచేతనే ప్రవేశమగుచున్నది. కాని సాధ్యత్వ ప్రతియోగిక అన్యోన్యాభావాసామానాధికరణ్య రూప ప్రకృతి లక్షణమందు, సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావాధికరణము, సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావ నిరూపిత అధికరణత్వ రూపముచే ప్రవేశమగుచున్నది.

ఈ ప్రకారము ప్రకృతలక్షణమునందు అధికరణత్వ ప్రవేశము, పంచమ లక్షణమందు అధికరణత్వ ప్రవేశము లేకుండగను ఉండుటచే భేదము స్పష్టముగా యున్నది. ప్రకృత లక్షణమునందు కూడా సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యా

భావాధికరణము యొుక్క సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావరూపముచే నివేశనచేసినచో ఏదోషమూ ఉండదు, అందుచేత ప్రకృత లక్షణమునందు అధికరణత్వనివేశము వ్యర్థమగుటచే ప్రకృత లక్షణము వ్యర్థవిశేషణ ఘటితమగుచున్నది. కాని ఇది సరికాదు, ఎందుచేతననగా <u>అధికరణత్వముచే అఘటిత</u> సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావవన్నిరూపిత వృత్త్యభావము మరియు <u>అధికరణత్వముచే ఘటిత</u> సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావము ఈ రెండు అభావములూ పరస్పరభిన్నములు. అందుచేత అఖండాభావ ఘటక మగుటచే ప్రకృతలక్షణమందు అధికరణత్వ నివేశనము వైయర్థ్యము కాదు.

సారాంశమేమనగా - ప్రకృతలక్షణ స్వరూపమిట్లుండును. 'సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావ నిరూపిత అధికరణత్వ నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకతచే అనిరూపిత, నిరూపితత్వ సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతా నిరూపితవృత్తి నిష్ఠ ప్రతియోగితాక అభావము, అందుచేత ఇటువంటి అభావత్వము సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితా అన్యోన్యాభావవన్నిరూపిత వృత్త్యభావమునందు లేదు, <u>ఎట్లనగా</u> సాధ్యవత్త్వాచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావవాన్‌నందు ఆ అభావముయొుక్క ప్రతియోగితావచ్ఛేదకత యున్నది. అది సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావ నిరూపిత అధికరణత్వనిష్ఠ అవచ్ఛేదకత కంటే భిన్నమైన సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావనిష్ఠ స్వరూప సంబంధావచ్ఛిన్న అవచ్ఛేదకతచే నిరూపితమయ్యేయున్నది; అందువలన సాధ్యవత్త్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావవన్నిరూపిత వృత్త్యభావమునందు సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావత్వములేదు.

అందుచేత సాధ్యవత్త్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యా భావవన్నిరూపిత వృత్త్య భావత్వమునకు సాధ్యవృత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావత్వము సామానధికరణ కాకపోవుటచే ప్రకృత లక్షణమునందు, స్వసమానాధికరణ ప్రకృత సాధ్యవ్యాప్యతావచ్ఛేదక లఘుభూత ధర్మాంతర ఘటితత్వ రూపము వ్యర్థవిశేషణఘటితత్వము కాబోదు.

తృతీయ లక్షణ వ్యాఖ్య సమాప్తం ।

చతుర్థలక్షణం

సకల సాధ్యాభావవన్నిష్ఠాభావప్రతియోగిత్వమ్ ।

మాధురీమూలం - సకలేతి! సాకల్యం సాధ్యాభావతో విశేషణమ్, తథాచ యావంతి సాధ్యాభావాధికరణాని తన్నిష్ఠాభావ ప్రతియోగిత్వం హేతో ర్వ్యాప్తిరిత్యర్థః।

ధూమాద్యభావవద్ జలహ్రదాదినిష్ఠా భావప్రతియోగిత్వాద్ వహ్న్యాదావతి వ్యాప్తిరితి యావదితి సాధ్యాభావవతో విశేషణమ్ । సాధ్యాభావవిశేషణత్వే తత్తద్ హ్రదావృత్తిత్వాది రూపేణ యో వహ్న్యద్యభావస్తప్యాపి సకల సాధ్యాభావత్వేన ప్రవేశాత్ తావదధికరణా ప్రసిద్ధ్యా అసంభవావత్తేః।

సంపత్కరీ - సకలసాధ్యాభావవన్నిష్ఠ అభావప్రతియోగిత్వము వ్యాప్తియొక్క చతుర్థ లక్షణము. దీనిని వ్యతిరేకవ్యాప్తి అనికూడా చెప్పవచ్చు. దీనియందు సాకల్య సాధ్యాభావవాన్ విశేషణమున్నది. సాకల్యమునకు ఎంతయినా అని అర్థం. దీనిలక్షణార్థ మిట్లున్నది. <u>సాధ్యాభావమునకు ఎన్నెని అధికరణములుండనీ వాటిన్నిటి అధికరణములందూ ఉండు అభావమునకు ప్రతియోగిత్వము.</u> ఈ ప్రతియోగిత్వమే హేతువునందు సాధ్యమునకు వ్యాప్తి యగుచున్నది. ఎలాగంటే 'వహ్నిమాన్ ధూమాత్' అనుచోట సాధ్యాభావము వహ్న్యభావము అయిన సరస్సు మొ॥ దానికి ఎన్నైనా అధికరణము లుండనీ వాటన్నిటి అధికరణములందూ ధూమాభావమున్నది మరియు ఆ అభావమునకు ప్రతియోగిత్వము ధూమమందున్నది.

ప్రస్తుతవ్యాప్తి లక్షణమందు సాధ్యాభావవాన్‌యందు సాకల్య = యావత్త్వ విశేషణము కాకుండా కేవల సాధ్యాభావవన్నిష్ఠ అభావ ప్రతియోగిత్వమునే వ్యాప్తిలక్షణముగా అంగీకరించినచో 'ధూమవాన్ వహ్నేః' ఇత్యాది స్థలములందు అతివ్యాప్తి కలుగును. ఎందుచేతననగా ధూమాభావమునకు అధికరణమైన జలహ్రదాదులందు ఉన్న వహ్న్య భావమునకు ప్రతియోగిత్వము వహ్నియందున్నది. కాని సాధ్యాభావవాన్ యందు సాకల్య పదనివేశము చేసినచో ఈ దోషము కలుగదు, ఎలాగంటే సకల సాధ్యాభావవాన్ యొక్క అంతర్గతమందు తప్తఅయః పిండము కూడావచ్చును, మరియు దానియందు వహ్న్యాభావము లేకపోవుటచే వహ్నియందు సకల సాధ్యాభావ వన్నిష్ఠాభావ ప్రతియోగిత్వము ఉండలేదు.

ఒకవేళ సాకల్యమును సాధ్యాభావవాన్ అనుదానికి విశేషణముగా చెప్పక సాధ్యాభావవాన్ యొక్క ఆపేక్షచే ప్రథమోపస్థిత సాధ్యాభావమునకు విశేషణముగా చెప్పిన అర్థము ఈ విధముగా నుండును. - ఎన్ని సాధ్యాభావములుండునో వాటన్నిటి యొక్క అధికరణములందూ ఉండు అభావముయొక్క ప్రతియోగిత్వము అగును, కాని ఇలా చెప్పినచో 'వహ్నిమాన్ ధూమాత్' ఇత్యాదిస్థలమందు అసంభవమగును. ఎందుచేతననగా సాధ్యాభావశబ్దమునకు అర్థము - సాధ్యప్రతియోగికా భావము, అందుచేత సకల సాధ్యాభావముయొక్క అంతర్గతమందు ఏవిధముగా వహ్న్యభావము వచ్చునో అదేవిధముగా 'తత్తద్ హ్రదావృత్తిర్నాస్తి' అను ప్రతీతిచే సిద్ధించు అభావము కూడా వచ్చును, ఎందుచేతననగా ఈ అభావమునకు తత్తద్ హ్రదావృత్తిత్వ రూపముచే సాధ్యప్రతియోగితాక అభావమున్నది, మరియు వాటిన్నిటి సాధ్యాభావములయొక్క ఏకాధికరణము అప్రసిద్ధమగును. ఎందుచేతననగా 'తత్తద్ హ్రదావృత్తిర్నాస్తి' ఈ అభావము అన్యమైన తద్హ్రదమందు ఉంటున్నది. అందుచేత వీటన్నిటి అభావములకు ఏకాధికరణము కుదరదు. అందుచేతనే సకల సాధ్యాభావముయొక్క అధికరణమునకు అప్రసిద్ధి కలుగుటచే అసంభవ మనివార్యమగును.

మాధురీమూలం - న చ ద్రవ్యం సత్త్వా దిత్యాదౌ ద్రవ్యత్వా భావవతి గుణాదౌ సత్వాదే ర్విశిష్టాభావాది సత్త్వాదతివ్యాప్తి రితి వాచ్యమ్, తాదృశాభావ ప్రతియోగితా వచ్ఛేదక హేతుతావచ్ఛేదక వత్వస్యేహ వివక్షితత్వాత్, ప్రతియోగితాచ హేతుతావచ్ఛేదక సంబంధా వచ్ఛిన్నా గ్రాహ్యా, తేన ద్రవ్యత్వాభావవతి గుణాదౌ సత్తాదేః సంయోగాది సంబంధావచ్ఛిన్నా భావసత్త్వేఽపి నాతివ్యాప్తిః॥

సంపత్కరీ - 'ద్రవ్యంసత్త్వాత్' అనుచోట గుణము మరియు కర్మయందు ద్రవ్యత్వము యొక్క వ్యభిచారిసత్తయందు ద్రవ్యత్వముయొక్క వ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి కలుగును, ఎందుచేతననగా ద్రవ్యత్వాభావరూప సాధ్యాభావము యొక్క గుణాదిరూప అధికరణమందు గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాత్వరూపముచే సత్తాయొక్క అభావమున్నది, అందుచేత సత్తాయందు సకల సాధ్యాభావాధికరణమందున్న అభావమునకు ప్రతియోగిత్వమున్నది, కాని ఇలా చెప్పడం సరికాదు, ఎందుచేతననగా సకల సాధ్యాభావాధికరణమందున్న అభావము యొక్క ప్రతియోగితావచ్ఛేదకమును హేతుతావచ్ఛేదక మందు నివేశముచేసి, "సకల సాధ్యాభావాధికరణ నిష్ఠ అభావ ప్రతియోగితా వచ్ఛేదక హేతుతావచ్ఛేదక

వత్వమును" వ్యాప్తి లక్షణముగా అంగీకరించిన అవ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా - ద్రవ్యత్వాభావాధికరణమునందున్న గుణకర్మాన్యత్వ విశిష్ట సత్తాభావమును ప్రతియోగితా వచ్ఛేదకత్వ సత్తాత్వ రూపము హేతుతావచ్ఛేదకమందు లేదు, ఈ విధముగా ప్రతియోగితయందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వ నివేశనముకూడా అవశ్యకమగుచున్నది. ఎందుచేతననగా ఒకవేళ ఇలా చెప్పనిచో 'ద్రవ్యంసత్వాత్' అను స్థలమునందు అతివ్యాప్తి అనివార్యమగును. ఎందుచేతననగా ద్రవ్యత్వా భావముయొక్క అధికరణమైన గుణాదులందు సత్తాయొక్క సంయోగ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము ఉంటున్నది. అందుచేత సత్తాయందు సకలసాధ్యాభావవన్నిష్ఠా భావ ప్రతియోగిత్వమున్నది. కాని ప్రతియోగితయందు హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వము నివేశనముచేసిన ఈ దోషముకలుగదు, ఎందుచేతననగా హేతుతావచ్ఛేదకీభూత సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక సత్తాభావము గుణాదులయందుండుటలేదు. మరియు సత్తా యొక్క ఏ సంయోగసంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము గుణాదులందు ఉంటున్నదో దాని ప్రతియోగిత హేతుతావచ్ఛేదక సమవాయ సంబంధముచే అవచ్ఛిన్నముకాదు.

మాధురీమూలం - సాధ్యాభావశ్చ సాధ్యతావచ్ఛేదకావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాకో గ్రాహ్యః, అన్యథాపర్వతాదావపి వహ్న్యాదేర్వి శిష్టాభావాది సత్త్వేన సమవాయాది సంబంధావచ్ఛిన్న వహ్న్యాది సామాన్యాభావ సత్త్వేన చ యావదంతర్గతతయా తన్నిష్ఠాభావ ప్రతియోగిత్వాభావాద్ ధూమస్యాసంభవఃస్యాత్।

సంపత్కరీ - సాధ్యాభావమునకు అర్థము - సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము. ఒకవేళ ప్రతియోగితయందు సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్నత్వము నివేశనము చేయక సాధ్యనిష్ఠత్వము నివేశన చేసినచో వహ్నియొక్క విశిష్టాభావము అనగా మహానసీయత్వ విశిష్ట వహ్నియొక్క అభావము అలాగే వహ్నిఘటోభయాభావము కూడా సాధ్యనిష్ఠ ప్రతియోగితాకా అభావమగును, దాని అధికరణమైన పర్వతాదియందు ధూమాభావము లేకపోవుటచే 'వహ్నిమాన్ ధూమాత్' అను స్థలమునందు ధూమమందు అవ్యాప్తికలుగును.

అలాగే ప్రతియోగితయందు 'సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నత్వము' నివేశనముచేసిన వహ్నియొక్క సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగితాక అభావము కూడా అన్వయమగును, మరియు దానికి కూడా పర్వతాదులు అధికరణమగును. దానియందు ధూమాభావము లేకపోవుటచే మరల అదే స్థలమందు అవ్యాప్తి కలుగును. ఇక్కడ జాగ్రత్తగా పరిశీలించాలి - సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్నత్వమునకు అర్థము - సాధ్యతావచ్ఛేదక ధర్మేతర ధర్మానవచ్ఛిన్నము అలాగే సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న అలాగే సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నము కూడా అర్థమగుచున్నవి. 'సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధానవచ్ఛిన్నము అలాగే సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నము' ఒకవేల ఈ అర్థము చెప్పకుండా 'సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాక అభావపదముచే మహానసీయ వహ్న్యభావమూ అలాగే వహ్నిఘటోభయాభావమూ గ్రహించిన అవ్యాప్తి కలుగును. ఎందుచేతననగా మహానసీయ వాహ్న్యభావమునకు ప్రతియోగిత అలాగే వహ్నిఘటోభయాభావమునకు ప్రతియోగిత కూడా వహ్నిత్వముచే అవచ్ఛిన్నమగుచున్నవి. కాని సాధ్యతావచ్ఛేదక ధర్మేతర ధర్మానవచ్ఛిన్నత్వము ప్రతియోగిత యందు నివేశనం చేసిన ఉక్త అభావము కలుగదు, ఎందుచేతననగా మహానసీయ వహ్న్యభావీయ ప్రతియోగిత, సాధ్యతావచ్ఛేదక ధర్మవహ్నిత్వముచే ఇతర మహానసీయత్వముచే అవచ్ఛిన్నమగుచున్నది. అలాగే వహ్నిఘటోభయాభావమునకు ప్రతియోగిత ఘటత్వము మరియు ఉభయత్వ ధర్మముచే అవచ్ఛిన్నమగుటచే సాధ్యతావచ్ఛేదక ధర్మేతర ధర్మముచే అనవచ్ఛిన్నముకాదు.

ఈ ప్రకారముగా ప్రతియోగితయందు సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధావచ్ఛిన్నత్వము నివేశనము చేయకుండా సాధ్యతావచ్ఛేదక ~~సంబంధావచ్ఛిన్నత్వము నివేశనము చేయకుండా సాధ్యతావచ్ఛేదక~~ సంబంధావచ్ఛిన్నత్వ మాత్రమును నివేశనము చేసిన 'సంయోగసమవాయ ఉభయ సంబంధేన వహ్నిర్నాస్తి' అను ప్రతీతి సిద్ధ అభావము గ్రహించిన ఉక్త స్థలమందు <u>అవ్యాప్తి కలుగును,</u> ఎందుచేతననగా ఆ అభావమునకు కూడా ప్రతియోగిత సాధ్యతావచ్ఛేదకీభూత సంయోగ సంబంధముచే అవచ్ఛిన్నమగుచున్నది; <u>కాని</u> ప్రతియోగితయందు సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధానవచ్ఛిన్నత్వమును నివేశనచేసిన <u>ఈ దోషము కలుగదు,</u> ఎందుచేతననగా ఉక్త అభావమునకు

ప్రతియోగిత సాధ్యతావచ్ఛేదక సంబంధ సంయోగముచే, ఇతర సమవాయ సంబంధముచేత కూడా అవచ్ఛిన్నమగుటచే సాధ్యతావచ్ఛేదక సంబంధేతర సంబంధానవచ్ఛిన్నము కాదు.

మాధురీమూలం - *న చ 'కపిసంయోగీ ఏదత్ వృక్షత్వాద్' ఇత్యాదౌ ఏతద్వృక్షస్యాపి తాదృశ సాధ్యాభావవత్త్వేన యావదంతర్గతతయా తన్నిష్ఠాభావ ప్రతియోగిత్వాభావా దేతద్ వృక్షస్యావ్యాప్తిరితి వాచ్యమ్; కించిదనవచ్ఛిన్నాయాః కపిసంయోగాభావాధికరణ తాయా గుణాదావేవ సత్త్వాత్ తత్రచ హేతోరప్యభావ సత్త్వాన్నావ్యాప్తిః।*

సంపత్కరీ - ఈ లక్షణము 'కపిసంయోగీ ఏతద్వృక్షత్వాత్' అను స్థలమందు కపిసంయోగ సాధ్యక ఏతద్ వృక్షత్వ హేతువునందు అవ్యాప్తిగ్రస్తమగుచున్నది. ఎందుచేతననగా కపిసంయోగమునకు శాఖావచ్ఛేదకముచే ఆశ్రయ భూతము ఏతద్ వృక్షమూలాదేశావచ్ఛేదకముచే కపిసంయోగా భావమునకు అధికరణమగుచున్నది, అందుచేత నిరుక్త సాధ్యాభావముయొక్క యావత్ అధికరణమునందు ఏతద్వృక్షత్వము కూడా వచ్చును. మరియు దానియందు ఏతద్వృక్షత్వము యొక్క అభావము ఉండదు. కనుక ఏతద్వృక్షత్వరూప హేతువునందు కపిసంయోగాభావరూప సాధ్యాభావముయొక్క యావత్ అధికరణమునందున్న అభావముయొక్క ప్రతియోగితకు అభావమున్నది. కాని ఆలోచించినచో ఇలా చెప్పడం సమంజసంకాదు, ఎందుచేతననగా సాధ్యాభావ నిరూపిత అధికరణతయందు 'కించిదనవచ్ఛిన్నత్వ - దేశకాలాన వచ్ఛిన్నత్వము యొక్క నివేశనముచే '<u>సాధ్యాభావనిరూపిత</u> దేశకాలానవచ్ఛిన్న అధికరణతావద్ యావన్నిష్ఠ అభావప్రతియోగితయే' వ్యాప్తి లక్షణముగా అంగీకరించబడుచున్నది. మరియు దానికి అవ్యాప్తి ఉక్తస్థలమునందు కలుగదు, ఎందుచేతననగా ఏతద్ వృక్షమునందు కపిసంయోగాభావము యొక్క అధికరణత మూలాదేశావచ్ఛిన్నము అగుచున్నది, అందుచేత <u>కపిసంయోగాభావనిరూపిత</u> కించిదనవచ్ఛిన్న అధికరణతావాన్ యావత్మధ్యయందు ఏతద్వృక్షమురాదు, కాని గుణాదులే వచ్చును మరియు దానియందు ఏతద్వృక్షత్వరూప హేతువుయొక్క అభావమున్నది.

మాధురీమూలం - న చ కపిసంయోగా భావవాన్ సత్త్వాదిత్యాదౌ సాధ్యాభావస్య కపిసంయోగాదే ర్నిరవచ్ఛిన్నాధికరణత్వా ప్రసిద్ధ్యా అవ్యాప్తి రితివాచ్యమ్ । కేవలాన్వయిన్య భావాదిత్యనేన గ్రంధకృతైవ ఏతద్దోషస్య వక్ష్యమాణత్వాత్ ।

సంపత్కరీ - సాధ్యాభావ నిరూపిత అధికరణతయందు నిరవచ్ఛిన్నత్వము నివేశన చేసిన 'కపిసంయోగాభావవాన్' సత్త్వాత్ అనుచోట సత్తాహేతువునందు కపిసంయోగాభావరూప సాధ్యముయొక్క వ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తికలుగును. ఎందుచేతననగా ఈ స్థలమందు కపిసంయోగాభావరూప సాధ్యముయొక్క అభావము కపి సంయోగ స్వరూపము అగుచున్నది, మరియు కపి సంయోగమునకు అవ్యాప్యవృత్తి అగుటచే దాని అధికరణత కించిద్దేశావచ్ఛిన్నమే యగుచున్నది, అందుచేత సాధ్యాభావ నిరూపిత నిరవచ్ఛిన్న అధికరణత యొక్క అప్రసిద్ధి ఉన్నది, అయితే ఇది సరికాదు, ఎందుచేతననగా కపిసంయోగముయొక్క అధికరణమునందుకూడా కించిద్దేశావచ్ఛేదముచే కపిసంయోగాభావముండుటచే ప్రసిద్ధికలదు (అంతటా ఉండుట) కనుక కపిసంయోగాభావము కేవలాన్వయి అగుచున్నది. అందుచేత కపిసంయోగాభావ సత్తా హేతువు కేవలాన్వయి సాధ్యక హేతువగుచున్నది మరియు కేవలాన్వయి సాధ్యక హేతువునందు 'కేవలాన్వయిని అభావాత్' అనుదోషము గ్రంధకారుడే అంగీకరించాడు.

మాధురీమూలం - న చ పృధివీ కపిసంయోగాదిత్యాదౌ పృధివీత్వాభావవతి జలాదౌ యావత్యేవ కపిసంయోగాభావ సత్త్వాదతివ్యాప్తిరితి వాచ్యమ్; తన్నిష్ఠపదేన తత్రనిరవచ్ఛిన్న వృత్తిమత్త్వస్య వివక్షితత్వాత్ । ఇత్థంచ పృధివీత్వాభావాధికరణే జలాదౌ యావదంతర్గతే నిరవచ్ఛిన్న వృత్తిమానభావోన కపిసంయోగాభావః, కింతు ఘటత్వాద్యభావ ఏవ, తత్ప్రతియోగిత్వస్య హేతావసత్త్వాన్నాతివ్యాప్తిః ।

న చైవమన్యోన్యాభావస్య వ్యాప్య వృత్తితానియమనయే ద్రవ్యత్వాభావవాన్ సంయోగవద్భిన్నవత్త్వాదిత్యాదేరపి సద్ధేతుతయా తత్రావ్యాప్తిః, సంయోగవద్భిన్నత్వా భావస్య సంయోగరూపస్య నిరవచ్ఛిన్న వృత్తేరప్రసిద్ధేరితి వాచ్యమ్, అన్యోన్యాభావస్య వ్యాప్యవృత్తితా నియమనయే2న్యోన్యాభావస్య అభావో న ప్రతియోగితావచ్ఛేదక స్వరూపః కింత్వతిరిక్తో వ్యాప్యవృత్తిః, అన్యథా మూలావచ్ఛేదేన కపిసంయోగి భేదాభావ భానానుప పత్తేరితి సంయోగవద్ భిన్నత్వాభావస్యాపి నిరవచ్ఛిన్న వృత్తి మత్త్వాత్ ।

వస్తుతస్తు సకలపద మాత్రాశేషపరమ్, న త్వనేకపరమ్, ఏతద్ ఘటత్వాభావవాన్ పటత్వాదిత్యాద్యేక వ్యక్తి విపక్షకే సాధ్యాభావాధికరణస్య యావత్త్వా ప్రసిద్ధ్యా అవ్యాప్త్యాపత్తేః, తథా చ కించిదనవచ్ఛిన్నాయా నిరుక్త సాధ్యాభావాధి కరణతాయా వ్యాపకీ భూతో యోఽభావః, హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న తత్ప్రతియోగితావచ్ఛేదక హేతుతావచ్ఛేదక వత్త్వం లక్షణార్థః।

సంపత్కరీ - 'పృధివీ కపిసంయోగాత్' అనుస్థలమందు కపి సంయోగమందు పృధివీత్వ రూపసాధ్యమునకు ప్రస్తుతవ్యాప్తి లక్షణము అతివ్యాప్తి యగుచున్నది. ఎందుచేతననగా పృధివీత్వాభావరూప సాధ్యాభావము యొక్క జలాదిరూప యావత్ అధికరణమందు దేశవిశేషము లేదా కాలవిశేషమందు కపిసంయోగాభావముంటున్నది. అందుచేత సాధ్యాభావాధికరణ యావన్నిష్ఠాభావ ప్రతియోగిత్వము పృధ్వీత్వమునకు వ్యభిచారి అయిన కపిసంయోగమందున్నది, కాని ఇది సరికాదు, ఎందుచేతననగా సాధ్యాభావాధికరణ యావన్నిష్ఠ శబ్దముచే సాధ్యాభావాధికరణ యావన్నిరూపిత నిరవచ్ఛిన్న వృత్తిమత్త్వము యొక్క యావన్నిరూపిత నిరవచ్ఛిన్న వృత్తిమత్ అభావప్రతియోగిత్వము మరియు దానికి అతివ్యాప్తి ఉక్తస్థలమునందు కుదరదు, ఎందుచేతననగా పృధివీత్వాభావాధికరణము యావత్ యొక్క అంతర్గతములో వచ్చు జలాదియందుకపిసంయోగాభావము నిరవచ్ఛిన్న నివృత్తికము అగుటలేదు, ఎందుచేతననగా జలాదులకు ఏదోఒక భాగమందు కపిసంయోగముంటున్నది, కాని ఘటత్వాదియొక్క అభావము జలాదులందు నిరవచ్ఛిన్నావృత్తికమగుచున్నది. అందుచేత కపిసంయోగమందు ఆ అభావముయొక్క ప్రతియోగిత్వము లేకపోవుటచే అతివ్యాప్తికి అవకాశములేదు.

అన్యోన్యాభావము వ్యావ్య వృత్తి అగుచున్నది - అనినచో 'ద్రవ్యత్వాభావవాన్ సంయోగవద్ భిన్నత్వాత్' అను స్థలమునందు సంయోగవద్ భిన్నత్వము ద్రవ్యమునందు లేకపోవుటచే ద్రవ్యత్వాభావమునకు వ్యాప్యమగుచున్నది, అందుచేత దానియందు ప్రస్తుత లక్షణము అవ్యాప్తియగును. ఎందుచేతననగా సంయోగవద్ భిన్నత్వరూప హేతువునకు అభావము సంయోగ స్వరూపమగుచున్నది, ఎందుచేతననగా అన్యోన్యాభావము యొక్క అభావము లాఘవముగా అన్యోన్యాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదక ధర్మము కంటే అభిన్నమగుచున్నది. మరియు ఈ స్థలమందు హేతువు యొక్క అభావము సంయోగస్వరూప మయినచో సంయోగముయొక్క నియమముచే కించిదవచ్ఛిన్న వృత్తిక మగుటచే 'సాధ్యాభావాధికరణ యావన్నిరూపిత నిరవచ్ఛిన్న వృత్తిక అభావ'

శబ్దముచే సంయోగస్వరూప హేత్వభావము కుదరదు. అందుచేత ఉక్త అభావమునకు ప్రతియోగిత్వము హేతువునందు లేకపోవుటచే అవ్యాప్తి అనివార్యమగుచున్నది. కాని ఆలోచించినచో ఇది సరికాదు, ఎందుచేతననగా అన్యోన్యాభావము వ్యాప్యవృత్తియే అగుచున్నది. ఈ మతమందు అంతటా అన్యోన్యాభావము యొక్క అభావము ప్రతియోగితావచ్ఛేదక స్వరూపము కాబోదు, కాని దానికంటే అతిరిక్తమైన మరొక వ్యాప్యవృత్తి యగుచున్నది. ఎందుచేతననగా ముందు చెప్పినట్లు - <u>అన్ని అన్యోన్యాభావముల యొక్క అభావమునకు ప్రతియోగితావచ్ఛేదక స్వరూపము అంగీకరించినచో</u> కపిసంయోగి భేదము యొక్క అభావము కపిసంయోగ స్వరూపమగును మరియు అది వృక్షమునందు ములావచ్ఛేదకముగా ఉండదు. అందుచేత మూలవచ్ఛేదముచే వృక్షమందు కపిసంయోగి భేదాభావము యొక్క భావన అనుపపన్నమగును. అన్యోన్యాభావ మాత్రమునకు వ్యాప్యవృత్తితా మతములో వృక్షమందు మూలావచ్ఛేదముచే కపిసంయోగి భేదాభావమునకు భానము ఇష్టమగుచున్నది. ఫలతః - ఉక్తమత మందు కపిసంయోగవద్ భిన్నత్వము యొక్క అభావముకూడా సంయోగస్వరూపము కాకుండా అతిరిక్తమగును మరియు అతిరిక్తమగుటచేతనే నిరవచ్ఛిన్నవృత్తికమగును, అందుచేత ఉక్తస్థలమందు ద్రవ్యత్వరూప సాధ్యాభావము యొక్క అధికరణము యావద్ద్రవ్యమునందు నిరవచ్ఛిన్న వృత్తిక అభావశబ్దముచే సంయోగవద్ భిన్నత్వరూప హేతువుయొక్క అభావము కుదురును, అందుచేత ఆ అభావముయొక్క ప్రతియోగిత్వము హేతువునందుండుటచే అవ్యాప్తి సంభవము కాదు, కాని ఇదిసరికాదు.

ఈ లక్షణమందు సకలపదము అశేషపరకము. యావత్పరకము - అనేక పరకము కాదు, ఎందుచేతననగా సకల పదమును అనేక పరకముగా భావించిన 'ఏతద్ ఘటత్వాభావవాన్ పటత్వాత్' అను స్థలమందు ఏతద్ ఘటత్వరూప సాధ్యాభావమునకు ఏతద్ఘటాత్మకము ఒకే అధికరణమగుటచే యావత్సాధ్యాభావధికరణము యొక్క అప్రసిద్ధి కలుగుటచే అవ్యాప్తి కలుగుచున్నది. మరియు సకలపదమును అశేషపరకముగా భావించిన ఈ అవ్యాప్తి కలుగదు, ఎందుచేతననగా అశేషత్వము వ్యాపకత్వ రూపమగుచున్నది, అందుచేత సకల సాధ్యాభావవనిష్ఠత్వమునకు అర్థము - సాధ్యాభావాధికరణతావ్యాపకత్వము । ఫలతః లక్షణముయొక్క స్వరూపమిట్లుండును, నిరుక్త సాధ్యాభావముచే నిరూపిత కించిదనివచ్ఛిన్న అధికరణతకు వ్యాపకీభూత ఏ అభావమున్నదో ఆ అభావముచే

నిరూపిత హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న ప్రతియోగితయొక్క అవచ్ఛేదకము ఏ హేతుతావచ్ఛేదక ధర్మమో తాదృశ ధర్మాశ్రయత్వము' - లక్షణము ఇలా నిష్పన్నమైనచో అవ్యాప్తి సంభవించదు, ఎందుచేతననగా ఉక్త స్థలమందు నిరుక్త సాధ్యాభావమున్నది. ఏతద్ ఘటత్వాభావాభావము ఏ ఏతద్ ఘటత్వస్వరూపమగుచున్నదో దానికి కించిదనవచ్ఛిన్న అధికరణత ఏతద్ ఘటమందున్నది, దానియందు పటత్వమునకు హేతుతావచ్ఛేదకీభూత సమవాయ సంబంధావచ్ఛిన్న ప్రతియోగిత యొక్క అభావమున్నది. ఈ ప్రకారము సాధ్యాభావ నిరూపిత కించిదనవచ్ఛిన్న అధికరణతాక వ్యాపకీభూత అభావమునకు సమవాయ సంబంధావచ్ఛిన్న పటత్వ నిష్ఠ ప్రతియోగిత యొక్క అవచ్ఛేదకము పటత్వత్వరూప హేతుతావచ్ఛేదక ధర్మము పటత్వమందుండుటచే దానియందు ఏతద్ ఘటత్వాభావరూప సాధ్యమునకు ప్రస్తుత వ్యాప్తిలక్షణము యొక్క అవ్యాప్తి కలుగదు.

మాధురీమూలం - న చ సత్త్వాది సామాన్యాభావస్యాపి ప్రమేయత్వాదినా నిరుక్త సాధ్యాభావాధికరణతయా వ్యాపకత్వాత్ ద్రవ్యం సత్త్వాదిత్యాదావతివ్యాప్తిః, తద్వన్నిష్ఠా న్యోన్యాభావప్రతియోగితావచ్ఛేదకత్వం వ్యాపకత్వ మిత్యుక్తౌ నిర్ధూమత్వవాన్ నిర్వహ్నిత్వాది త్యాదావవ్యాప్తిః, నిర్వహ్నిత్వాభావానాం వహ్నివ్యక్తీనాం సర్వాసామేవ చాలనీన్యాయేన నిర్ధూమత్వాభావాధికరణతా వన్నిష్ఠాన్యోన్యాభావ ప్రతియోగితా వచ్ఛేదకత్వాదితి వాచ్యమ్, తాదృశాధికరణతాయా వ్యాపకతావచ్ఛేదకం హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న యద్ధర్మావచ్ఛిన్నా భావత్వం తద్ధర్మవత్త్వస్య వివక్షితత్వాత్ ।

సంపత్కరీ - లక్షణమును పుర్వోక్తముగా చెప్పినప్పటికీ 'ద్రవ్యంసత్త్వాత్' అను చోట, సత్తాయందు ద్రవ్యత్వమునకు వ్యాప్తి లక్షణము అతివ్యాప్తమగును, ఎందుచేతననగా లక్షణములో హేత్వాభావమునందు ఏ సాధ్యాభావాధికరణత వ్యాపకత్వ ప్రవిష్టమగుచున్నదో దాని అర్థము - సాధ్యాభావాధికరణతావన్నిష్ఠ అభావ ప్రతియోగితావచ్ఛేదక ధర్మవత్త్వము, అర్థాత్తు సాధ్యాభావాధికరణమందున్న అభావముయొక్క ప్రతియోగిత యొక్క అవచ్ఛేదక ధర్మమునకు ఆశ్రయమగుట, దానిననుసరించి సత్తాయొక్క అభావము ద్రవ్యత్వాభావాధికరణతకు వ్యాపకమగుచున్నది; ఎందుచేతననగా ద్రవ్యత్వాభావముయొక్క అధికరణము గుణాదులందున్న అభావముయొక్క ప్రతియోగిత యొక్క అనవచ్ఛేదక

ధర్మప్రమేయత్వ మునకు అది ఆశ్రయముమగుచున్నది. మరియు దాని ప్రతియోగిత్వము సత్తాయందున్నది, ఈ దోషపరిహారమునకు సాధ్యాభావాధికరణతా వ్యాపకత్వము యొక్క అర్థము సాధ్యాభావాధికరణతావత్ యందున్న అన్యోన్యాభావము యొక్క ప్రతియోగిత యొక్క అవచ్ఛేదకత్వముగా చెప్పినచో దోషనివారణమగును. ఎందుచేతననగా ఈ అర్థానుసారముగా సత్తాభాము ద్రవ్యత్వాభావాధికరణ గుణమందున్న 'సత్తాభావవాన్ న' అనుప్రతీతి చేసిద్ధమైన అన్యోన్యాభావము యొక్క ప్రతియోగితకు అనవచ్ఛేదకమగుటచే ద్రవ్యత్వాభావాధికరణతకు వ్యాపకము అగుటలేదు. కాని సాధ్యాభావాధికరణతకు ఈ ప్రకార వ్యాపకత్వమును నివేశన చేయుటచే 'నిర్ధూమత్వవాన్ నిర్వహ్నిత్వాత్' అను ధూమాభావ సాధ్యక వహ్న్యభావ హేతుక స్థలములో వహ్న్యభావమందు ధూమాభావముయొక్క వ్యాప్తిలక్షణమునకు అవ్యాప్తి కలుగును, ఎందుచేతననగా నిర్వహ్నిత్వ - వహ్న్యభావరూప హేతువుయొక్క అభావము వహ్ని స్వరూపమగుచున్నది, మరియు సకల వహ్నినిర్ధూమత్వ - ధూమాభావరూప సాధ్యమునకు ధూమస్వరూప అభావమునకు అధికరణము సర్వతాదులందు 'చాలనీయన్యాయము'చే విద్య మానమగు 'తత్తద్వహ్నిమాన్న' ఇత్యాకారక ప్రతీతిచే సిద్ధమైన అన్యోన్యాభావమునకు ప్రతియోగితావచ్ఛేదకమగుచున్నది, అందుచేత హేత్వభావమందు ఉక్త సాధ్యాభావాధికరణతావ్యాపకత్వము లేకపోవుటచే అవ్యాప్తి ధృవమగుచున్నది. కాని ఈ ఆశంక ఉచితము కాదు ఎందుచేతననగా హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్నయద్ ధర్మావచ్ఛిన్న ప్రతియోగితా నిరూపక అభావత్వ నిరుక్త సాధ్యాభావ నిరూపిత కించిదనవచ్ఛిన్న అధికరణత యొక్క వ్యాపకతావచ్ఛేదకమే అర్థాత్ - ఉక్త సాధ్యాభావాధికరణతావత్ యందున్న అత్యంతాభావ నిరూపిత ప్రతియోగితయొక్క అనవచ్ఛేదకమగునో తద్ధర్మవత్వము వ్యాప్తి లక్షణముగా అంగీకరించిన ఉక్తదోషము ఏర్పడదు 'ద్రవ్యం సత్వాత్' అనుచోట ద్రవ్యత్వాభావరూప సాధ్యాభావము యొక్క గుణము అలాగే కర్మరూప అధికరణమందు 'సమవాయ సంబంధావచ్ఛిన్న సత్తాత్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అభావోనాస్తి' అను ప్రతీతిచేసిద్ధమైన అత్యంతాభావముంటున్నది. ఉక్త అత్యంతాభావమునకు - సత్తాత్వా వచ్ఛిన్న ప్రతియోగితాక అత్యంతాభావత్వము ప్రతియోగితా వచ్ఛేదకమగుటచే అది సాధ్యాభావాధికరణతకు వ్యాపకతావచ్ఛేదకము కాదు. అందుచేత సత్తాయందు ద్రవ్యత్వవ్యాప్య లక్షణమునకు అతివ్యాప్తి కలుగదు,

ఎందుచేతననగా ధూమస్వరూప సాధ్యాభావమునకు అధికరణమైన పర్వతాదులందు వహ్నిస్వరూప హేత్వభావముండుటచే 'స్వరూప సంబంధావచ్ఛిన్న వహ్న్యభావత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావోనాస్తి' అను ప్రతీతిసిద్ధ అభావముండుటలేదు. అందుచేతనే ఉక్త వహ్న్యభావత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావత్వము సాధ్యాభావాధికరణ తావన్నిష్ఠాత్యంతా భావము యొక్క ప్రతియోగితకు అనవచ్ఛేదకమగుచున్నది, అందుచేతనే యద్ధర్మఅలాగే తద్ధర్మ శబ్దముచే వహ్న్యభావత్వము స్వీకరించి వహ్న్యభావమందు ధూమాభావరూప సాధ్యము యొక్క వ్యాప్తి లక్షణమునకు సమన్వయము సులభమగుచున్నది.

మాధురీమూలం - *వ్యాపకతావచ్ఛేదకత్వంతు తద్వన్నిష్ఠాత్యంతాభావ ప్రతియోగితాన వచ్ఛేదకత్వమ్। నతు తద్వన్నిష్ఠ ప్రతియోగి వ్యధికరణాభావ ప్రతియోగితాన వచ్ఛేదకత్వమ్, తద్వతి నిరవచ్ఛిన్న వృత్తిమాన్ యోఽభావస్తత్ ప్రతియోగితానవచ్ఛేదకత్వం వా, ప్రకృత వ్యాపకతాయాం ప్రతియోగి వైయధికరణ్యస్య నిరవచ్ఛిన్న వృత్తిత్వస్య వా ప్రవేశే ప్రయోజన విరహాత్। పృథివీ కపిసంయోగాదిత్యాదౌ నాతివ్యాప్తిః। కపిసంయోగాభావత్వస్య నిరుక్త వ్యాపకతావచ్ఛేదకత్వ విరహాదిత్యేవ పరమార్థః॥*

ఇతి చతుర్థ లక్షణం సమాప్తమ్ ।

సంపత్కరీ - హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాక అభావత్వమందు ఏ నిరుక్త సాధ్యాభావనిరూపిత కించిదనవచ్ఛిన్న అధికరణతా నిరూపిత <u>వ్యాపకతావచ్ఛేదకత్వము</u> నివేశన చేయబడినదో అది అటువంటి అధికరణతావన్నిష్ఠ ప్రతియోగివ్యధికరణ అభావప్రతియోగితాన వచ్ఛేదకత్వము లేదా అటువంటి అధికరణతావన్నిరూపిత నిరవచ్ఛిన్న వృత్తిమత్ అభావ ప్రతియోగితానవచ్ఛేద కత్వరూపము అగుచున్నది. ఎందుచేతననగా ప్రకృత లక్షణమందు ప్రవిష్టమైన వ్యాపకతాఘటక ప్రథమ అభావమునందు ప్రతియోగివైయధి కరణ్యము లేదా నిరవచ్ఛిన్న వృత్తిత్వ ప్రవేశమునకు ఏ ప్రయోజనమూలేదు. అందుచేతనే 'పృథివీ కపిసంయోగాత్' అనుచోట కపిసంయోగమందు పృథివీత్వముయొక్క వ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి కలుగబోదు, ఎందుచేతననగా పృథివీత్వాభావాధికరణమైన జలాదులందు

కపిసంయోగస్వరూప కపిసంయోగాభావత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అభావముండుటచే కపిసంయోగత్వావచ్ఛిన్న ప్రతియోగిక కపిసంయోగాభావత్వావచ్ఛిన్న ప్రతియోగితాకాభావత్వ పృథివీత్వాభావాధికరణ జలాదినిష్ఠ అభావప్రతియోగిత యొక్క అవచ్ఛేదక మగుటచే సాధ్యాభావాధికరణతకు వ్యాపకతావచ్ఛేదకము అగుటలేదు. ఒకవేళ వ్యాపకతాఘటక అభావమందు ప్రతియోగివైయధికరణ్యము లేదా నిరవచ్ఛిన్న వృత్తిమత్త్వము ప్రతిష్ఠమయినచో పృథివీత్వా భావాధికరణ నిష్ఠ ప్రతియోగి వ్యధికరణ అభావము లేదా పృథివీత్వాభావాధికరణ నిష్ఠ నిరవచ్ఛిన్న వృత్తిక అభావపదముచే కపిసంయోగాభావాభావము గ్రహించబడదు, కాని అన్యఅభావము గ్రహించబడును. ఫలతః - కపిసంయోగత్వావచ్ఛిన్న ప్రతియోగితాకా భావత్వము యొక్క సాధ్యాభావాధికరణతకు వ్యాపకతావచ్ఛేదక మగుటచే అతివ్యాప్తి కలుగును.

కాని ఈ లక్షణములో వ్యాపకతాఘటక అభావమందు ఉక్త విశేషణములు ప్రవేశింప చేయుటవలన ఏమీ ప్రయోజనము లేదు. అందుచేత ఉక్త స్థలమందు అతివ్యాప్తి ప్రసక్తికలుగదు.

చతుర్థలక్షణ వ్యాఖ్యానము సమాప్తము ॥

పంచమ లక్షణం వ్యాఖ్య

సాధ్యవదన్యఽవృత్తిత్వం వా, కేవలాన్వయిన్యభావాత్ ।

మాధురీమూలం - సాధ్యవదన్యేతి । అత్రాపి ప్రథమ లక్షణోక్తరీత్యా హేతౌ సాధ్యవదన్య వృత్తి త్వా భావత్వర్థః। తాదృశ వృత్తిత్వా భావశ్చ తాదృశవృత్తిత్వ సామాన్యాభావో బోధ్యః। తేన ధూమవాన్ వహ్నేరిత్యా దౌ ధూమవదన్య జలహ్రదాది వృత్తిత్వాభావస్య ధూమవదన్య వృత్తిత్వ జలత్వోభయాభావస్య చ హేతౌ సత్త్వేఽపి నాతివ్యాప్తిః।

సంపత్కరీ - 'సాధ్యవదన్యావృత్తిత్వం' వ్యాప్తిపంచకంలో అయిదవ లక్షణం, ప్రథమ లక్షణమందు చెప్పబడినరీతిగా ఈ లక్షణమునకూ కూడా అర్థము ఇట్లుండును. హేతునిష్ఠ సాధ్యవదన్య నిరూపిత వృత్తిత్వాభావము 'వహ్నిమాన్

ధూమాత్ అనుచోట ధూమమందు వహ్నిద్గన్య హ్రదాదినిరూపిత వృత్తిత్వము యొక్క అభావముండుట వలన ధూమమందు వహ్నివ్యాప్తి లక్షణము సమన్వయమగుచున్నది. 'ధూమవాన్ వహ్నేః' అను స్థలమునందు వహ్నియందు ధూమవదన్య తప్తాయః పిండనిరూపిత వృత్తిత్వముండుటవలన ధూమవదన్య నిరూపిత వృత్తిత్వ సామాన్యాభావము లేకపోవుట వలన వహ్నియందు ధూమనిరూపిత వ్యాప్తి లక్షణము అతి ప్రసంగమగుటలేదు.

సాధ్యవదన్యనిరూపిత వృత్త్యభావమునకు సాధ్యవదన్య నిరూపిత వృత్తి సామాన్యాభావము అర్థముచెప్పుట అవశ్యకమగుచున్నది. ఎందుచేతననగా సాధ్య వదన్య నిరూపిత వృత్తి ప్రతియోగికాభావమును వ్యాప్తి లక్షణముగా అంగీకరించినచో సాధ్యవదన్య నిరూపిత వృత్తి ప్రతియోగికా భావ శబ్దముచే ధూమవదన్య జలహ్రదనిరూపిత వృత్త్యభావ, ధూమవదన్య నిరూపిత వృత్తి జలత్వ, ఉభయా భావము స్వీకరించి వహ్నియందు ధూమవ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి యగును. కాని ధూమ వదన్య నిరూపిత వృత్తిత్వ సామాన్యాభావమునకు ప్రవేశింపచేసినచో అతివ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా ధూమవదన్య నిరూపిత వృత్తి సామాన్యాభావమునకు అర్థము - ధూమవదన్యత్వ నిష్ఠ అవచ్ఛేదకతా భిన్న అవచ్ఛేదకత్వానిరూపిత ధూమవదన్య నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న వృత్తిత్వనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదక త్వానిరూపిత ధూమవదన్య వృత్తి నిష్ఠ ప్రతియోగితాకాభావః; ఈ అభావమును వ్యాప్తి లక్షణముగా అంగీకరించిన చెప్పబడిన రెండు అభావములూ స్వీకరించి వహ్నియందు ధూమవ్యాప్తి లక్షణమునకు అతివ్యాప్తి కలుగదు. ఎందుచేతననగా <u>ప్రథమ అభావమునకు</u> ధూమవదన్య జలహ్రద నిష్ఠ ప్రతియోగితా వచ్ఛేదకతా ధూమవదన్యత్వ నిష్ఠ అవచ్ఛేదకతా భిన్న జలహ్రదత్వనిష్ఠ అవచ్ఛేదకతతో నిరూపితమగుటవలన సాధ్య వదన్యత్వనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకతతో అనిరూపితముకాదు. అలాగే <u>రెండవ అభావమునకు</u> ధూమవదన్య వృత్తి జలత్వ ఉభయ నిష్ఠ ప్రతియోగితా నిరుక్త సాధ్యవదన్య నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న ఏవం వృత్తత్వనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న జలత్వత్వ ఏవం ఉభయత్వ నిష్ఠ అవచ్ఛేదకతతో నిరూపితమగుటవలన సాధ్యవదన్య నిష్ఠఅవచ్ఛేదకతాభిన్న వృత్తిత్వ నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకతతో అనిరూపితము కాదు.

మాధురీమూలం - ప్రస్తుత లక్షణములో 'సాధ్యవదన్యత్వ' మునకు అర్థము అన్యోన్యాభావత్వముచే నిరూపితమైన ఏ సాధ్యవత్వావచ్ఛిన్న ప్రతియోగిత కలదో తాదృశ ప్రతియోగితా నిరూపక అభావము. ఈ విధంగా అర్థం చెప్పకుండా కేవలం - సాధ్యవత్ప్రతియోగిక అన్యోన్యాభావం, అర్థం చెప్పినచో 'వహ్నిమాన్ ధూమాత్' అనుచోట ధూమమందు వహ్నివ్యాప్తి లక్షణమునకు అఖ్యాతి కలుగును. ఎందుచేతననగా 'తత్తద్ వహ్నిమాన్న' అను ప్రతీతిసిద్ధ అన్యోన్యాభావము కూడా సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమే. మరియు దానికి అధికరణ భూతమైన పర్వతాదులందు ధూమమున్నది. ఈవిధముగా 'వహ్నిమాన్నాస్తి' అనుప్రతీతిసిద్ధ ఏవహ్నిమద్ అత్యంతాభావమో అది స్వావచ్ఛిన్న భేదరూపమే. ఎందుచేతననగా అది స్వ-వహ్నిమదత్యంతాభావముతో అవచ్ఛిన్నమగుచున్నది. వహ్నిమత్ శూన్యదేశము మరియు దానికి భిన్నదేశము అగుచున్నవి. వహ్నిమత్‌కు శూన్యదేశము మరియు దానికి భిన్నదేశము అగుచున్నవి. వహ్నిమత్‌కు ఆశ్రయభూతమైన దేశము మరియు ఆదేశ భేదము వహ్నిమత్ శూన్యమందున్నవి. అందుచేత వహ్నిమత్ అత్యంతాభావ వత్వావచ్ఛిన్న భిన్నభేదవహ్నిమత్ అత్యంతాభావమునకు సమానరూపమగుటచే లాఘవముగా వహ్నిమత్ ప్రతియోగిక అత్యంతాభావ స్వరూపమగుచున్నది.

సారాంశముగా, వహ్నిమత్ అత్యంతాభావమునకు భేదస్వరూపమగుటచే వహ్నిమత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావ శబ్దముతో వహ్నిమత్ అత్యంతాభావమును తీసుకొని దాని అధికరణమైన పర్వతాదులందు ధూమవృత్తి వుండుటచే సాధ్యవత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావము ధూమమందు లేకపోవుటవలన 'వహ్నిమాన్ ధూమాత్' అనుస్థలమందు అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

అయితే ప్రతియోగితయందు సాధ్యవత్వావచ్ఛిన్నత్వ మరియు అన్యోన్యాభావత్వ నిరూపితత్వము నివేశనచేసినచో ఉక్త దోషము కలుగదు. ఎందుచేతననగా సాధ్యవత్వావచ్ఛిన్నత్వమునకు అర్థము - సాధ్యతావచ్ఛేదక నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకత్వ అనిరూపిత ఏవం సాధ్యతావచ్ఛేదక నిష్ఠ అవచ్ఛేదకతా నిరూపిత ఏ సాధ్యనిష్ఠ అవచ్ఛేదకత కలదో దానికంటే భిన్నమైన అవచ్ఛేదకతతో అనిరూపితమగు సాధ్యనిష్ఠం అవచ్ఛేదకతతో నిరూపితము కావలెను.

ఈ అర్థానుసారముగా 'తత్తద్ వహ్నిమాన్న'- మహానసీయ వహ్నిమాన్న, 'వహ్నిమత్ ఘటోభయంన', ఇత్యాది ప్రతీతిసిద్ధ అన్యోన్యాభావమును తీసుకొనినచో దోషముండదు. ఎందుచేతననగా ఈ అన్యోన్యాభావములందు ప్రథమ అన్యోన్యాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదకత తద్ వహ్నియందు కలదు. మరియు అది సాధ్యతావచ్ఛేదక వహ్నిత్వనిష్ఠ అవచ్ఛేదకతాభిన్నతత్త్వ నిష్ఠ అవచ్ఛేదకతతో నిరూపితమైనదే, అనిరూపితముకాదు.

ఒకవేళ తద్వహ్నివ్యక్తి స్వరూపతః భానం (గోచరం) అంగీకరించి తన్నిష్ఠ ప్రతియోగితావచ్ఛేదకతయందు సాధ్యతావచ్ఛేదకనిష్ఠ అవచ్ఛేదకతాభిన్న అవచ్ఛేదకత్వా నిరూపితత్వమును ఉపపత్తి చేసినచో, దానియందు సాధ్యతావచ్ఛేదక నిష్ఠ అవచ్ఛేదకతా నిరూపితత్వము లేకపోవుటవలన పట్టుకొనలేము. అందుచేత 'తద్వ్యక్తిమాన్ న' అను అన్యోన్యాభావమును తీసుకొనిననూ అవ్యాప్తి కలుగదు. చెప్పబడిన అన్యోన్యాభావములందు ద్వితీయాన్యోన్యాభావమునకు ప్రతియోగితా వచ్ఛేదకత మహానసీయ వహ్నియందున్నది. అందుచేత దానియందు సాధ్యతావచ్ఛేదక నిష్ఠ అవచ్ఛేదకతాభిన్న మహానసీయత్వనిష్ఠ అవచ్ఛేదకత్వానిరూపితము ఉండుటవలన దోషము చెప్పలేము.

ఈ విధముగా తృతీయాన్యోన్యాభావమును తీసుకొనిననూ దోషము కలుగదు. ఎందుచేతననగా దాని అన్యోన్యాభావమునకు ప్రతియోగిత వహ్నిమత్ మరియు ఘటోభయములందున్నది. మరియు అది సాధ్యనిష్ఠఅవచ్ఛేదకత కంటే భిన్నఘటత్వ మరియు ఉభయత్వనిష్ఠ అవచ్ఛేదకతతో నిరూపితమయ్యేయున్నది. అని నిరూపితముకాదు. ప్రియోగితయందు అన్యోన్యాభావత్వ నిరూపితత్వమును నివేశన చేసినచో సాధ్యవదన్యత్వ శబ్దముతో వహ్నిమత్వావచ్ఛిన్న ప్రతియోగితాక అత్యంతాభావము కూడా పట్టుకొనలేము. ఎందుచేతననగా దాని అభావమునకు ఏ వహ్నిమత్వావచ్ఛిన్న ప్రతియోగిత కలదో దానియందు అన్యోన్యాభావత్వ నిరూపితత్వము లేదు. ఎందుచేతననగా అన్యోన్యాభావ నిరూపితత్వమునకు అర్థము - తదాత్మ్య సంబంధావచ్ఛిన్నత్వము ఏ చెప్పబడిన ప్రతియోగిత యందు లేదో మరియు అన్యోన్యా భావత్వముతో నిరూపితమైనదో అది స్వరూప స్వావచ్ఛిన్న భిన్న భేదమునకు స్వావచ్ఛిన్న భిన్ననిష్ఠ ప్రతియోగిత యగుచున్నది. అది స్వావచ్ఛిన్న

భేదముతో సాధ్యవద భావవద్ భేదముతో అవచ్ఛిన్నమగుచున్నది, సాధ్యవత్వావచ్ఛిన్నముతోకాదు.

మాధురీమూలం - సాధ్యవత్వంచ సాధ్యతావచ్ఛేదక సంబంధేన బోధ్యమ్ । తేన వహ్నిమాన్ ధూమాదిత్యాదౌ వహ్నిమత్వావచ్ఛిన్న ప్రతియోగితా కస్య సమవాయేన వహ్నిమతో 2న్యోన్యాభావస్యాధికరణే పర్వతాదౌ ధూమాదేః వృత్తావపి నావ్యాప్తిః॥

సంపత్కరీ - సాధ్యవదన్యత్వ కుక్షియందు ఏ సాధ్యవత్వం ప్రవిష్టమైనదో అది సాధ్యతా వచ్ఛేదక సంబంధముతో సాధ్యవత్వ రూపమగుచున్నది. ఏ మరో సంబంధముచే సాధ్యవత్వ రూపముకాదు. ఎందుచేతననగా సాధ్యతావచ్ఛేదక సంబంధముతో సాధ్యవత్వం ప్రవిష్టముకానిచో, సాధ్యవదన్యత్వమునకు ఈ అర్థము వచ్చును - కించిత్ సబంధావిచ్ఛిన్న సాధ్యనిష్ఠ అవచ్ఛేదకతా నిరూపిత సాధ్యవన్నిష్ఠ ప్రతియోగితా నిరూపక భేదము మరియు దీని అనుసారముగా 'సమవాయసంబంధేన వహ్నిమాన్ న', అను ప్రతీతి సిద్ధ అన్యోన్యాభావము కూడా సాధ్యవదన్యత్వ రూపమగును. ఫలతః - ఆ అభావము స్వీకరించి సాధ్యవదన్యము పర్వతాదులగును (దేనియందు ధూమము కలదో అవి) అందుచేత ధూమమందు సాధ్యవదన్యనిరూపిత వృత్యభావము లేకపోవుట వలన వహ్నివ్యాప్తి లక్షణమునకు అవ్యాప్తి అనివార్యమగుచున్నది.

అయితే ఎప్పుడు సాధ్యవత్వము సాధ్యతావచ్ఛేదక సంబంధముతో సాధ్యవత్వరూపమగునో అప్పుడు సాధ్యవదన్యత్వమునకు అర్థమిట్లుండును - సాధ్యతా వచ్ఛేదక సంబంధావచ్ఛిన్న సాధ్యనిష్ఠ అవచ్ఛేదకతా నిరూపిత సాధ్యవన్నిష్ఠ ప్రతియోగితా నిరూపక భేదము, ఈ అర్థము చెప్పుటవలన 'సమవాయేన వహ్నిమాన్ న' అను ప్రతీతిసిద్ధ అన్యోన్యాభావ సాధ్యవదన్యత్వ శబ్దముతో దాని పట్టుకొనలేము. ఎందుచేతననగా దాని ప్రతియోగితా వచ్ఛేదకత సమవాయ సంబంధముచే అవచ్ఛిన్నమై యున్నది. సాధ్యతా వచ్ఛేదక సంయోగసంబంధముచే అవచ్ఛిన్నము కాదు. అందుచేత చెప్పడిన అర్థము స్వీకరించుటచే సాధ్యవదన్యత్వ శబ్దముచే 'సంయోగ సంబంధేన వహ్నిమాన్ న' అను ప్రతీతిసిద్ధ అన్యోన్యాభావమే సిద్ధించును. అందుచేత దాని అధికరణమైన జలహ్రదాదులందు ధూమ అవృత్తి ఉండుటవలన చెప్పబడిన అవ్యాప్తి కలుగదు.

మాధురీమూలం - సర్వమన్యత్ ప్రథమ లక్షణోక్తదిశా2వసేయమ్ । యథాచాస్య న తృతీయ లక్షణాభేదస్తథోక్తం తత్రైవేతి సమానః॥

సర్వాణ్యేవలక్షణాని కేవలాన్వయ్యవ్యాప్త్యా దూషయతి - కేవలాన్వయిన్య భావాదితి । పంచానామేవ లక్షణానాం - ఇదంవాచ్యం జ్ఞేయత్వాదిత్యాది వ్యావ్యవృత్తి కేవలాన్వయి సాధ్యకే. ద్వితీయాది లక్షణ చతుష్టయస్య తు కపి సంయోగాభావవాన్ సత్త్వాది త్యాద్యవ్యావ్యవృత్తి కేవలాన్వయి సాధ్యకే2పి చాభావాదిత్యర్థః, సాధ్యతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న - సాధ్యతావచ్ఛేదకావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యాభావస్య సాధ్యతావచ్ఛేదక సంబంధేన సాధ్యవత్త్వావచ్ఛిన్న ప్రతియోగితాకా2న్యోన్యా భావస్య చాప్రసిద్ధత్వాత్, కపిసంయోగాభావవాన్ సత్త్వాదిత్యాదౌ నిరవచ్ఛిన్న సాధ్యాభావాధికరణత్వ స్యాప్రసిద్ధత్వాచ్చేతి భావః॥ తృతీయ లక్షణస్య కేవలాన్వయి సాధ్యకా సత్త్వంచ తద్ వ్యాఖ్యానావసరే ఏవప్రపంచితమ్ ।

సంపత్కరీ - మిగిలినదంతా, అనగా సాధ్యవదన్యత్వము యొక్క అధికరణత ఏవం సాధ్యవదన్య నిరూపిత వృత్తి అలాగే వృత్తి అభావం మొ॥నవి ప్రథమ లక్షణము ద్వారా చెప్పినట్లుగానే ఈ లక్షణమందును నివేశనీయము. అందుచేత సాధ్యవదన్యత్వముయొక్క విషయిత మరియు వ్యభిచారిత్వ సంబంధముచే అధికరణము స్వీకరించి 'గుణత్వవాన్ జ్ఞానత్వాత్' మరియు 'సత్తావాన్ జాతేః' మొ॥ స్థలములందు అవ్యాప్తి కలుగదు. అలాగే సాధ్యవదన్యమందు ధూమాదులకు కాలిక సంబంధముతో వృత్తి కలిగినా 'వహ్నిమాన్ ధూమాత్' ఇత్యాది స్థలములందు సాధ్యవదన్య నిరూపిత హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న వృత్తికి ప్రసిద్ధి కలుగుటవలన అవ్యాప్తి కలుగదు.

ఏమైనా ఈ లక్షణమందు కూడా తృతీయలక్షణముతో సమానముగా సాధ్యవద్ భేదమునకు ప్రవేశమున్నది. అయినప్పటికీ ఈ లక్షణమందు తృతీయ లక్షణ అభేదము లేదు. ఈ విషయం తృతీయలక్షణ నిరూపణ ప్రసంగమందు చెప్పబడినది. తృతీయలోణమందు సాధ్యవద్ భేదాధికరణ నివేశనము, సాధ్యవద్ భేదాధి కరణత్వ రూపముతో ఉన్నది. మరియు పంచమ లక్షణమందు 'సాధ్యవద్భిన్నత్వేన' రూపముతో నివేశితమైనది. అందుచేత తృతీయలక్షణము వృత్తినిష్ఠ ప్రతియోగితావచ్ఛేదక కుక్షియందు అధికరణత్వము ప్రవేశమగుట,

మరియు పంచమ లక్షణమందు ప్రవేశము కాకపోవుటచే అభావాత్మక రెండు లక్షణములందు భేదము స్పష్టముగానున్నది.

<u>గంగేశోపాధ్యాయుడు</u> కేవలాన్వయి సాధ్యకస్థలమందు చెప్పబడిన అన్ని లక్షణముల అభావము చెప్పి కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు అన్ని లక్షణములకు అవ్యాప్తి దోషగ్రస్తత్వము చెప్పాడు.

మధురానాధుడు, ఆ ఆశయము ప్రకటించుచూ ఇలా చెప్పాడు. కేవలాన్వయి సాధ్యము రెండు విధములు. 1. వ్యాప్యవృత్తి వాచ్యత్వాది, 2. అవ్యాప్యవృత్తి కపిసంయోగాభావాది. ఇందు వ్యాప్యవృత్తి వాచ్యత్వాది సాధ్యముచేసి 'వాచ్యజ్ఞేయత్వాత్' అను, అనుమాన ప్రయోగము చేయుటవలన చెప్పబడిన పంచ లక్షణములకూ అవ్యాప్తి కలుగును. మరియు అవ్యాప్యవృత్తి కపిసంయోగాభావము సాధ్యముచేసి 'కపిసంయోగాభావవాన్ సత్త్వాత్' అను - అనుమాన ప్రయోగము చేయుటవలన ద్వితీయాది నాలుగు లక్షణములకు అభావము కలుగును.

ప్రధమ స్థలమందు పంచలక్షణములూ అభావమగుటకు కారణము, ప్రధమ - ద్వితీయ మరియు చతుర్థ లక్షణములందు సాధ్యతావచ్ఛేదక - సంబంధావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక - ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యసామాన్యాభావమునకు ప్రవేశమున్నది. అచట సాధ్యతావచ్ఛేదక స్వరూప సంబంధముచే వాచ్యత్వమునకు సర్వత్రావృత్తి యుండుటవలన సాధ్యతావచ్ఛేదక - సంబంధావచ్ఛిన్న సాధ్యతావచ్ఛేదక ధర్మావచ్ఛిన్న ప్రతియోగితాక సామాన్యాభావము అప్రసిద్ధము. ఎందుచేతననగా ఏ అభావమునకు ఏ అధికరణమూ ఉండదో అది అలీకానుయోగిక - అప్రసిద్ధాధికరణక మగుటవలన ఆమోదయోగ్యమూ, స్వీకార్యమూ కాదు. అందుచేత సాధ్యాభావము అప్రసిద్ధమగుటవలన సాధ్యాభావ ఘటిత మూడు లక్షణముల అభావమూ అనివార్యమగు చున్నది.

ఈ ప్రకారముగా ద్వితీయ - తృతీయ - పంచమ లక్షణములందు సాధ్యతావచ్ఛేదక సంబంధముచే సాధ్యవత్వావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యవత్ భేదమునకు ప్రవేశమున్నది. ఈ భేదము కూడా ముందు చెప్పబడిన సాధ్యక స్థలములందు అప్రసిద్ధముగను. ఎందుచేతననగా సాధ్యఅవచ్ఛేదక స్వరూప సంబంధముచే సాధ్యము అంతటాయున్నది. అందువలన తదవచ్ఛిన్న భేదమునకు

అధికరణవము కాకపోవుటవలన ఉక్త భేదము స్వీకార్యముకాదు. అది అస్వీకారమగుటవలన ఉక్తస్తలమందు సాధ్యవద్భేదఘటిత మూడు లక్షణములకూ అభావము ధృవమగుచున్నది.

అవ్యాప్యవృత్తి కేవలాన్వయి కపిసంయోగాభావ సాధ్యక 'కపిసంయోగాభావ వాన్ సత్వాత్' అనుచోట ప్రథమ లక్షణముయొక్క అభావము కలుగదు. ఎందుచేతననగా ప్రథమ లక్షణమందు సాధ్యాభావప్రవేశమున్నది. మరియు ఇచ్చట కపిసంయోగాభావరూప సాధ్యమునకు కపిసంయోగస్వరూప అభావము ద్రవ్యమందు ప్రసిద్ధము. కపిసంయోగ స్వరూప సాధ్యభావమునకు అధికరణమందు సత్తా హేతువు వుండుటచే సాధ్యాభావాధికరణ నిరూపిత వృత్త్యభావము అసంభవమగుటవలన ఉక్త స్థలమందు ప్రథమ లక్షణమునకు అభావము కలుగదు. ఎందుచేతననగా ప్రథమ లక్షణమునకు ఇతర పండితులు ఇట్లు అర్థము చెప్పారు. 'హేతుతావచ్ఛేదక సంబంధావచ్ఛిన్న హేతుతావచ్ఛేదకావచ్ఛిన్న స్వనిష్ఠ ఆధేయతా నిరూపిత అధికరణతా శ్రయవృత్తి ఏ నిరవచ్ఛిన్న అధికరణతో దానియందు నిరుక్త సాధ్యాభావత్వ విశిష్ట నిరూపిత నిరుక్త సంబంధావచ్ఛిన్న అధికరణతాత్వ అవృత్తి ఉండునో అట్టి స్వ - సాధ్యమునకు వ్యాప్యమగును. ఇందు సాధ్యాభావాధికరణత యందు నిరవచ్ఛిన్నత్వమునకు ప్రవేశములేదు. కాని హేత్వధికరణవృత్తి అధికరణత యందు నిరవచ్ఛిన్నత్వమునకు ప్రవేశమున్నది. మరియు అనిరవచ్ఛిన్న అధికరణత యందు కపిసంయోగ స్వరూప సాధ్యాభావాధికరణతాత్వ అవృత్తియున్నది. అందుచేత ఉక్త స్థలమందు, హేతువు వ్యాప్తి లక్షణ సమన్వయ మగుటలో ఏ బాధాలేదు.

కాని అచట కూడా సాధ్యత్వావచ్ఛిన్న ప్రతియోగితాక సామాన్య భేదము అప్రసిద్ధమగుటవలన దానిచే ఘటితమైన ద్వితీయ - తృతీయ - పంచమ లక్షణములకు అభావం ఏర్పడును. చతుర్థలక్షణమందు సాధ్యవద్భేద ప్రవేశము లేనప్పటికీ, సాధ్యాభావ ప్రవేశమందు సాద్యవద్భేద ప్రవేశము లేనప్పటికీ, సాధ్యాభావ ప్రవేశమున్నది. మరియు ఆ సాధ్యాభావము ఉక్త స్థలమందు ప్రసిద్ధమే. అందుచేత సాధ్యాభావ అప్రసిద్ధిచేత లక్షణాభావము సంభవముకాదు. అయినప్పటికీ 'కపిసంయోగ ఏతద్వృక్షత్వాత్' అనుచోట అవ్యాప్తి వారించుటకు లక్షణమందు 'సాధ్యాభావనిరూపిత నిరవచ్ఛిన్న అధికరణత' యొక్క ప్రవేశము అవశ్యకము.

మరియు అది ఉక్తస్థలమందు అప్రసిద్ధమగుచున్నది. ఎందుచేతననగా ఉక్తస్థలమందు సాధ్యాభావము కపి సంయోగ స్వరూపము అగుచున్నది మరియు దాని అధికరణత నిరవచ్ఛిన్నము అగుటలేదు. అందుచేత సాధ్యాభావనిరూపిత నిరవచ్ఛిన్న అధికరణత అప్రసిద్ధమగుటచే దానిచే ఘటిమైన చతుర్థ లక్షణము యొక్క అభావము నిర్బాధమగుచున్నది.

ఈ సందర్భమందు ఈ శంకకలుగును. కేవలాన్వయి సాధ్యకసద్ధేతు స్థలమందు ఏ తృతీయ లక్షణముయొక్క అభావము చెప్పబడినదో అది యుక్తి సంగతముకాదు ఎందుచేతననగా పంచమ లక్షణముచేత పౌనరుక్త్య వారణకొరకు తృతీయ లక్షణమందు సాధ్యవత్వావచ్ఛిన్న ప్రతియోగితాక సాధ్యవత్ సామాన్యభేదమును నావేశనం చేయకుండా సాధ్యవత్ప్రతియోగిక అన్యోన్యాభావమునే ప్రవేశము చేయబడుచున్నది. అందుచేత 'వాచ్యం జ్ఞేయత్వాత్' ఇత్యాది స్థలమందు వాచ్యత్వమునకు తదధికరణమునకు భేద ప్రసిద్ధి కలుగుటవలన సాధ్యవత్ ప్రతియోగిక భేదము సులభమగుచున్నది. అందుచేత దానిచే ఘటితమైన తృతీయ లక్షణాభావము కలుగలేదు. కాని ఈ శంకకు సమాధానము తృతీయ లక్షణ వ్యాఖ్యాన సందర్భములోనే చెప్పడింది. - సాధ్యవత్ప్రతియోగిక భేదము యొక్క అధికరణమందు హేతువు వుండుటవలన కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్తి సామాన్యాభావరూపము తృతీయ లక్షణమునకు అసత్త్వమగుచున్నది.

మాధురీమూలం - ఏతచ్చోపలక్షణం ద్వితీయే కపిసంయోగీ ఏతద్ వృక్షత్వాదిత్యాదావవ్యాప్తిః, అధికరణభేదేన అభావభేదే మానాభావేన కపిసంయోగవద్ భిన్నవృత్తి కపిసంయోగా భావవతి వృక్షేఏతద్ వృక్షత్వస్య వృత్తిత్వాత్ । న చ సాధ్యవద్ భిన్న వృత్తిత్వ విశిష్ట సాధ్యాభావ వదవృత్తిత్వం, ఏవంచ వృక్షస్య విశిష్టాధికరణత్వా భావాన్నా వ్యాప్తిరితి వాచ్యమ్, సాధ్యాభావపద వైయర్థ్యాపత్తేః। సాధ్యవద్ భిన్నవృత్తిత్వ విశిష్టపదవృత్తిత్వస్యైవ సమ్యక్ త్వాత్ । సద్ధేతౌహేత్వధికరణే విశిష్టాధికరణత్వాభావాదేవా సంభవాభావాత్।

సంపత్కరీ - కేవలాన్వయి సాధ్యక స్థలమందు ఉక్త వ్యాప్తిలక్షణమందు ఏదోషములు ప్రదర్శించబడినవో అవి అన్యదోషములకు కూడా ఉపలక్షణమగును

- ఎలాగంటే ద్వితీయ లక్షణమునకు 'కపిసంయోగీ ఏతద్ వృక్షత్వాత్' ఈ స్థలమందు కూడా అవ్యాప్తి కలదు. ఎందుచేతననగా అధికరణభేదముచే అభావభేదమునందు ఏ ప్రమాణమూ లేకపోవుటచే కపిసంయోగవద్భిన్నగుణాదులందు వృత్తి కపిసంయోగాభావమునకు అధికరణము ఏతద్ వృక్షమగును. మరియు దానియందు ఏతద్ వృక్షత్వమున్నది.

ద్వితీయలక్షణమునకు సాధ్యవద్భిన్నవృత్తిత్వ విశిష్ట సాధ్యాభావమునకు అధికరణ తన్నిరూపిత వృత్తి సామాన్యాభావము రూపముగా పరిష్కరించినచో ఉక్తదోషము కలుగదు. ఎందుచేతననగా తన్నిరూపిత వృత్తి విశిష్ట పదార్థమునకు అధికరణము అదే అగును. ఈ నియమానుసారముగా కపిసంయోగవద్భిన్న గుణాధివృత్తిత్వ విశిష్ట కపిసంయోగాభావమునకు అధికరణము గుణాదులే అగును. మరియు దానియందు ఏతద్వృక్షత్వముండదు,కాని ఇదిసరికాదు. ఎందుచేతననగా లక్షణమును ఇలా పరిష్కరించిననూ సాధ్యవద్ భిన్నవృత్తిత్వ విశిష్టమునకు అధికరణము తన్నిరూపిత వృత్తి సామాన్యాభావమే తృతీయ వ్యాప్తి అగును. ఈ నిర్వచనము నిర్దోషమగుటచే లక్షణమందు సాధ్యాభావపదము వ్యర్థమగును. ఎందుచేతననగా సాధ్యవద్ భిన్నవృత్తిత్వవిశిష్ట శబ్దముచే ఏది గ్రహించిననూ దాని అధికరణము సాధ్యవద్ భిన్నపదార్థమే అగును. అందుచేత సద్ధేతువుయొక్క అధికరణమందు సాధ్యవద్ భిన్నవృత్తిత్వ విశిష్ట అధికరణత అభావమగుటచే వ్యాప్తి లక్షణమందు అసంభవా భావము స్పష్టమగుచున్నది.

మాధురీమూలం - తృతీయే సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావ మాత్రస్య ఘటకత్వే చాలనీయ న్యాయేన అన్యోన్యా భావమాదాయ నానాధికరణక సాధ్యకే వహ్నిమాన్ ధూమాదిత్యాదౌ అవ్యాప్తిశ్చేత్యపి బోధ్యమ్ ।

ఇతి శ్రీమధురానాధ తర్కవాగీశవిరచితే తత్త్వచింతామణి రహస్యే అనుమానఖండే వ్యాప్తి వాదరహస్యే వాప్తి పంచకరహస్యమ్ ।

సంపత్కరీ - కేవలాన్వయి సాధ్యక సద్ధేతువునందు ఉక్తలక్షణముల అభావ ప్రదర్శనము ఏవిధముగా కపిసంయోగీ ఏతద్వృక్షత్వాత్ అను స్థలమందు ద్వితీయ లక్షణ అవ్యాప్తికి ఉపలక్షణమో అదే విధముగా 'వహ్నిమాన్ ధూమాత్' ఇత్యాది స్థలమందు తృతీయ లక్షణ అవ్యాప్తికి కూడా ఉపలక్షణమగుచున్నది.

చెప్పిన దేమనగా పంచమ లక్షణముచేత తృతీయ లక్షణముయొక్క స్థౌనరుక్త్యవారణ కొరకు తృతీయ లక్షణమందు సాధ్యవత్వా వచ్చిన్న ప్రతియోగితాక సామాన్యభేదము నివేశనము చేయకుండా సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావమే నివేశము చేయబడుచున్నది. మరియు ఇలా నివేశనము చేయుటవలన సాధ్యమునకు అనేక అధికరణములగును. వహ్న్యాది సాధ్యక స్థలమందు ధూమాది సద్ధేతువునందు అవ్యాప్తి అనివార్యవంగును. ఎందుచేతననగా ఇట్టి స్థలములందు సాధ్యాధికరణములు అనేకములగును. మరియు ప్రత్యేక అధికరణమందు రెండవ సాధ్యాధికరణము యొక్క అన్యోన్యాభావము చాలనీయ న్యాయముతో ఉండును. ఫలితముగా సాధ్యవత్ ప్రతియోగిక భేదమునకు అధికరణము సాధ్యాధికరణము కూడా అగును, మరియు దానియందు ధూమాదిహేతువుండును. అందుచేత హేతువునందు సాధ్యవత్ ప్రతియోగిక అన్యోన్యాభావాధికరణ నిరూపిత వృత్త్య భావమునకు అభావమగుటచే అవ్యాప్తి అపరిహార్యమగుచున్నది.

వ్యాప్తిపంచక గ్రంధమునకు

'సంపత్కరీ' తెలుగు వ్యాఖ్యానము సమాప్తమ్॥

॥శివార్పణమస్తు॥